శుక్రవారం
17.10.2025
సంపుటి : 22
సంచిక : 26
పేజీలు : 12 + 24
వెల : రూ. 6/-
ninadam.in
# నినాదం
నిఖార్సైన జర్నలిజం
Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Warangal, Nizamabad, Nalgonda, Mahabubnagar, Khammam, Karimnagar, Hyderabad, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## సూపర్ జిఎస్టీ...
### సూపర్ సేవింగ్స్ ప్రారంభం మాత్రమే



- 21వ శతాబ్దం మోడీదే అవుతుందనడంలో సందేహం లేదు
- మోడీలాంటి నేత ఉండడం మన అదృష్టం
- కర్నూలు సభలో సిఎం చంద్రబాబు ప్రశంసలు

**కర్నూలు, (నినాదం):** సూపర్ జిఎస్టీ ..సూపర్ సేవింగ్స్ ఇది ప్రారంభం మాత్రమే అని ఏపీ సిఎం చంద్రబాబు అన్నారు. కర్నూలులో 'సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్' పేరుతో నిర్వహించిన భారీ బహిరంగ సభలో ప్రధాని నరేంద్ర మోడీ, గవర్నర్ అబ్దుల్ నజీర్, సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్, నారా లోకేష్ సహా పలువురు కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ఇతర నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ.. జీఎస్టీ సంస్కరణల వల్ల ప్రజలందరూ ప్రయోజనం పొందుతున్నారు. మీరు జీఎస్టీ 2.0తో లబ్ది పొందుతున్నారా? లేదా? అని సభకు హాజరైన ప్రజలను చంద్రబాబు అడిగారు. లబ్దిపొందినవారు చప్పట్లు కొట్టాలంటూ వారిలో ఉత్సాహాన్ని నింపారు. సూపర్ సేవింగ్స్ అనేది

## ప్రధాని మోడీ ఓ నిజమైన కర్మయోగి

- దేశం తలెత్తుకునేలా పాలన చేస్తున్న మోడీ
- కూటమి ప్రభుత్వం మరో 15 ఏళ్లు ఉండాలి
- కర్నూలు సభలో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్



## శ్రీశైలంలో స్వామి అమ్మవార్లను దర్శించుకున్న మోడీ

- ప్రత్యేక పూజల్లో పాల్గొన్న స్వామికి రుద్రాభిషేకం
- పూర్ణకుంభంతో స్వాగతించి..ఆశీర్వించిన పండితులు

## తిరుగులేని శక్తిగా భారత్ అభివృద్ధి

- దేశాన్ని సూపర్ పవర్‌గా మార్చిన ఘనత
- మోడీపై ప్రశంసలు కురిపించిన మంత్రి లోకేశ్

ప్రధాని మోదీ భారత్‌ను తిరుగులేని శక్తిగా మారుస్తున్నారని ఏపీ మంత్రి నారా లోకేశ్ అన్నారు.

### జిఎస్టీ సంస్కరణలతో

# పేదలకు మేలు

- ఓకల్ ఫర్ లోకల్ నినాదంతో సాగాలి
- డ్రోన్ టెక్నాలజీలో కర్నూలుకు స్థానం
- ఆవిష్కరణలకు కేంద్రంగా ఆంధ్రప్రదేశం
- గూగుల్ రాకతో విశాఖ దశ మారతుంది

రాష్ట్రంలో చంద్రబాబు, పవన్‌ల విజనరీ నాయకత్వం

కర్నూలు సభలో ప్రధాని మోడీ ప్రసంగం



*జిఎస్టీ సంస్కరణలతో పేదలకు మేలు జరుగుతోందని, అయితే అది ఓకల్ ఫర్ లోకల్ కావాలని ప్రధాని మోడీ అభిలషించారు. డ్రోన్ టెక్నాలజీకి కర్నూలు కేంద్రం కాబోతోందన్నారు. మరోవైపు.. ఆపరేషన్ సిందూర్ ప్రపంచానికి మన సైనిక బలాన్ని నిరూపించింది. అందులో దేశీయ టెక్నాలజీ అద్భుతంగా పనిచే సిందన్నారు. ఇది మన ఆత్మనిర్భరతకు గర్వకారణమన్నారు. కర్నూలు శివారులోని నన్నూరు వద్ద 'సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్' పేరుతో ఏర్పాటు చేసిన బహిరంగ సభకు సీఎం చంద్రబాబు, గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, నారా లోకేశ్ తదితరులు హాజరయ్యారు.*



మిగతా 2వ పేజిలో..



**కర్నూలు, (నినాదం):** రాష్ట్రవ్యాప్తంగా పలుచోట్ల నిర్మిం చిన, నిర్మించబోతున్న రూ.13, 429 కోట్ల విలువైన ప్రాజెక్టులకు ప్రధాని నరేంద్రమోదీ వర్చువల్‌గా ప్రారంభో త్సవాలు, శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడు తూ.. ఆత్మగౌరవం, సంస్కృతికి నిలయంగా ఆంధ్రప్రదేశ్ ఉందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. సైన్స్, ఆవిష్కరణల కేంద్రంగా ఆంధ్రప్రదేశ్ ఉంది. ఏపీలో అనంత అవకాశాలతో పాటు యువతకు అపార శక్తి ఉంది. అహోబిలం నర్సింహస్వామి, మహానంది ఈశ్వరుడికి నమస్కరిస్తున్నా. మంత్రాలయం రాఘవేంద్రస్వామి అందరినీ ఆశీర్వదించాలని కోరుతున్నా. జ్యోతిర్లింగం సోమనాథుడి నేల అయిన గుజరాత్‌లో నేను జన్మించాను. విశ్వనాథుడి భూమి అయిన కాశీకి సేవ చేసే అవకాశం లభించింది. ఇవాళ శ్రీశైలం మల్లికార్జునస్వామి ఆశీస్సులు పొందానని అన్నారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్ రూపంలో ఏపీకి శక్తిమంతమైన నాయకత్వం ఉంది. ఏపీకి కేంద్ర ప్రభుత్వం పూర్తి మద్దతు ఉంది. 16 నెలలుగా రాష్ట్రంలో అభివృద్ధి శరవేగంగా



జరుగుతోంది. డబుల్ ఇంజిన్ సర్కారు ఆధ్వర్యంలో రాష్ట్రం అపూర్వ ప్రగతి సాధిస్తోంది. ఢిల్లీ, అమరావతి వేగంగా అభివృద్ధి పథంలో సాగుతున్నాయి. 2047 నాటికి మన దేశం.. వికసిత్ భారత్‌గా మారుతుంది. 21వ శతాబ్దం.. 140 కోట్ల భారతీయుల శతాబ్దం అని ప్రధాని మోదీ అన్నారు. ప్రాజెక్టుల వల్ల రాష్ట్రంలో కనెక్టివిటీ బలోపేతం అవుతుంది. ప్రాజెక్టులతో పరిశ్రమలకు ఊతంతో పాటు జీవన ప్రమా ణాలు మెరుగవుతాయి. ఏ దేశమైనా, రాష్ట్రమైనా అభివృద్ధి చెందాలంటే ఇంధన భద్రత కీలకం. ట్రాన్స్‌మిషన్ ప్రాజెక్టులతో దేశం ఇంధన సామర్థ్యం పెరుగుతుంది. గూగుల్ ఏఐ డేటా సెంటర్ ద్వారా సబ్ సీ గేట్‌వేగా ఏపీ మారుతుంది. ఈ ప్రాజెక్టు విశాఖను ఏఐ, కనెక్టివిటీ హబ్‌గా మారుస్తుంది. దీని ద్వారా భారత్‌తో పాటు యావత్ ప్రపంచానికి సేవలు అందుతాయి. భారత్ అభివృద్ధికి ఏపీ అభివృద్ధి చాలా అవసరం. అలాగే ఏపీ అభివృద్ధికి.. రాయలసీమ అభివృద్ధి అంతే అవసరం. ఈ ప్రాజెక్టులు రాయలసీమ లోని ప్రతి జిల్లాలో ఉద్యోగాలు సృష్టిస్తాయి. రాయలసీమ ప్రగతికి సరికొత్త ద్వారాలు తెరిపిస్తాయి. ప్రాజెక్టులతో పారిశ్రామిక అభివృద్ధి మరింత వేగవంతమవుతుంది. ఓర్వకల్లు, కొప్పర్తి పారిశ్రామిక కారిడార్లతో ఉపాధి అవకాశాలు పెరిగాయి. భారత్‌ను 21వ శతాబ్దపు తయారీ కేంద్రంగా ప్రపంచం చూస్తోంది. ఆత్మనిర్భర్ భారత్ సాధనకు ఆంధ్రప్రదేశ్ కీలకంగా మారనుంది. కాంగ్రెస్ ప్రభుత్వాలు ఏపీ సామర్థ్యాన్ని విస్మరించాయి. దేశాన్ని ముందుకు నడిపించే శక్తి ఏపీకి ఉంది. ఎన్‌డీఏ హయాంలో ఆంధ్రప్రదేశ్ ముఖచిత్రం మారుతోందని ప్రధాని అన్నారు. ప్రాజెక్టుల వల్ల రాష్ట్రంలో కనెక్టివిటీ బలోపేతం అవుతుందని.. ప్రాజెక్టులతో పరిశ్రమలకు ఊతంతో పాటు జీవన ప్రమాణాలు మెరుగవుతాయని వెల్లడించారు. 2వ పేజిలో..

## రష్యా నుంచి ఇక భారత్ చమురు కొనదు

మోడీ నాతో చెప్పి..హామీ కూడా ఇచ్చారు

మరోమారు ట్రంప్ సంచలన వ్యాఖ్యలు



2

## పాక్‌తో చెలిమి కోసం ట్రంప్ ఆరాటం

భారత్‌లో సంబంధాలు దెబ్బతీసుకుంటున్నారు

అమెరికా మాజీ రాయబారి రహమ్ ఇమాన్యుయేల్ వ్యాఖ్యలు



2

**వాషింగ్టన్:** పాక్‌తో చెలిమి కోసమే ట్రంప్ ఆరాటం అని, అందుకు భారత్‌తో చెలిమిని వదులుకుంటున్నారని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌పై ఆ దేశ మాజీ రాయబారి ఒకరు సంచలన ఆరోపణలు చేశారు.

### బిసి రిజర్వేషన్లపై ప్రభుత్వానికి

# దక్కని ఊరట

- స్పెషల్ లీవ్ పిటిషన్‌పై విచారణకు సుప్రీం తిరస్కరణ
- పాత పద్దతిలోనే ఎన్నికలకు వెళ్లాలని సూచన
- హైకోర్టు విచారణపై జోక్యం చేసుకోలేమన్న ధర్మాసనం
- 50శాతం మించి రిజర్వేషన్లను ఆమోదించలేమని వ్యాఖ్య
- ప్రభుత్వం తదుపరి కార్యాచరణపై ఉత్కంఠ



**న్యూఢిల్లీ, (నినాదం):** సుప్రీంకోర్టులో తెలంగాణ ప్రభుత్వానికి చుక్కెదురైంది. బీసీ రిజర్వేషన్లపై రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన స్పెషల్ లీవ్ పిటిషన్ ఎస్‌ఎల్‌పీని సర్వోన్నత న్యాయస్థానం కొట్టేసింది. 50 శాతం రిజర్వేషన్లతోనే ఎన్నికలకు వెళ్లండని ప్రభుత్వానికి సుప్రీంకోర్టు సూచించింది. పాత రిజర్వేషన్లతో ఎన్నికలకు వెళ్లాలని సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించింది. సుప్రీంకోర్టు ఆదేశాలతో సంబంధం లేకుండా తదుపరి విచారణ చేపట్టాలని ధర్మాసనం హైకోర్టుకు సూచించింది. స్థానిక ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల అంశంపై తెలంగాణ ప్రభుత్వం దాఖలు చేసిన స్పెషల్ లీవ్ పిటిషన్‌ను విచారణకు సుప్రీంకోర్టు నిరాకరించింది. ఈ అంశం హైకోర్టులో పెండింగ్‌లో ఉన్నందున విచారణకు స్వీకరించలేమని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. తమ ఆదేశాలతో సంబంధం లేకుండా తదుపరి విచారణ 2వ పేజిలో..

## రాజస్థాన్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

- కారును ట్రక్కు ఢీకొనడంతో మంటలు
- మంటల్లో నలుగురు సజీవ దహనం



2

## ట్రంప్‌కు లొంగిపోయిన మోడీ

**పదేపదే ప్రశంసలే ఇందుకు నిదర్శనం - ఎక్స్ వేదికగా విపక్షనేత రాహుల్ విమర్శలు**



**న్యూఢిల్లీ:** అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హెచ్చరికలకు ప్రధాని మోడీ లొంగిపోయారని విపక్షనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. భారత్ రష్యా నుంచి చమురు కొనుగోలు చేయొద్దని, చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిస్తున్నా, మోడీ నుంచి సమాధానం లేదన్నారు. ఈ బెదిరింపు చర్యల్లో భాగంగానే అమెరికా భారత్‌పై పెద్దఎత్తున సుంకాల్ని విధించిన సంగతి తెలిసిందేనన్నారు. ఈ నేపథ్యంలో భారత్ అమెరికాకు తలొగ్గి రష్యా నుంచి ఆయిల్‌ని కొనుగోలును నిలిపివేస్తున్నట్లు తనకు హామీ ఇచ్చిందని అమెరికా అధ్యక్షుడు వ్యాఖ్యానించారు. ట్రంప్ వ్యాఖ్యలపై లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ అభ్యంతరం వ్యక్తం చేశారు. ట్రంప్‌కి మోడీ భయపడిపోయారని రాహుల్ ఆరోపించారు. దీనికి తాజా సంఘటనలే తార్కాణమని రాహుల్ ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. 2వ పేజిలో..

### ఎయిర్ ఇండియా

# విమాన ప్రమాదం



- న్యాయస్థానం పర్యవేక్షణలో దర్యాప్తు
- సుప్రీంను కోరిన పైలట్ సుమిత్ సభర్వాల్ తండ్రి

**న్యూఢిల్లీ, (నినాదం) :** ఈ ఏడాది జూన్‌లో అహ్మదాబాద్‌లో చోటుచేసుకున్న ఘోర విమాన ప్రమాదం ఘటనలో 260 మంది మృతి చెందారు. ప్రధాన పైలట్ కెప్టెన్ సుమిత్ సభర్వాల్, కో-పైలట్ క్లైవ్ కుందర్ కూడా మరణించిన వారిలో ఉన్నారు. తాజాగా ఈ కేసులో న్యాయస్థానం పర్యవేక్షణలో దర్యాప్తు కోరుతూ.. సుమిత్ సభర్వాల్ తండ్రి పుష్కరాజ్ సభర్వాల్ సుప్రీం కోర్టును ఆశ్రయించారు. భారత పైలట్ల సమాఖ్య సైతం ఈమేరకు పిటిషన్ దాఖలు చేసింది. పైలట్‌గా సభర్వాల్‌కు విస్తృత అనుభవం ఉందని, 30 ఏళ్ల కెరీర్‌లో ఒక్క మచ్చ కూడా లేదని ప్రస్తావించారు. 2వ పేజిలో..

## సురేఖ ఓఎస్టీ గురించి తెలియదు

### తన కుమార్తె ఏం మాట్లాడిందో కూడా తెలియదు

### కాంగ్రెస్ నేత కొండా మురళి



**హనుమకొండ:** మంత్రి కొండా సురేఖ మాజీ ఓఎస్డీ సుమంత్ విషయం తనకేమీ తెలియదని ఆమె భర్త, కాంగ్రెస్ నేత కొండా మురళి అన్నారు. తన కుమార్తె సుస్మిత హైదరాబాద్‌లో ఏం మాట్లాడిందో తెలియదన్నారు. 2వ పేజిలో..

నినాదం
నిఖార్సైన జర్నలిజం
శుక్రవారం
17.10.2025
ninadam.in

### బిసి రిజర్వేషన్లపై
## ప్రభుత్వానికి దక్కని ఊరట

చేపట్టాలని.. మెరిట్స్ ప్రకారం విచారించాలని హైకోర్టుకు సూచించింది. కావాలనుకుంటే పాత రిజర్వేషన్ల ఆధారంగా స్థానిక ఎన్నికలకు వెళ్లవచ్చని పేర్కొంది. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ జారీ చేసిన జీఓ 9పై హైకోర్టు విధించిన స్టేను సవాల్ చేస్తూ తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టులో ఎస్ఎల్పీ దాఖలు చేసిన విషయం తెలిసిందే. హైకోర్టు ఈ నెల 9న జారీచేసిన మధ్యంతర ఉత్తర్వులను సవాల్‌చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం 13వ తేదీన పిటిషన్ దాఖలుచేసింది. అత్యవసర పరిస్థితుల దృష్ట్యా 16, 17వ తేదీల్లో ఏదో ఒకరోజు ఈ అంశంపై విచారించాలని మంగళవారం సుప్రీంకోర్టు రిజిస్ట్రార్ ముందు మెన్షన్ చేసింది. రాష్ట్ర ప్రభుత్వం కోరినట్లుగానే రిజిస్ట్రీ ఈ కేసును గురువారం విచారణ జాబితాలో చేర్చింది. అయితే సుప్రీంకోర్టు దీనిపై విచారణకు నిరాకరించింది. ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహతాతో కూడిన ధర్మాసనం గురువారం విచారణ జరిపింది. రాష్ట్ర ప్రభుత్వం తరఫున అభిషేక్ సింఘ్వీ వాదనలు వినిపించారు. రిజర్వేషన్లు 50 శాతం మించొద్దనే అభిప్రాయం సరికాదన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో కులగణన సర్వే జరిగిందని, ప్రభుత్వం ఇంటింటి సర్వే చేసి లెక్క తేల్చిందని సర్వోన్నత న్యాయస్థానంకు వివరించారు. రిజర్వేషన్ల పెంపుపై అసెంబ్లీలో అన్ని పార్టీలు ఏకాభిప్రాయం వ్యక్తం చేశాయని, 3 నెలలు దాటినా బిల్లుపై గవర్నర్ నిర్ణయం తీసుకోలేదని అభిషేక్ సింఘ్వీ వాదించారు. రిజర్వేషన్లు 50 శాతం మించొద్దన్న తీర్పులు స్పష్టంగా ఉన్నాయని, కృష్ణమూర్తి జడ్జిమెంట్ ఈ విషయాన్ని స్పష్టంగా చెప్పిందని ప్రతివాది లాయర్ వాదనలు బలంగా వినిపించారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన స్పెషల్ లీవ్ పిటిషన్‌ను సుప్రీంకోర్టు తిరస్కరించింది. హైకోర్టులో పెండింగ్‌లో ఉండటంతో విచారణకు స్వీకరించలేమని స్పష్టం చేసింది. కావాలనుకుంటే పాత రిజర్వేషన్ల ఆధారంగా స్థానిక ఎన్నికలకు వెళ్లవచ్చని పేర్కొంది. సుప్రీంకోర్టు నిర్ణయంతో రాష్ట్ర ప్రభుత్వం తదుపరి తీసుకునే చర్యలపై అందరిలో ఉత్కంఠ నెలకొంది. కేబినెట్ భేటీలో ఈ అంశంపై చర్చించే అవకాశాలు ఉన్నాయి.

## రాజస్థాన్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

**జయపుర:** రాజస్థాన్‌లో బార్మర్ జిల్లాలో గురువారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. స్కార్పియో కారు ఓ ట్రక్కు ఢీకొట్టడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగి.. కారులో ఉన్న నలుగురు సజీవ దహనమయ్యారు. ఈ దుర్ఘటనలో మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. అతన్ని స్థానికులు ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనపై పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గూడమలానీ తహసీల్‌లోని డాబర్ గ్రామానికి చెందిన ఐదుగురు యువకులు పని నిమిత్తం సింధారీకి వెళ్లారు. పని ముగించుకుని అర్ధరాత్రి దాటాక తమ స్కార్పియో వాహనంలో ఇంటికి తిరుగు ప్రయాణమయ్యారు. వారి గమ్యస్థానానికి ఇంకా 30 కిలోమీటర్ల దూరంలో ఉండగా, సింధారీ పోలీస్ స్టేషన్ పరిధిలోని సదా గ్రామ సమీపంలో మెగా హైవేపై ఎదురుగా వస్తున్న ఓ ట్రైలర్‌ను వారి కారు బలంగా ఢకొ?ట్టింది. ప్రమాదం జరిగిన తీరు ఎంత తీవ్రంగా ఉందంటే, ఢకొ?న్న వెంటనే కారులో పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. దీంతో లోపల ఉన్నవారు బయటకు వచ్చే అవకాశం లేకుండా పోయింది. ఈ ఘటనలో మోహన్ సింగ్ (35), శంభు సింగ్ (20), పంచారామ్ (22), ప్రకాశ్ (28) అనే నలుగురు యువకులు తీవ్రమైన గాయాలతో అక్కడికక్కడే మంటల్లో కాలిపోయి మరణించారు. కారు నడుపుతున్న దిలీప్ సింగ్ ప్రాణాలతో బయటపడ్డాడు. అతడికి తీవ్ర గాయాలు కావడంతో స్థానిక ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం అతని పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు.

## రష్యా నుంచి ఇక భారత్ చమురు కొనదు

**వాషింగ్టన్:** రష్యా నుంచి భారత్ చమురు కొనుగోళ్లపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇకపై రష్యా నుంచి భారత్ చమురు కొనుగోలు చేయదని.. ఈమేరకు ప్రధాని మోదీ తనకు హామీ ఇచ్చారని ట్రంప్ చెప్పారు. ఉక్రెయిన్ యుద్ధానికి సంబంధించి రష్యాను ఒంటరిని చేయడంలో ఇదొక కీలక అడుగని అభివర్ణించారు. ప్రధాని మోదీ గొప్ప వ్యక్తి అంటూ పొగడ్తలతో ముంచెత్తారు.రష్యా నుంచి భారత్ చమురును దిగుమతి చేసుకోవడంపై ప్రధాని మోదీ వద్ద తాను ఆందోళన వ్యక్తం చేశానని ట్రంప్ చెప్పారు. మాస్కో నుంచి భారత్ చమురు కొనడం వల్ల ఉక్రెయిన్‌పై యుద్ధం కొనసాగించేందుకు పుతిన్ ఆ నిధులు ఉపయోగిస్తున్నారని అమెరికా భావిస్తున్నదని తెలిపారు. ఈ కొనుగోళ్లపై తాను సంతోషంగా లేనని చెప్పాను. ఈ సందర్భంగా ఇక నుంచి రష్యా నుంచి చమురు కొనుగోలు చేయమని ప్రధాని మోదీ ఈరోజు తనకు హామీ ఇచ్చారని. ఇదొక కీలక ముందడుగు అని చెప్పారు. చైనా కూడా రష్యా ఆయిల్‌ను కొనకుండా చేస్తానని, ఇక అదే మిగిలి ఉందని తెలిపారు. భారత్, చైనా.. అమెరికాతో కలిసి వస్తే పుతిన్ చేస్తున్న యుద్ధానికి చెక్ పెట్టవచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇంధన విధానంపై భారత్, అమెరికాల మధ్య ఘర్షణ ఉన్నప్పటికీ యూఎస్‌కు భారత్ సన్నిహిత భాగస్వామి అని ట్రంప్ పేర్కొన్నారు. ప్రధాని మోదీ తనకు స్నేహితుడని, తమ మధ్య గొప్ప అనుబంధం ఉందని చెప్పొకొచ్చారు. నేను చాలా ఏండ్లుగా భారత్‌ను గమనిస్తున్నానని, అది అద్భుతమైన దేశమని చెప్పారు. గతంలో ప్రతి ఏడాది కొత్త నాయకుడు వచ్చేవారు. కొందరు కొన్ని నెలలకే మారిపోయేవారన్నారు. కానీ ఇప్పుడు తన మిత్రుడు చాలా కాలంగా అక్కడ అధికారంలో కొనసాగుతున్నారని వెల్లడించారు. మోదీ నాయకత్వంలో రాజకీయంగా స్థిరత్వం సాధించిందని వ్యాఖ్యానించారు. ఇదిలాఉండగా భారత్-పాకిస్థాన్ కాల్పుల విరమణకు సంబంధించి ట్రంప్ మళ్లీ పాత పాటే పాడారు. యుద్ధం ఆపకపోతే 200శాతం టారిఫ్‌లు విధిస్తానని ఈ దేశాలను తాను హెచ్చరించానని అన్నారు. వాణిజ్యంతోనే తాను భారత్-పాక్ ఉద్రిక్తతలను తగ్గించానని తెలిపారు. ఓ డిన్నర్ ఈవెంట్‌లో మాట్లాడుతూ ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా భారత్‌కు కొత్తగా నియమితులైన అమెరికా రాయబారి సెర్గియో గోర్ గురించి ఆయన ప్రస్తావించారు. 'గోర్ గొప్పగా పనిచేస్తున్నారు. ఆయన భారత్‌లో అమెరికాకు మంచి ప్రాతినిధ్యం వహిస్తారని పేర్కొన్నారు.

## పాక్‌తో చెలిమి కోసం ట్రంప్ ఆరాటం

పాకిస్థాన్ సొమ్ము కోసం ట్రంప్ అహంభా వంతో వ్యవహరిస్తున్నారన్నారు. అందుకోసం భారత్-అమెరికా సంబంధాలను కూడా చెడగొట్టారని ఆరోపించారు. జపాన్‌కు అమెరికా మాజీ రాయబారి రహమ్ ఇమాన్యుయేల్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. చైనాను ఎదుర్కోవడంలో అగ్రరాజ్యానికి భారత్ అత్యంత కీలకమైన భాగస్వామి. ఆ విషయాన్ని గుర్తించకుండా అధ్యక్షుడు ట్రంప్ అహం చూపిస్తున్నారు. 40ఏళ్ల వ్యూహాత్మక ప్రణాళికను, దౌత్య సంబంధాలను ఆయన వదులు కుంటున్నారు. భారత్-పాక్ మధ్య కాల్పుల విరమణ చేసింది తానేనంటూ ట్రంప్ చేసిన వాదనను భారత ప్రధాని మోదీ అంగీకరించడం లేదు. ఇక, పాక్ నుంచి ట్రంప్ కుమారుడికి భారీ మొత్తంలో డబ్బు అందుతోంది. ఈ కారణాల వల్లే భారత్-అమెరికా సంబంధాలను ట్రంప్ చెడగొడుతు న్నారు. ట్రంప్ చేసిన ఈ భారీ తప్పిదాన్ని చైనా తమకు అనుకూలంగా మార్చుకుంటోందని ఇమాన్యుయేల్ ఆరోపించారు. ఈ ఏడాది ఏప్రిల్‌లో పాకిస్థాన్ క్రిప్టో కౌన్సిల్‌తో, అమెరికా వ్యాపారవేత్త జాక్ విట్కాఫ్ మధ్య బిజినెస్ డీల్ జరిగింది. విట్కాఫ్ కంపెనీలో ట్రంప్ కుమారుడు జూనియర్ ట్రంప్, అల్లుడు జేర్డ్ కుష్నర్ వాటాదారు లుగా ఉన్నట్లు వార్తలు వచ్చాయి. దీన్ని ఉద్దేశిస్తూనే ఇమాన్యుయేల్.. ట్రంప్‌పై విమర్శలు గుప్పించారు. ఇమాన్యుయేల్ గతంలో ఒబామా అధ్యక్షుడిగా ఉన్న సమయంలో వైట్‌హౌస్ చీఫ్ ఆఫ్ స్టాఫ్‌గా పనిచేశారు.

# జిఎస్టీ సంస్కరణలతో పేదలకు మేలు

**కర్నూలు, (నినాదం):** రాష్ట్రవ్యాప్తంగా పలుచోట్ల నిర్మిం చిన, నిర్మించబోతున్న రూ.13, 429 కోట్ల విలువైన ప్రాజెక్టులకు ప్రధాని నరేంద్రమోదీ వర్చువల్‌గా ప్రారంభో త్సవాలు, శంకుస్థాపనలు చేశారు.ఈ సందర్భంగా మాట్లాడు తూ.. ఆత్మగౌరవం, సంస్కృతికి నిలయంగా ఆంధ్రప్రదేశ్ ఉందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. సైన్స్, ఆవిష్కరణల కేంద్రంగా ఆంధ్రప్రదేశ్ ఉంది. ఏపీలో అనంత అవకాశాలతో పాటు యువతకు అపార శక్తి ఉంది. అహోబిలం నర్సింహస్వామి, మహానంది ఈశ్వరుడికి నమస్కరిస్తున్నా. మంత్రాలయం రాఘవేంద్రస్వామి అందరినీ ఆశీర్వదించాలని కోరుతున్నా. జ్యోతిర్లింగం సోమనాథుడి నేల అయిన గుజరాత్‌లో నేను జన్మించాను. విశ్వనాథుడి భూమి అయిన కాశీకి సేవ చేసే అవకాశం లభించింది. ఇవాళ శ్రీశైలం మల్లికార్జునస్వామి ఆశీస్సులు పొందానని అన్నారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్ రూపంలో ఏపీకి శక్తిమంతమైన నాయకత్వం ఉంది. ఏపీకి కేంద్ర ప్రభుత్వం పూర్తి మద్దతు ఉంది. 16 నెలలుగా రాష్ట్రంలో అభివృద్ధి శరవే గంగా జరుగుతోంది. డబుల్ ఇంజిన్ సర్కారు ఆధ్వర్యంలో రాష్ట్రం అపూర్వ ప్రగతి సాధిస్తోంది. ఢిల్లీ, అమరావతి వేగంగా అభివృద్ధి పథంలో సాగుతున్నాయి. 2047 నాటికి మన దేశం.. వికసిత్ భారత్‌గా మారుతుంది. 21వ శతాబ్దం.. 140 కోట్ల భారతీయుల శతాబ్దం అని ప్రధాని మోదీ అన్నారు. ప్రాజెక్టుల వల్ల రాష్ట్రంలో కనెక్టివిటీ బలోపేతం అవుతుంది. ప్రాజెక్టులతో పరిశ్రమలకు ఊతంతో పాటు జీవన ప్రమా ణాలు మెరుగవుతాయి. ఏ దేశమైనా, రాష్ట్రమైనా అభివృద్ధి చెందాలంటే ఇంధన భద్రత కీలకం. ట్రాన్స్‌మిషన్ ప్రాజెక్టులతో దేశం ఇంధన సామర్థ్యం పెరుగుతుంది. గూగుల్ ఏఐ డేటా సెంటర్ ద్వారా సబ్ సీ గేట్‌వేగా ఏపీ మారుతుంది. ఈ ప్రాజెక్టు విశాఖను ఏఐ, కనెక్టివిటీ హబ్‌గా మారుస్తుంది. దీని ద్వారా భారత్‌తో పాటు యావత్ ప్రపం చానికి సేవలు అందుతాయి. భారత్ అభివృద్ధికి ఏపీ అభివృద్ధి చాలా అవసరం. అలాగే ఏపీ అభివృద్ధికి.. రాయలసీమ అభివృద్ధి అంతే అవసరం. ఈ ప్రాజెక్టులు రాయలసీమ లోని ప్రతి జిల్లాలో ఉద్యోగాలు సృష్టిస్తాయి. రాయలసీమ ప్రగతికి సరికొత్త ద్వారాలు తెరిపిస్తాయి. ప్రాజెక్టులతో పారిశ్రామిక అభివృద్ధి మరింత వేగవంతమవుతుంది. ఓర్వకల్లు, కొప్పర్తి పారిశ్రామిక కారిడార్లతో ఉపాధి అవకాశాలు పెరిగాయి. భారత్‌ను 21వ శతాబ్దపు తయారీ కేంద్రంగా ప్రపంచం చూస్తోంది. ఆత్మనిర్భర్ భారత్ సాధనకు ఆంధప్రదేశ్ కీలకంగా మారనుంది. కాంగ్రెస్ ప్రభుత్వాలు ఏపీ సామర్థ్యాన్ని విస్మరించాయి. దేశాన్ని ముందుకు నడిపించే శక్తి ఏపీకి ఉంది. ఎన్డీఏ హయాంలో ఆంధ్రప్రదేశ్ ముఖచిత్రం మారుతోందని ప్రధాని అన్నారు. ప్రాజెక్టుల వల్ల రాష్ట్రంలో కనెక్టివిటీ బలోపేతం అవుతుందని.. ప్రాజెక్టులతో పరిశ్రమలకు ఊతంతో పాటు జీవన ప్రమాణాలు మెరుగవుతాయని వెల్లడించారు. ఏ దేశమైనా.. రాష్ట్రమైనా అభివృద్ధి చెందాలంటే ఇంధన భద్రత కీలకం అన్నారు ప్రధాని నరేంద్ర మోడీ.. ట్రాన్స్‌మిషన్ ప్రాజెక్టులతో దేశం ఇంధన సామర్థ్యం పెరుగుతుందన్న ఆయన గూగుల్ ఏఐ డేటా సెంటర్ ద్వారా సబ్ సీ గేట్‌వేగా ఆంధప్రదేశ్ మారుతుందనే నమ్మకాన్ని వ్యక్తం చేశారు.. ఈ ప్రాజెక్టు విశాఖను ఏఐ, కనెక్టివిటీ హబ్‌గా మారుస్తుందని.. తద్వారా భారత్‌తో పాటు యావత్ ప్రపంచానికి సేవలు అందుతాయన్నారు.. భారత్ అభివృద్ధికి ఆంప్రదేశ్ అభివృద్ధి చాలా అవసరం.. అలాగే ఏపీ అభివృద్ధికి.. రాయలసీమ అభివృద్ధి అంతే అవసరం అన్నారు భారత ప్రధాని.. అయితే, ఈ ప్రాజెక్టులు రాయలసీమలోని ప్రతి జిల్లాలో ఉద్యోగాలు సృష్టిస్తాయి.. రాయలసీమ ప్రగతికి సరికొత్త ద్వారాలు తెరుస్తాయని వెల్లడించారు.. ప్రధాని నరేంద్ర మోదీ సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్ సభా వేదికగా వివిధ ప్రాజెక్టులను వర్చువల్‌గా ప్రారంభించారు. రాష్ట్ర వ్యాప్తంగా రూ. 13,429 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు ప్రధాని మోదీ శ్రీకారం చుట్టారు. వర్చువల్ విధానం ద్వారా వివిధ అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు, రెండు ప్రాజెక్టులను జాతికి అంకితం చేశారు ప్రధాని. వీటిలో రూ. 9449 కోట్ల విలువైన 5 అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయగా.. రూ. 1704 కోట్ల విలువైన 8 అభివృద్ధి పనులను ప్రారంభించారు. రూ. 2276 కోట్ల విలువైన 2 ప్రాజెక్టులను జాతికి అంకితం చేశారు ప్రధాని మోదీ. వికసిత్ భారత్ లక్ష్యం సాధనకు.. మల్టీమోడల్ ఇన్‌ఫ్రా ప్రాజెక్టుల అభివృద్ధి. సబ్బవరం-షీలానగర్ హైవేతో కనెక్టివిటీ మరింత పెరుగుతుంది. ఓర్వకల్లు, కొప్పర్తి పారిశ్రామిక కారిడార్లతో ఉపాధి లభిస్తోంది. భారత్‌ను 21వ శతాబ్దపు తయారీ కేంద్రంగా ప్రపంచం చూస్తోంది. ఏపీ అభివృద్ధికి రాయలసీమ అభివృద్ధి చాలా ముఖ్యం. రాయలసీమ జిల్లాల్లో ఉపాధి కల్పించేలా పలు ప్రాజెక్టులు వస్తున్నా యి. ప్రజలే ప్రాధాన్యంగా మా ప్రభుత్వ నిర్ణయాలు, అభివృద్ధే మా విధానం. జీఎస్టీ భారాన్ని కూడా తగ్గించాం. జీఎస్టీ పొదుపు ఉత్సవాన్ని పండుగగా చేసుకున్నారు. మంత్రి నారా లోకేశ్ ఆధ్వర్యంలో ఉత్సవాన్ని జరుపుకోవడం ఆనందాన్నిచ్చింది. కాంగ్రెస్ ప్రభుత్వాలు ఏపీ సామర్థ్యాన్ని విస్మరించాయి. దేశాన్ని ముందుకు నడిపించే శక్తి ఏపీకి ఉంది. ఏపీ మాత్రం సొంత అభివృద్ధి కోసం పోరాడే దుస్థితి కలిగింది. ఎన్డీఏ హయాంలో ఏపీ ముఖచిత్రం మారుతోంది. నిమ్మలూరు నైట్ విజన్ పరికరాల తయారీ ఫ్యాక్టరీ.. రక్షణ రంగంలో కీలక పాత్ర పోషించబోతోంది. కర్నూల్‌ను డ్రోన్ హబ్‌గా మార్చాలన్నది ప్రభుత్వం సంకల్పం' అని ప్రధానమంత్రి నరేంద్రమోదీ పేర్కొన్నారు.

### శ్రీశైలంలో స్వామి అమ్మవార్లను దర్శించుకున్న మోడీ

శ్రీశైలం: కర్నూలు పర్యటనకు వచ్చిన ప్రధాని నరేంద్ర మోదీ శ్రీశైలం క్షేత్రాన్ని దర్శించుకున్నారు. అర్చకులు, ఆలయ అధికారులు ఆయనకు వేదోక్తంగా స్వాగతం పలికారు. భ్రమరాంబ, మల్లికార్జున స్వామివారికి మోదీ పూజలు చేశారు. మల్లికార్జునస్వామికి పంచామృతాలలో రుద్రాభిషేకం, భ్రమరాంబదేవికి ఖడ్గమాల, కుంకుమార్చన పూజలు చేశారు. పూజల అనంతరం శివాజీ స్ఫూర్తి కేంద్రాన్ని సందర్శించారు. ఇక్కడి శివాజీ దర్బార్ హాల్, ధ్యాన మందిరాలను తిలకించారు. ప్రధానితో పాటు ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ శ్రీశైలం చేరుకున్నారు. స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు. ఉదయం ప్రత్యేక విమానంలో కర్నూలు చేరుకున్న ప్రధాని.. అక్కడి నుంచి సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో కలిసి హెలికాప్టర్‌లో సున్నిపెంటకు చేరుకున్నారు. అక్కడి నుంచి రోడ్డు మార్గంలో శ్రీశైలం వెళ్లారు. ఆలయానికి చేరుకున్న ప్రధానికి అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం దర్శన ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా సీఎం, డిప్యూటీ సీఎంతో కలిసి ప్రధాని మోదీ శ్రీభ్రమరాంబ, మల్లికార్జున స్వామివార్లను దర్శించుకున్నారు. మల్లికార్జునస్వామికి పంచామృతాలతో రుద్రాభిషేకం చేశారు. అమ్మవారి కుంకుమార్చన సేవలో పాల్గొన్నారు. దర్శనానం తరం ప్రధానికి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. దర్శనానంతరం ప్రధాని నరేంద్ర మోదీ శ్రీశైలంలో శివాజీ స్ఫూర్తి కేంద్రాన్ని సందర్శించారు. రాజ దర్బార్ గోడలపై ఛత్రపతి శివాజీ జీవిత చరిత్రను తెలిపే శిల్పాలను ఆసక్తిగా పరిశీలించారు. అక్కడి శివాజీ విగ్రహం వద్ద నమస్కరించారు. శివాజీ దర్బార్ హాల్, ధ్యాన మందిరాలను పరిశీలించారు. ధ్యానముద్రలో ఉన్న శివాజీ, అమ్మవారి విగ్రహాలను దర్శించు కున్నారు. అమ్మవారి విగ్రహానికి భక్తిశ్రద్ధలతో పుష్పాలను సమర్పించారు. ప్రధానితో పాటు ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ శివాజీ స్ఫూర్తి కేంద్రానికి వెళ్లారు. ఈ కేంద్రం నిర్వహణ బాగుందని ట్రస్టు నిర్వాహకులను ప్రధాని మోదీ అభినందించారు. అక్కడి నుంచి భ్రమరాంబ గెస్ట్‌హౌస్‌కు వెళ్లారు. ప్రధాని పర్యటన నేపథ్యంలో శ్రీశైలం పరిసర ప్రాంతాల్లో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. సున్నిపెంట వద్ద సుమారు 1500 మంది సిబ్బందితో భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.

## ఎయిర్ ఇండియా విమాన ప్రమాదం

ఈ నేపథ్యంలో సుప్రీం కోర్టు విశ్రాంత జడ్జి నేతృత్వంలో.. స్వతంత్ర నిపుణుల కమిటీతో న్యాయ పర్యవేక్షణలో దర్యాప్తు చేయించాలని డిమాండ్ చేశారు. జూన్ 12న అహ్మదాబాద్ నుంచి లండన్ బయల్దేరిన ఎయిరిండియా విమానం టేకాఫ్ అయిన వెంటనే కూలిపోయింది. ఈ ప్రమాదంపై ఏఏఐబీ జులైలో తన ప్రాథమిక నివేదికను విడుదల చేసింది. రెండు ఇంజిన్లకు ఇంధన సరఫరా నిలిచిపోవడంవల్లే విమానం కూలిపోయిందని పేర్కొంది. ఇంధన సరఫరాను ఎందుకు ఆపావని ఒక పైలట్ ప్రశ్నించగా.. తాను ఆపలేదని మరో పైలట్ సమాధానమివ్వడం కాక్‌పిట్ వాయిస్ రికార్డర్‌లో నమోదైందని తెలిపింది. ఇదికాస్త పైలట్ల లోపం ఉందనే ఊహాగానాలకు దారితీసింది. ఈ నివేదికను పైలట్ సంఘాలు తీవ్రంగా విమర్శించాయి. పైలట్లపై నిందలు దురదృష్ట కరమని సుప్రీం కోర్టు సైతం వ్యాఖ్యానించింది. ఇప్పుడు దర్యాప్తుపై పైలట్ తండ్రి సుప్రీం గడప తొక్కారు. ఎయిరిండియా విమాన ప్రమాదంపై ప్రాథమిక దర్యాప్తు లోపభూయిష్టంగా ఉందని పిటిషనర్లు విమర్శించారు. దర్యాప్తు బృందం ప్రధానంగా పైలట్లపైనే దృష్టి సారించిందని ఆరోపించారు. ఈ విషాదానికి దారితీసిన సాంకేతిక, విధానపరమైన అంశాలను పరిశీలించడంలో విఫలమైందన్నారు. నివేదికలోని ఎంపిక చేసిన భాగాలను బహిర్గతం చేయడం ద్వారా వాస్తవాలను తప్పుదోవ పట్టించడం.. ముఖ్యంగా పైలట్లను లక్ష్యంగా చేసుకోవడం వంటివి అసలైన కారణాలను గుర్తించడాన్ని కష్టతరం చేస్తాయని పిటిషనర్లు పేర్కొన్నారు. 'విమాన ప్రమాదాల దర్యాప్తు బ్యూరో' నియంత్రణలోని దర్యాప్తు బృందం కూర్పునూ ప్రశ్నించారు. ఇందులో డీజీసీఏ, విమానయాన అధికారులే ఉన్నారని చెప్పారు. ఏ వ్యక్తి కూడా తన సొంత కేసులో న్యాయమూర్తిగా ఉండకూడదనే సహజ న్యాయ సూత్రాన్ని ఇది ఉల్లంఘిస్తోందన్నారు.

## సురేఖ ఓఎస్డీ గురించి తెలియదు

స్మార్ట్ ఫోన్ చూడటం తనకు రాదని చెప్పారు. సిమెంట్ కంపెనీ యాజమాన్యాలను సుమంత్ బెదిరించినట్లు వచ్చిన ఆరోపణల నేపథ్యంలో ఆయన్ను ఓఎస్డీ బాధ్యతల నుంచి ప్రభుత్వం తొలగించిన విషయం తెలిసిందే. ఇదే క్రమంలో బుధవారం రాత్రి హైదరాబాద్‌లో మంత్రి కొండా సురేఖ ఇంటి వద్దకు సుమంత్ కోసం పోలీసులు రావడం.. మంత్రి కుమార్తె సుస్మిత అడ్డుకోవడం తదితర పరిణామాల నేపథ్యంలో హనుమకొండలో కొండా మురళి మీడియాతో మాట్లాడారు. నా కుమార్తె, అల్లుడు లండన్‌లో ఉన్నారు.. అక్కడ వ్యాపారం చేస్తున్నారు. నా బిడ్డకు పదవి ఏమీ లేదు.. ఆమె ఏ పార్టీలోనూ లేదు. మంత్రి ఛాంబర్‌కు ఇప్పటివరకు నేను వెళ్లలేదు. భద్రతా కారణాల వల్ల వేర్వేరు కార్లలో నేను, సురేఖ వెళ్తాం. సీఎం రేవంత్‌రెడ్డి నాకు ఎమ్మెల్సీ ఇస్తామన్నారు.. ఇస్తారు. ఆయన సీఎం కావాలని కోరుకున్న వారిలో నేనూ ఒకడిని. సీఎం, మంత్రి పొంగులేటి మా ఇంటికి వచ్చారు.. నన్నెందుకు టార్గెట్ చేస్తారని కొండా మురళి వ్యాఖ్యానించారు.

## ధాన్యం రైతులను ఇబ్బంది పెట్టవద్దు

#### ఐకెపి కేంద్ర సిబ్బందికి కడియం హెచ్చరిక

జనగామ: రైతులు కష్టపడి పండించిన ధాన్యాన్ని అమ్ముకోవడానికి కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చే రైతులను.. కేంద్ర నిర్వాహకులు ఇబ్బంది పెడితే సహించేది లేదని ఎమ్మెల్యే కడియం శ్రీహరి హెచ్చరించారు. ధాన్యం కొనుగోలులో వారికి సహాయంగా ఉండి తగిన విధంగా చేయూత ఇవ్వాలన్నారు. నమిలిగొండలో గురువారం ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కడియం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి సమస్య ఉన్నా రైతులు తన దృష్టికి తీసుకురావాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం- రైతు ప్రభుత్వమని దేశంలో ఎక్కడా లేనివిధంగా రైతుల కోసం సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుందన్నారు. అద్భుతమైన నిర్ణయం తీసుకుందని కొనియాడారు. ధాన్యం కొనుగోలు ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు.

## రోగులకు భరోసా కల్పించండి: ఎమ్మెల్యే

చేవెళ్ల: రోగులతో ఆప్యాయంగా మాట్లాడి వైద్యం చేయాలని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి వైద్యులకు సూచించారు. చికిత్సకు వచ్చిన వారికి భరోసా కల్పించాలని అన్నారు. వారికి మనోధైర్యం ముఖ్యమని అన్నారు. గురువారం ఆయన తాండూరు జిల్లా ఆసుపత్రి, నర్సింగ్ విద్యార్థుల వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. వార్డులన్నీ తిరిగి రోగులతో మాట్లాడారు. వైద్యులు సమయపాలన పాటించాలని కోరారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో ఎదుర్కొంటున్న నీటి సమస్య, డ్రైనేజీ వ్యవస్థ బాగాలేదని వైద్య సిబ్బంది ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఆసుపత్రిలో ఉన్న సమస్యల పరిష్కారానికి పక్షం రోజుల్లోగా చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే వారికి హామీ ఇచ్చారు. ఈ పర్యవేక్షణలో వినయ్ కుమార్, ఆర్ఎంవో ఆనంద్ గోపాల్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## మిర్చియార్డులో కలెక్టర్ పరిశీలన

#### మిర్చి కొనుగోళ్లపై ఆరా

గుంటూరు: రైతుల శ్రేయస్సుకు సహకరించి కార్యకలాపాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా సూచించారు. గుంటూరు మిర్చి యార్డులో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా , జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవతో కలసి గురువారం పర్యటించారు. మిర్చి యార్డులో కార్యకలాపాలు పరిశీలించారు. రైతు నుండి ఎగుమతిదారు వరకు జరిగే పక్రియను వారు స్వయంగా తనిఖీ చేశారు.బిడ్డింగ్ రూమ్ ను పరిశీలించారు. మిర్చి యార్డులో కార్యకలాపాలను మార్కెటింగ్ శాఖ సహాయ సంచాలకులు సత్యనారాయణ చౌదరి, యార్డు ఇన్ ఛార్జ్ సుబ్రహ్మణ్యం, వ్యాపారులు వివరించారు. మిర్చి యార్డులో రైతులు స్వయంగా విక్రయించడం జరుగుతుందని వారు తెలిపారు. ఉదయం 7 గంటల నుంచి కార్యకలాపాలు ప్రారంభం అవుతాయని అన్నారు. 415 మంది ట్రేడర్లు ఉన్నారని తెలిపారు. మార్కెట్ ధరకు అనుగుణంగా ఎగుమతి ధరలు ఉంటాయని వివరించారు. పంట కాలంలో రెండు లక్షల బస్తాల వరకు సరుకు వస్తుందని, మిగిలిన కాలంలో యాభై వేల బస్తాల వరకు వస్తాయని చెప్పారు. చైనా, థాయిలాండ్, కొలంబో, ఇండోనేషియా, మలేషియా తదితర దేశాలకు ఎక్కువగా ఎగుమతులు జరుగుతాయన్నారు. తేజ రకం ఎగుమతుల్లో ప్రధానమైనది పేర్కొన్నారు. 334, 341 రకం స్థానిక వినియోగానికి ఉపయోగిస్తారని తెలిపారు. గత ఏడాది దిగుబడులు ఎక్కువగా ఉండటం, నాణ్యత కొంత మేర తక్కువగా ఉండటం వలన ధరలు తక్కువగా ఉన్నాయని వివరించారు. ఈ కార్యక్రమంలో యార్డు ప్రత్యేక శ్రేణి కార్యదర్శి ఎ. చంద్రిక తదితరులు పాల్గొన్నారు.

## జిఎస్టీ సేవింగ్స్‌పై అవగాహనా ర్యాలీ

పల్నాడు: 'సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్'లో భాగంగా వాణిజ్య పన్నుల శాఖ, పల్నాడు జిల్లా రవాణా శాఖ సంయుక్త ఆధ్వర్యంలో వాహనాలతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ సూరజ్ గనోరే జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. నరసరావుపేట పట్టణ పురవీధుల్లో భారీ ఎత్తున ద్విచక్ర వాహనాలు, త్రిచక్ర వాహనాలు, ట్రాక్టర్లు, కార్లు, సరకు రవాణా వాహనాలతో ర్యాలీ చేస్తూ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వాణిజ్య పన్నుల శాఖ అసిస్టెంట్ కమిషనర్ రామారావు, నరసరావుపేట మండల నోడల్ అధికారి పున్నరెడ్డి, పల్నాడు జిల్లా రవాణా అధికారి సంజీవ్ కుమార్ పాల్గొన్నారు.

### స్కూలుకు కోటి విరాళం ఇచ్చిన మాజీ ఎమ్మెల్యే బిగాల

నిజామాబాద్: నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే బిగాల గణేలిష్ గుప్తా మాక్లూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు రూ. కోటి విరాళం అందజేశారు. ఈ మేరకు గురువారం సముదాయానికి వచ్చి కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డికి కోటి రూపాయల విలువ గల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి అశోక్ పాల్గొన్నారు.

## సూపర్ జిఎస్టీ...సూపర్ సేవింగ్స్ ప్రారంభం మాత్రమే

ప్రారంభం మాత్రమే.. రాబోయే రోజుల్లో మరిన్ని అవకాశాలు ఉంటాయి. 25 సంవత్సరాలుగా నరేంద్ర మోడీ.. సీఎంగా, పీఎంగా ప్రజా సేవలో ఉన్నారు. 21వ శతాబ్దం మోడీదే అవుతుందనడంలో సందేహం లేదు. సరైన సమయంలో దేశానికి సరైన నాయకుడిగా ప్రధాని ఉన్నారని ప్రశంసలు కురిపించారు. ఇలాంటి నాయకుడు ఉండటం దేశం అదృష్టంగా అభివర్ణించారు. చాలా మంది ప్రధానమంత్రులతో నేను కలిసి పనిచేశాను. కానీ, నరేంద్ర మోడీ లాంటి నాయకుడిని నేను చూడలేదని.. ఆయన విశ్రాంతి లేకుండా నిరంతరం పనిచేస్తూనే ఉన్నారని చంద్రబాబు పేర్కొన్నారు. ఇక, 2047 నాటికి భారతదేశం ప్రపంచంలో అగ్రస్థానంలో ఉంటుందని తెలిపారు చంద్రబాబు అన్నారు. మరోవైపు.. ఆపరేషన్ సిందూర్ ప్రపంచానికి మన సైనిక బలాన్ని నిరూపించింది. మాటలతో కాదు.. చేతలతో చూపించే వ్యక్తి ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. జీఎస్టీ తగ్గింపుతో ప్రతి కుటుంబానికి ఏడాదికి రూ.10 వేలు ఆదా అవుతుందని వెల్లడించారు. సరైన సమయంలో ప్రధాని మోడీ.. దేశానికి సరైన నాయకుడిగా ఉన్నారని ప్రశంసలు కురిపించిన ఆయన.. ఇలాంటి నాయకుడు ఉండటం దేశం అదృష్టంగా అభివర్ణించారు.. చాలా మంది ప్రధానమంత్రులతో కలిసి పనిచేశారు.. కానీ, నరేంద్ర మోడీ లాంటి నాయకుడిని నేను చూడలేదని.. ఆయన విశ్రాంతి లేకుండా నిరంతరం పనిచేస్తూనే ఉన్నారని పేర్కొన్నారు చంద్రబాబు.. ఇక, 2047 నాటికి భారతదేశం ప్రపంచంలో అగ్రస్థానంలో ఉంటుందని తెలిపారు ఏపీ సీఎం చంద్రబాబు.. నరేంద్ర మోడీ దృఢ సంకల్పంతో మనం 11వ స్థానం నుండి నాల్గో స్థానానికి ఎదిగామన్నారు.. మరోవైపు.. ఆపరేషన్ సిందూర్ మన సైనిక బలాన్ని నిరూపించింది.. మాటలతో కాదు.. చేతలతో చూపించే వ్యక్తి ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు..

## ప్రధాని మోడీ ఓ నిజమైన కర్మయోగి

దేశ సేవే పరమావధిగా ప్రజలకు సేవ చేస్తున్న ప్రధానమంత్రి నరేంద్రమోదీని ఓ నిజమైన కర్మయోగిగా చూస్తామని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అభివర్ణించారు. ధర్మాన్ని పాటిస్తూ కర్మను పాటించే నాయకుడు మోదీ అని ప్రశంసించారు. కర్నూలు జిల్లాలోని నన్నూరులో 'సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్' బహిరంగ సభలో పవన్ కల్యాణ్ ప్రసంగించారు. మోదీ దేశాన్ని మాత్రమే కాదని.. రెండు తరాలను నడుపుతున్నారని కొనియాడారు. దేశం తలెత్తి చూసే విధంగా ఆత్మనిర్భర్ భారత్‌ని మోదీ తీసుకువచ్చారని కీర్తించారు. కూటమి 15 ఏళ్లకు తక్కువ కాకుండా బలంగా ఉండాలని ఆకాంక్షించారు. ఎన్ని ఇబ్బందులు ఉన్నా తట్టుకుని మనం నిలబడాలని సూచించారు. మోదీ కేవలం ప్రభుత్వాన్ని మాత్రమే కొనసాగించడం లేదని.. రెండు, మూడు తరాల ప్రజలకు దిశా నిర్దేశర చేస్తున్నారని కొనియాడారు పవన్ కల్యాణ్. ఆత్మ నిర్భర్ భారత్ ద్వారా ప్రపంచ పటంలో దేశాన్ని నిలబెడుతున్నారని ప్రశంసించారు. గూగుల్ లాంటి అతిపెద్ద ప్రాజెక్టులు దేశానికి ప్రత్యేకించి ఆంధప్రదేశ్‌కి వచ్చాయని ఉద్ఘాటించారు. జీఎస్టీ 2.0 సంస్కరణలతో పేదలు, సామాన్యులకు పెద్ద ఎత్తున ప్రయోజనం కలుగుతోందని తెలిపారు. జీవిత, ఆరోగ్య బీమాతో సహా నిత్యావసర వస్తువుల ధరలు తగ్గటంతో ప్రజలు ఆదా చేసుకోగలుగుతారని వివరించారు. కూటమి ప్రభుత్వం కనీసం 15 ఏళ్ల పాటు అధికారంలో ఉండాలని ఆకాంక్షించారు. పెట్టుబడులు పరిశ్రమల నమ్మకాన్ని సడలించకుండా అంతా కలిసి ఉండి స్థిరమైన ప్రభుత్వాన్ని కొనసాగిస్తామని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోడీని కర్మయోగిగా చూస్తాం.. ఎలాంటి లాభాపేక్ష లేకుండా పనిచేస్తున్నారు కాబట్టే మోడీని కర్మయోగి అంటాం అని పేర్కొన్నారు. ఇక ఇక, ఆంధప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం 15 ఏళ్లు ఉండాలని ఆకాక్షించారు పవన్ కల్యాణ్.. దీని కోసం ఎన్ని ఇబ్బందులు ఎదురైనా తట్టుకొని నిలబడతాం అన్నారు.. ఇబ్బందులు ఉన్నా.. ఏమున్నా తట్టుకుని నిలబడాలని సూచించిన ఆయన.. ఒక తరం కోసం ఆలోచించే నాయకులు సీఎం చంద్రబాబు అని.. ప్రధాని మోడీ, సీఎం చంద్రబాబు నాయకత్వంలో అందరం సమష్టిగా పనిచేస్తాం.. వచ్చే తరం ఆకాంక్షలను ముందుకు తీసుకెళ్తాం అని స్పష్టం చేశారు పవన్ కల్యాణ్.. మరోవైపు, ప్రధాని మోడీ దేశాన్ని మాత్రమే కాదు.. రెండు తరాలను నడుపుతున్నారు.. దేశం తలెత్తి చూసే విధంగా ఆత్మనిర్భర్ భారత్ తీసుకువచ్చారని ప్రశంసించారు.. దేశ జెండా ఎంత పౌరుషంగా ఉంటుందో.. అలాగే దేశ పటాన్ని ప్రపంచపటంలో నిలబెట్టారని పేర్కొన్నారు.

## తిరుగలేని శక్తిగా భారత్ అభివృద్ధి

కర్నూలు, (నినాదం): కర్నూలు శివారులోని నన్నూరు వద్ద 'సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్' పేరుతో ఏర్పాటు చేసిన బహిరంగసభలో లోకేశ్ ప్రసంగించారు. పలు సినిమాల్లోని డైలాగులు చెబుతూ ప్రధానిపై ప్రశంసలు కురిపించారు. 'పహల్గాం దాడి తర్వాత 'నమో' దెబ్బకు పాకిస్థాన్ దిమ్మతిరిగింది. అమెరికా సుంకాలు పెంచితే పెద్ద దేశాలే వణికిపోయాయి. కానీ, నమో స్టైలే వేరు. పేద, మధ్యతరగతి ప్రజలపై జీఎస్టీ భారం తగ్గించారు. దసరా-దీపావళి కలిసి వస్తే ఎలా ఉంటుంది. అలాంటి పండగను దేశ ప్రజలకు అందించారని లోకేశ్ తెలిపారు. బ్రిటీష్ వారిని గడగడలాడించిన ఉయ్యాలవాడ పుట్టిన నేల అని.. కర్నూలు ప్రజల రాజసం కొండారెడ్డి బురుజు అని చెప్పుకొచ్చారు. మన నమో అంటే విక్టరీ.. ఆయన ఏ కార్యక్రమం చేపట్టినా విజయమే అని అన్నారు. గుజరాత్ సీఎంగా.. దేశ ప్రధానిగా 25 ఏళ్లు పూర్తి చేస్తుకున్నారని తెలిపారు. దేశాన్ని సూపర్ పవర్‌గా మార్చిన ఘనత మోదీది అంటూ మంత్రి కొనియాడారు. మోదీ కొట్టిన దెబ్బకు పాక్ దిమ్మ తిరిగిందన్నారు. ట్రంప్ టారిఫ్స్‌తో పలు దేశాలు వణికినా మోదీ బెదరలేదని అన్నారు. జీఎస్టీ తగ్గింపుతో ప్రజలకు సూపర్ సేవింగ్ అయ్యిందన్నారు. పేద ప్రజల చిరునవ్వే మోదీకి పండుగన్నారు. దేశాన్ని సూపర్ పవర్‌గా మార్చిన ఘనత మోదీదే అని వెల్లడించారు. జీఎస్టీ తగ్గింపుతో రూ.8వేల కోట్ల ఆదాయం కోల్పోతామని చెప్పినా.. పేదలకు మంచి జరుగుతుందని సీఎం అన్నారని తెలిపారు. డబుల్ ఇంజన్ బు÷-లలెట్ ట్రైన్ సర్కార్ కేంద్రంలో, రాష్ట్రంలో ఉందన్నారు. పారిశ్రామిక ప్రాజెక్టులు, రైల్వే, హైవే ప్రాజెక్టులు ఏపీకి వచ్చాయని చెప్పారు. భారత్ 4వ ఆర్థిక వ్యవస్థగా ఎదగడానికి కారణం ప్రధాని మోదీనే అని అంటూ ప్రధానిపై మంత్రి లోకేష్ ప్రశంసల వర్షం కురిపించారు. కాగా.. జిల్లాలో ప్రధాన ప్రధాన మంత్రి నరేంద్ర పర్యటన కొనసాగుతోంది. శ్రీశైలం శ్రీభ్రమరాంబ మల్లికార్జున స్వామిని దర్శనం అనంతరం నన్నూరులో 'సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్' బహిరంగసభలో పాల్గొన్నారు ప్రధాని. ఈ సభలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీకి శివుడి జ్ఞాపికను బహుకరించారు సీఎం. ఆపై మోదీని సీఎం, డిప్యూటీ సీఎం శాలువతో సత్కరించారు. అలాగే ప్రధానికి ఏపీ బీజేపీ చీఫ్ మాధవ్ ఆంజనేయస్వామి జ్ఞాపిక అందజేశారు.

## ట్రంప్‌కు లొంగిపోయిన మోడీ

భారత్ రష్యా నుంచి ఆయిల్ కొనుగోలు చేయదని ట్రంప్ నిర్ణయానికి మోడీ అనుమతించడం,. భారత్‌పై వివాదాస్పద వ్యాఖ్యలు ట్రంప్ చేస్తున్నప్పటికీ.. ప్రధాని మోడీ ట్రంప్‌కి పదేపదే అభినందనలు తెలుపుతూ సందేశాలు పంపడం ఏమిటన్నారు. ఆర్థికమంత్రి అమెరికా పర్యటనను రద్దు చేసుకోవడం, ఈజిప్టు షర్మ్ ఎల్ షేక్‌లో జరిగిన గాజా శాంతి శిఖరాగ్ర సమావేశానికి హాజరుకాకపోవడం,ఆపరేషన్ సింధూర్ సమయంలో ట్రంప్ జోక్యం చేసుకుని యుద్ధాన్ని ఆపానని చెబుతున్నప్పటికీ మోడీ నోరెత్తకపోవడం... ఆ వ్యాఖ్యల్ని విభేదించకపోవడం వంటి చర్యల్ని చూస్తే.. మోడీ ట్రంప్‌కి భయపడిపోయారని తెలుస్తోందని రాహుల్ ఎక్స్ పోస్టులో ప్రధానిని విమర్శించారు.

# కంటోన్మెంట్ అధికారులవి కండ్లు నెత్తికెక్కిన మాటలు

**మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్**

**బోర్డు పరిధి భూములపై ప్రజానాయకులకు ఏమి సంబంధం అనడమేమిటి.?**

**అధికారుల తీరుపై డిఫెన్స్ మినిస్టర్ దృష్టికి తీసుకుపోత**



మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి, అక్టోబర్16 (నినాదం): 100 ఏళ్ల క్రితం ఈ కంటోన్మెంట్ లో పనిచేసే వాళ్లు 99 సంవత్సరాల లీజు ప్రకారం 60 గజాలలో ఇల్లు కట్టుకున్నారు. ఆ లీజులో ఇల్లు కట్టుకున్న వారికి పర్మినెంట్ గా ఇళ్ళు మంజూరు చేయాలని, కంటోన్మెంట్ లో అక్కడక్కడ పేదవారు రోడ్ల పక్కన చిన్న చిన్న హోటల్లు పని చేసేవారు, బాటిల్స్ అమ్ముకునేవారు షెడ్డు వేసుకొని బతుకుతున్నారు. కంటోన్మెంట్ బోర్డ్ వారు నోటీసులు ఇవ్వకుండా సామాన్లు తీసుకుని ఇబ్బంది పెడుతున్నారు. దీనిపై స్థానికులు కేంద్ర మంత్రికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది దీనిపై కంటోన్మెంట్ బోర్డ్ సమావేశంలో బోర్డ్ అధికారి ఇక్కడి భూములపై ప్రజా నాయకులకు ఏమిటి సంబంధం అన్న తీరుపై ఎంపీ మండి పడ్డారు. అది కంటోన్మెంట్ భూమి కావచ్చు కానీ అది ప్రజల భూమి కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం ఆధీనంలో ఉన్న ఆ భూములు ప్రజలవే కదా జూబ్లీ బస్టాండ్ పక్కన షాపులు కూలగొట్టడం పై తాను నిరసన వ్యక్తం చేశానని ఈటెల రాజేందర్ పేర్కొన్నారు. పేదవారిని ఇబ్బంది పెట్టే చర్య మంచిది కాదు. ఏలా పడితే అలా పర్మిషన్ ఇచ్చి కంటోన్మెంట్ అంతా నాశనం చేస్తున్నారు. మరోసారి అలాంటి పరిస్థితి తీసుకురావద్దని అధికారులకు చెప్పడం జరిగింది అని ఎంపీ అన్నారు. ప్రజా ప్రతినిధులకు ఏం సంబంధం అని కంటోన్మెంట్ సీఈవో మాట్లాడుతున్నారు.? దీనిపై ఈటెల మాట్లాడుతూ ఆ అధికారి కళ్ళు నెత్తికెక్కి మాట్లాడిన మాటలు. అధికారులు వస్తుంటారు పోతూ ఉంటారు కానీ ప్రజల మధ్య ఉండేది ప్రజా ప్రతినిధి కదా రూల్స్ కు విరుద్ధంగా ప్రజలను వేధించే ప్రయత్నం చేసిన పరిస్థితి ఇప్పుడు అడ్డుకున్న వాడు, ఆపేవాడు ప్రజాప్రతినిధి మాత్రమే అని ఎంపీ పేర్కొన్నారు. కంటోన్మెంట్ లో ఏం జరుగుతుందో ఒక డీటెయిల్ రిపోర్ట్ రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కు ఇచ్చి ఇలాంటి తీరు జరగకుండా చూడాలని నా వంతు ప్రయత్నం చేస్తానని ఈటల చెప్పారు.

# ఖమ్మంలో స్వీట్స్ షాపులపై ఆహార శాఖ బృందం తనిఖీలు

**అపరిశుభ్రత, లైసెన్స్ లోపాలు బహిర్గతం**



ఖమ్మం, అక్టోబర్16(నినాదం): ఖమ్మం నగరంలో గురువారం ఆహార భద్రతా శాఖ అధికారులు "స్వీట్స్ డ్రైవ్"లో భాగంగా విస్తృత తనిఖీలు చేపట్టారు. పండుగ సీజన్ సందర్భంగా ప్రజలకు అందుతున్న స్వీట్ల పరిశుభ్రత, నాణ్యతా ప్రమాణాలు ఎలా ఉన్నాయో అన్న దానిపై ప్రత్యేక దృష్టి సారించిన అధికారులు హరి స్వీట్స్, రవి స్వీట్స్, స్వీట్ మ్యాజిక్ వంటి ప్రసిద్ధ స్వీట్స్ దుకాణాలను ఆకస్మికంగా పరిశీలించారు. తనిఖీల్లో పలు తీవ్రమైన లోపాలు బయటపడ్డాయి. కొందరు వ్యాపారులు తమ దుకాణాల్లో ఎఫ్ఎస్ఎస్ఏఐ లైసెన్స్ లు ప్రదర్శించకపోవడం గమనించబడింది. వంటశాలలు అస్వచ్ఛంగా ఉండటమే కాకుండా నేలపై ప్యాకేజ్, గోడలపై ధూళి, కిటికీలు, వెంటిలేటర్లు కాలుష్యంతో కప్పబడి ఉండటం వంటి పరిస్థితులు కనిపించాయి. తయారీ విభాగంలో పరిశుభ్రత ప్రమాణాలు పాటించకపోవడం, కార్మికులు క్యాప్‌లు, గ్లోవ్స్ లేకుండా స్వీట్లు తయారు చేయడం వంటి అంశాలు గుర్తించారు.అలాగే పెస్ట్ కంట్రోల్ రికార్డులు లేవని, ప్రాంగణంలో కీటకాలు తిరుగుతున్నాయని అధికారులు గుర్తించారు. దుకాణాదారులు మెడికల్ ఫిట్‌నెస్ సర్టిఫికేట్లు చూపించకపోవడం కూడా గమనార్హం. లేబుల్ లోపాలు కూడా ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఈ తనిఖీల్లో రూ.2,000 విలువైన గడువు ముగిసిన స్వీట్లు ధ్వంసం చేయబడ్డాయి. సంబంధిత దుకాణ యజమానులకు మెరుగుదల నోటీసులు జారీ చేసి, ఆహార నమూనాలను సేకరించి పరీక్షల కోసం ప్రయోగశాలకు పంపించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రజలు పండుగ సీజన్‌లో ఎక్కువగా స్వీట్లు కొనుగోలు చేస్తున్నందున వ్యాపారులు తప్పనిసరిగా పరిశుభ్రతను పాటించాలని, ఆహార భద్రతా చట్టం ప్రకారం నాణ్యత ప్రమాణాలను పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే, వ్యాపారులకు ఎఫ్ఎస్ఎస్ఏఐ మార్గదర్శకాలపై అవగాహన కల్పిస్తూ, పరిశుభ్రత, నాణ్యత, నిర్వహణ విధానాల్లో నిర్లక్ష్యం వహించవద్దని సూచించారు. ప్రజలకు సురక్షితమైన, నాణ్యమైన ఆహారం అందించడమే తమ లక్ష్యమని అధికారులు స్పష్టం చేశారు. ఖమ్మం నగరంలో ఇలాంటి తనిఖీలు భవిష్యత్తులో కూడా నిరంతరం కొనసాగుతాయని ఆహార భద్రతా శాఖ అధికారులు తెలిపారు.

## Unity Small Finance Bank Limited

కార్పొరేట్ ఆఫీస్: సెంట్రమ్ హౌస్, విద్యానగరి మార్గ్, కలిన, సాంటాక్రజ్ (ఈ), ముంబయి-400098.

**స్వాధీనత ప్రకటన** (స్థిరాస్తుల కొరకు) రూల్ 8(1) చూడండి

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధన 2002లోని రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు దిగువ తెలిపిన తేదీన జారీ చేసిన డిమాండ్ నోటీసు ప్రకారం క్రింద తెలిపిన రుణగ్రహీత/సహ-రుణగ్రహీతలు/హామీదారులను నోటీసులో తెలిపిన బకాయి మొత్తము నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది. కానీ దిగువ తెలిపిన రుణగ్రహీత/సహ-రుణగ్రహీతలు/హామీదారులు సదరు మొత్తమును చెల్లించుటలో విఫలమైనందున, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదవబడు సదరు చట్టములోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ దిగువ సంతకముదారు క్రింద తెలిపిన ఆస్తిని స్వాధీనము చేసుకోవడమైనది రుణగ్రహీత/సహ-రుణగ్రహీతలు/ హామీదారులు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది. కావున ప్రత్యేకించి రుణగ్రహీతలను/ సహ-రుణగ్రహీతలను మరియు హామీదారులను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎటువంటిలావాదేవీలు జరుపకూడదనియు, ఒక వేళ జరిపినట్లయితే యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ వారికి చెందవలసిన బకాయి మొత్తం మరియు దానిపై తదుపరి వడ్డీ క్రింద వర్తించును. సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ 8లోని నిబంధనల క్రింద మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల లభ్యతను పొందగలరని రుణగ్రహీతలను/సహ-రుణగ్రహీతలను మరియు హామీదారులను కోరడమైనది.

| రుణగ్రహీత/సహ-రుణగ్రహీతలు/హామీదారుల పేరు & రుణ ఖాతా నెం. | డిమాండ్ నోటీసు తేది మరియు రావలసిన బకాయి మొత్తం |
|---|---|
| 1. ఎఐ మదీన స్టీల్ మెటీరియల్ సప్లైయర్ ద్వారా ప్రాతినిధ్యం వహించబడుతున్న సయ్యద్ జమీల్, 2. సయ్యద్ జమీల్, 3. షమీమ్ సుల్తానా, 4. సపుర బేగం, రుణ ఖాతా నెంలు. BHYDLOAN000005010139, స్వాధీనత రకము: లాంఛనప్రాయ స్వాధీనత, తేది: 13.10.2025 | 18.07.2025, తేది: 16.07.2024 నాటికి రూ. 32,01,506/- (రూపాయలు ముప్పై రెండు లక్షల ఒక వెయ్యి ఐదు వందల ఆరు మాత్రమే) + వర్తించు వడ్డీ మరియు ఇతర చార్జీలు అదనము. |
| తనఖాపెట్టిన ఆస్తులు/సెక్యూర్డ్ ఆస్తి(లు) వివరణ: తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్, దర్గా హజ్రత్ అబ్దుల్లా షాహ్ సాహెబ్ ఆర్‌హెచ్, మిస్రిగంజ్ వద్ద 104.50 చ॥గ॥లు దానికి సమానమైన 86.37 చ॥మీ॥ల విస్తీర్ణములోని మున్సిపల్ నెం. 19-2-18/ఎ/15/3/ఎ (పిటిఐ నెం. 1051934412) గల స్థిరాస్తి యావదాస్తి.సరిహద్దులు: ఉత్తరం: పొరుగువారి ఇల్లు, దక్షిణం: లేన్, తూర్పు: పొరుగువారి ఇల్లు, పడమర: లేన్. | |
| 1. జయలక్ష్మి కిరాణా జనరల్ స్టోర్స్ అండ్ శారీస్ ఎగ్స్ హోల్‌సేల్ అండ్ రీటైల్, 2. బైరి జగదీష్, 3. బైరి జయ లక్ష్మి, రుణ ఖాతా నెంలు. USFBHYD-LOAN000005007976,స్వాధీనత రకము: లాంఛనప్రాయ స్వాధీనత, తేది: 10.10.2025 | 09.07.2025, తేది: 08.07.2025 నాటికి రూ. 24,92,203.40 (రూపాయలు ఇరవై నాలుగు లక్షల తొంభై రెండు వేల రెండు వందల మూడు మరియు పైసలు నలభై మాత్రమే) + వర్తించు వడ్డీ మరియు ఇతర చార్జీలు అదనము. |
| తనఖాపెట్టిన ఆస్తులు/సెక్యూర్డ్ ఆస్తి(లు) వివరణ: సబ్ రిజిస్ట్రార్ కరీంనగర్ (రూరల్) మరియు రిజిస్ట్రేషన్ జిల్లా కరీంనగర్ పరిధి మరియు ఉల్లంపల్లి గ్రామపంచాయతీ పరిధి, కరీంనగర్ జిల్లా, చిగురుమామిడి మం॥, ఉల్లంపల్లి గ్రా॥ వద్ద 156.00 చ॥గ॥లు లేదా 131.04 చ॥మీ॥ల విస్తీర్ణములో 644 చ॥అ॥ల ఆర్‌సిసి ప్లింత్ ఏరియా కలిగిన ఆర్‌సిసి రూఫ్ గృహముతో పాటు ఇంటి నెం. 4-15/1 గల స్థిరాస్తి యావదాస్తి. సరిహద్దులు (తనఖా/సేల్ దాక్యుమెంట్ ప్రకారం): తూర్పు: సిసి రోడ్డు, పడమర: వంగ భూమయ్య ఖాళీ స్థలం, ఉత్తరం: సుధగోని రాజేశం ఖాళీ స్థలం, దక్షిణం: వంగ భూమయ్య ఇల్లు. | |
| 1. జ్యూస్.కామ్, 2. మొహమ్మద్ మహబూబ్, 3. అమీన బేగం, రుణ ఖాతా నెంలు. USFBHYDLOAN000005006881, స్వాధీనత రకము: లాంఛనప్రాయ స్వాధీనత, తేది: 10.10.2025 | 09.07.2025, తేది: 08.07.2025 నాటికి రూ. 30,37,903.08 (రూపాయలు ముప్పై లక్షల ముప్పై ఏడు వేల తొమ్మిది వందల మూడు మరియు పైసలు ఎనిమిది మాత్రమే) + వర్తించు వడ్డీ మరియు ఇతర చార్జీలు అదనము. |
| తనఖాపెట్టిన ఆస్తులు/సెక్యూర్డ్ ఆస్తి(లు) వివరణ: తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్, కార్వాన్ సాహు వద్ద 104.00 చ॥గ॥లు లేదా దానికి సమానమైన 86.95 చ॥మీ॥ల విస్తీర్ణములోని మున్సిపల్ ఇంటి నెం. 13-5-148/బి 8టిసి/1, పిటిఐఎన్ నెం. 1135500723), (పాత ఇంటి నెం. 13-5-148/బి మరియు 13-5-148/సి) యావదాస్తి. సరిహద్దులు (తనఖా దాక్యుమెంట్ ప్రకారం): తూర్పు: పొరుగువారి ఇల్లు, పడమర: రోడ్డు, ఉత్తరం: ఇంటి నెం. 13-5-148/బి మరియు 13-5-148/సి, దక్షిణం: పొరుగువారి ఇంటి నెం. 13-5-147. | |
| 1. కావేరి హైబ్రిడ్ సీడ్స్, 2. చొప్పారి మధుకర్, 3. చొప్పారి లత, రుణ ఖాతా నెంలు. USFBWARLOAN000005007990 స్వాధీనత రకము: లాంఛనప్రాయ స్వాధీనత, తేది: 10.10.2025 | 09.07.2025, తేది: 08.07.2025 నాటికి రూ. 34,55,413.96 (రూపాయలు ముప్పై నాలుగు లక్షల యాభై ఐదు వేల నాలుగు వందల పదమూడు మరియు పైసలు తొంభై ఆరు మాత్రమే) + వర్తించు వడ్డీ మరియు ఇతర చార్జీలు అదనము. |
| తనఖాపెట్టిన ఆస్తులు/సెక్యూర్డ్ ఆస్తి(లు) వివరణ: సబ్ రిజిస్ట్రార్ హుజురాబాద్ మరియు రిజిస్ట్రేషన్ జిల్లా కరీంనగర్ పరిధి మరియు కరీంనగర్ జిల్లా, వీనవంక మం॥, వీనవంక గ్రా॥ మరియు గ్రామపంచాయతీ వద్ద 1.5హెచ్‌పి పడ్డీ క్లీనర్, 1.0హెచ్‌పి ఎలేవేటర్, 7.0హెచ్‌పి సీడ్ క్లీనర్ మరియు టూల్స్‌తో పాటు, 1554.31 చ॥గ॥ విస్తీర్ణము గల ఖాళీ స్థలం మరియు ప్లాట్‌ఫారంతో పాటు ప్లింత్ ఏరియా 2901.73 చ॥అ॥లు, ఆర్‌సిసి రూఫ్ ప్లింత్ ఏరియా 436.15 చ॥అ॥లు, టిన్‌షెడ్ ప్లింత్ ఏరియా (10 అడుగుల కంటే తక్కువ) 181.02 చ॥అ॥లు మరియు టిన్ షీట్ ఫ్లాంగ్ ప్లింత్ ఏరియా (11 అడుగుల కంటే ఎత్తు) 3457.67 చ॥అ॥లు, సర్వే 075, 2329.49 చ॥గ॥లు లేదా 1947.45 చ॥మీ॥ల విస్తీర్ణము, టిన్ షీట్ & ఆర్‌సిసి రూఫ్ గృహము మరియు ఖాళీ స్థలం ఇంటి నెం. 12/4/ఎ పాతది, కొత్తది 12/4/1, ప్రస్తుతం ఇంటి నెం. 12/17 యావదాస్తి. సరిహద్దులు (తనఖా/సేల్ దాక్యుమెంట్ ప్రకారం): తూర్పు: కొమురయ్య ఇల్లు & ఇతరుల ఇల్లు, పడమర: కెనల్, ఉత్తరం: దాచారపు కొమురయ్య భూమి, దక్షిణం: రోడ్డు. | |
| 1. కృష్ణవేణి బ్యాంగిల్ స్టోర్స్ అండ్ ఫ్యాన్సీ ద్వారా ప్రాతినిధ్యం వహిస్తున్నవారు శ్రీ కృష్ణవేణి దండిక, 2. కృష్ణవేణి దండిక, 3. శ్రీనివాస్ దండిక, రుణ ఖాతా నెంలు. USFBHYDLOAN000005009230, స్వాధీనత రకము: లాంఛనప్రాయ స్వాధీనత, తేది: 13.10.2025 | 09.07.2025, తేది: 08.07.2025 నాటికి రూ. 15,98,609.56 (రూపాయలు పదిహేను లక్షల తొంభై ఎనిమిది వేల ఆరు వందల తొమ్మిది మరియు పైసలు యాభై ఆరు మాత్రమే) + వర్తించు వడ్డీ మరియు ఇతర చార్జీలు అదనము. |
| తనఖాపెట్టిన ఆస్తులు/సెక్యూర్డ్ ఆస్తి(లు) వివరణ: తెలంగాణ రాష్ట్రం, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, మేడిపల్లి మం॥, బోడుప్పల్ గ్రా॥ & మున్సిపల్ కార్పొరేషన్, ఇందిరానగర్ వద్ద సర్వే నెం. 262లో 125 చ॥గ॥లు లేదా 104.55 చ॥మీ॥ల విస్తీర్ణములోని ఇంటి నెం. 7-32/13 యావదాస్తి. సరిహద్దులు (తనఖా దాక్యుమెంట్ ప్రకారం): ఉత్తరం: 40 అడుగుల వెడల్పు రోడ్డు, దక్షిణం: ఇంటి నెం. 7-32-2/6, తూర్పు: 10 అడుగుల పాత్, పడమర: ప్లాట్ నెం. 206. | |
| 1. లక్ష్మి కిరాణా అండ్ జనరల్ స్టోర్ ద్వారా ప్రాతినిధ్యం వహిస్తున్నవారు సరారపు లావణ్య, 2. సరారపు గంగయ్య, 3. సరారపు రాజశేఖర్, రుణ ఖాతా నెంలు. USFBHYDLOAN000005003500, స్వాధీనత రకము: లాంఛనప్రాయ స్వాధీనత, తేది: 10.10.2025 | 07.07.2025, తేది: 08.07.2025 నాటికి రూ. 16,07,742.99 (రూపాయలు పదహారు లక్షల ఏడు వేల ఏడు వందల నలభై రెండు మరియు పైసలు తొంభై తొమ్మిది మాత్రమే) + వర్తించు వడ్డీ మరియు ఇతర చార్జీలు అదనము. |
| తనఖాపెట్టిన ఆస్తులు/సెక్యూర్డ్ ఆస్తి(లు) వివరణ: సికింద్రాబాద్, నల్లగుట్ట, రాంగోపాల్‌పేట్ వద్ద 66.08 చ॥గ॥లలో 30.75 చ॥గ॥లు లేదా 25.70 చ॥మీ॥ల విస్తీర్ణములో 276.75 చ॥అ॥ల ప్లింత్ ఏరియా కలిగి గ్రౌండ్ ఫ్లోర్‌లోని ఇంటి నెం. 2-4-764/ఎ (బ్లాక్ నెం. 13 ఎఫ్) భాగము యావదాస్తి. సరిహద్దులు (తనఖా దాక్యుమెంట్ ప్రకారం): తూర్పు: ఇంటి నెం. 2-4-764/ఎలోని భాగము, బ్లాక్ నెం. 13/ఎఫ్, పడమర: రోడ్డు, ఉత్తరం: ఇంటి నెం. 2-4-763, దక్షిణం: 10'లేన్. | |
| 1. మారుతీ హెయిర్ స్టైల్, 2. ఆదిమూలం బాలామణి, 3. ఆదిమూలం చంద్రమౌళి, రుణ ఖాతా నెంలు. USFBHYDLOAN000005004025, స్వాధీనత రకము: లాంఛనప్రాయ స్వాధీనత, తేది: 10.10.2025 | 09.07.2025, తేది: 08.07.2025 నాటికి రూ. 9,56,236.19 (రూపాయలు తొమ్మిది లక్షల యాభై ఆరు వేల రెండు వందల ముప్పై ఆరు మరియు పైసలు పంతొమ్మిది మాత్రమే) + వర్తించు వడ్డీ మరియు ఇతర చార్జీలు అదనము. |
| తనఖాపెట్టిన ఆస్తులు/సెక్యూర్డ్ ఆస్తి(లు) వివరణ: తెలంగాణ రాష్ట్రం, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, కుత్బుల్లాపూర్ మం॥ మరియు జిహెచ్‌ఎంసి సర్కిల్ క్రింద, గౌలారమారం గ్రా॥, రాజీవ్ గాంధీ నగర్ వద్ద బ్లాక్‌నెం. 33 క్రింద కవర్‌చేయబడి సర్వే నెం. 76లో 70.0 చ॥గ॥లు లేదా 58.55 చ॥మీ॥ల విస్తీర్ణములో 66.66 చ॥అ॥ల బిల్టప్ ఏరియా గల నివాస ఇంటి నెం. 33-111/2 (పిటిఐఎన్ నెం. 1150101054) యావదాస్తి. సరిహద్దులు (తనఖా/సేల్ దాక్యుమెంట్ ప్రకారం): తూర్పు: ఇంటి నెం. 33-109/3 (గిరి ఇల్లు), పడమర: 15' వెడల్పు రోడ్డు, ఉత్తరం: ఇంటి నెం. 33-111/1 (రాజేందర్ రెడ్డి ఇల్లు), దక్షిణం: ఇంటి నెం. 33-112 (మార్త భర్త కృష్ణ ఇల్లు). | |
| 1. ఎంఎం నక్షి మొబైల్ ప్రతినిధ్యం వహిస్తున్నవారు సయ్యద్ అహ్మెదుద్దీన్ జాయిద్, 2. సైయ్యద సల్మా రహీమ్, 3. సయ్యద్ అహ్మెదుద్దీన్ జాయిద్‌సూరజ్, శ్రీనివాస్ తౌట, రుణ ఖాతా నెంలు. USFBHYDLOAN000005003103 & USFBHYDLOAN000005006693, స్వాధీనత రకము: లాంఛనప్రాయ స్వాధీనత, తేది: 10.10.2025 | 10.07.2025, తేది: 08.07.2025 నాటికి రూ. 35,49,162.23 (రూపాయలు ముప్పై ఐదు లక్షల నలభై తొమ్మిది వేల నూట అరవై రెండు మరియు పైసలు ఇరవై మూడు మాత్రమే) + వర్తించు వడ్డీ మరియు ఇతర చార్జీలు అదనము. |
| తనఖాపెట్టిన ఆస్తులు/సెక్యూర్డ్ ఆస్తి(లు) వివరణ: కొత్తపేట గ్రామపంచాయతీ క్రింద, తెలంగాణ రాష్ట్రం, రంగారెడ్డి జిల్లా, సరూర్‌నగర్ మం॥, కొత్తపేట గ్రా॥, నబీల్ కాలనీ వద్ద సర్వే నెంలు. 134 నుండి 136 మరియు 138 నుండి 145 వరకు, 100.00 చ॥గ॥లు దానికి సమానమైన 83.6 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 162 దక్షిణ భాగము యావదాస్తి. సరిహద్దులు (తనఖా/సేల్ దాక్యుమెంట్ ప్రకారం): ఉత్తరం: ప్లాట్ నెం. 162లోని ఉత్తర భాగము, దక్షిణం: ప్లాట్ నెం. 161, తూర్పు: ప్లాట్ నెం. 198, పడమర: 28 అడుగుల వెడల్పు రోడ్డు. | |
| 1. నర్సింములు మటన్ షాప్ ప్రతినిధ్యం వహిస్తున్నవారు బయంకరి నర్సిములు, 2. కాష్లేకర్ నాగిని, 2. బయంకరి నర్సిములు, 3. బయంకరి విజయ, 4. బయంకరి జగదీష్‌శ్వరి, రుణ ఖాతా నెంలు. USFBHYDLOAN000005017623, స్వాధీనత రకము: లాంఛనప్రాయ స్వాధీనత, తేది: 10.10.2025 | 09.07.2025, తేది: 08.07.2025 నాటికి రూ. 26,15,227.74 (రూపాయలు ఇరవై ఆరు లక్షల పదిహేను వేల రెండు వందల ఇరవై ఏడు మరియు పైసలు డెబ్బై నాలుగు మాత్రమే) + వర్తించు వడ్డీ మరియు ఇతర చార్జీలు అదనము. |
| తనఖాపెట్టిన ఆస్తులు/సెక్యూర్డ్ ఆస్తి(లు) వివరణ: మహబూబ్‌నగర్‌జిల్లా, మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ క్రింద, మహబూబ్‌నగర్ టౌన్, కొస్గి రోడ్ వద్ద 280.00 చ॥గ॥లు దానికి సమానమైన 234.11 చ॥మీ॥ల విస్తీర్ణములో 764.50 చ॥అ॥ల ప్లింత్ ఏరియా గల ఇంటి నెం. 1-7-238/15/ఎ/3 ఆస్తి యావదాస్తి. సరిహద్దులు (తనఖా/సేల్ దాక్యుమెంట్ ప్రకారం): తూర్పు: రోడ్డు, పడమర: ఇతరుల ప్లాటు, ఉత్తరం: ఇతరుల ప్లాటు, దక్షిణం: ఇతరుల ఇల్లు. | |
| 1. ఎస్ మెటల్, 2. సూరజ్ శ్రీనివాస్ తౌట, 3. గోపాల్ శ్రీనివాస్ తౌట, 4. తౌట అనసూర్య, రుణ ఖాతా నెంలు. USFBHYDLOAN000005012528, స్వాధీనత రకము: లాంఛనప్రాయ స్వాధీనత, తేది: 10.10.2025 | 09.07.2025, తేది: 08.07.2025 నాటికి రూ. 50,54,866.10 (రూపాయలు యాభై లక్షల యాభై నాలుగు వేల ఎనిమిది వందల అరవై ఆరు మరియు పైసలు పది మాత్రమే) + వర్తించు వడ్డీ మరియు ఇతర చార్జీలు అదనము. |
| తనఖాపెట్టిన ఆస్తులు/సెక్యూర్డ్ ఆస్తి(లు) వివరణ: సిద్దిపేట జిల్లా, చేర్యాల గ్రా॥ & మం॥ వద్ద సర్వే నెం. 1183/సిలో 896.0 చ॥గ॥లు లేదా 749.14 చ॥మీ॥ల విస్తీర్ణములోని భూమి యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: 40'-0" వెడల్పు రోడ్డు మరియు తౌట అనసూయకు చెందిన భూమి, పడమర: తౌట అనసూయకు చెందిన భూమి, ఉత్తరం: శ్రీ శ్రీనివాస బిన్ని రైస్ మిల్, దక్షిణం: దుద్దేల్ల చంద్రయ్యకు చెందిన వ్యవసాయ భూమి. | |
| 1. ఎస్.ఎస్. ట్రేడింగ్ కో, 2. చింత శాంతి రాణి, 3. చింత సాదన, 4. నందాల సంధ్య రాణి, 5. స్వప్న నందాల, రుణ ఖాతా నెంలు. USFBHYDLOAN000005003448, స్వాధీనత రకము: లాంఛనప్రాయ స్వాధీనత, తేది: 10.10.2025 | 09.07.2025, తేది: 08.07.2025 నాటికి రూ. 7,01,558.52 (రూపాయలు ఏడు లక్షల ఒక వెయ్యి ఐదు వందల యాభై ఎనిమిది మరియు పైసలు యాభై రెండు మాత్రమే) + వర్తించు వడ్డీ మరియు ఇతర చార్జీలు అదనము. |
| తనఖాపెట్టిన ఆస్తులు/సెక్యూర్డ్ ఆస్తి(లు) వివరణ: తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్, జవహర్‌నగర్ వద్ద 49.38 చ॥గ॥లు లేదా 41.28 చ॥మీ॥ల విస్తీర్ణములోని మున్సిపల్ నెం. 1-1-379/45 (పిటిఐఎన్ నెం. 1150108362) గల స్థిరాస్తి యావదాస్తి. సరిహద్దులు (తనఖా దాక్యుమెంట్ ప్రకారం): ఉత్తరం: ఇంటి నెం. 1-1-379/46, దక్షిణం: ఇంటి నెం. 1-1-379/43, తూర్పు: రోడ్డు, పడమర: ఇంటినెం. 1-1-379/45లోని భాగము. | |
| 1. శశికాంత్ మిల్క్ డిస్ట్రిబ్యూటర్ ప్రాతినిధ్యం వహించువారు పోగుల శశికాంత్, 2. పోగుల శశికాంత్, 3. పి. రాములమ్మ, 4. విజయ్ లక్ష్మి, రుణ ఖాతా నెంలు. CFSLHYDLOAN000005002585, స్వాధీనత రకము: లాంఛనప్రాయ స్వాధీనత, తేది: 13.10.2025 | 09.07.2025, తేది: 08.07.2025 నాటికి రూ. 23,41,189.97 (రూపాయలు ఇరవై మూడు లక్షల నలభై ఒక్క వేల నూట ఎనభై తొమ్మిది మరియు పైసలు తొంభై ఏడు మాత్రమే) + వర్తించు వడ్డీ మరియు ఇతర చార్జీలు అదనము. |
| తనఖాపెట్టిన ఆస్తులు/సెక్యూర్డ్ ఆస్తి(లు) వివరణ: హైదరాబాద్, చింతల్ బస్తి, వీర్‌నగర్ వద్ద భూమి విస్తీర్ణము 58.5 చ॥గ॥లలోని ఇంటి నెం. 10-1-360 & 361 గల స్థిరాస్తి యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: 6" వెడల్పు లేన్, పడమర: 8" వెడల్పు భూమి, ఉత్తరం: ఇంటి నెం. 10-1-362, దక్షిణం: ఇంటి నెం. 10-1-369. | |
| 1. సోను పౌల్ట్రీ ఫామ్, 3. భూక్య జ్యోతి, 3. భూక్య వరి, రుణ ఖాతా నెంలు. USFBWARLOAN000005010050, స్వాధీనత రకము: లాంఛనప్రాయ స్వాధీనత, తేది: 10.10.2025 | 14.07.2025, తేది: 08.07.2025 నాటికి రూ. 10,35,307.80 (రూపాయలు ముప్పై లక్షల ముప్పై ఐదు వేల మూడు వందల ఏడు మరియు పైసలు ఎనభై మాత్రమే) + వర్తించు వడ్డీ మరియు ఇతర చార్జీలు అదనము. |
| తనఖాపెట్టిన ఆస్తులు/సెక్యూర్డ్ ఆస్తి(లు) వివరణ: జాయింట్ సబ్ రిజిస్ట్రార్ గూడూరు & రిజిస్ట్రేషన్ జిల్లా మహబూబాబాద్ తహిసిల్దార్ పరిధి మరియు మహబూబాబాద్ జిల్లా మరియు గూడూరు మం॥, గుండెంగ గ్రా॥ వద్ద సర్వే నెం. 147/ఎ/2/1/2లో ఎ. 0.0480 గుంటల విస్తీర్ణము కలిగిన ఖాళీ భూమి యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: రోడ్డు, పడమర: భూక్య లచ్చ భూమి, ఉత్తరం: భూక్య లచ్చ భూమి, దక్షిణం: భూక్య నందు భూమి. | |
| 1. శ్రీ లక్ష్మి నర్సింహా కిరాణా అండ్ జనరల్ స్టోర్, 2. బయంకరి జగదీశ్వరి, 3. బయంకరి నర్సిములు, 4. బయంకరి విజయ, 5. కాష్లేకర్ నాగిని, రుణ ఖాతా నెంలు. USFBHYDLOAN000005017631, స్వాధీనత రకము: లాంఛనప్రాయ స్వాధీనత, తేది: 10.10.2025 | 09.07.2025, తేది: 08.07.2025 నాటికి రూ. 47,25,342.90 (రూపాయలు నలభై ఏడు లక్షల ఇరవై ఐదు వేల మూడు వందల నలభై రెండు మరియు పైసలు తొంభై మాత్రమే) + వర్తించు వడ్డీ మరియు ఇతర చార్జీలు అదనము. |
| తనఖాపెట్టిన ఆస్తులు/సెక్యూర్డ్ ఆస్తి(లు) వివరణ: మహబూబ్‌నగర్ జిల్లా, మహబూబ్‌నగర్ టౌన్ & మున్సిపాలిటీ కొసిగి రోడ్ వద్ద 280.0 చ॥గ॥లు లేదా 764.00 చ॥అ॥ల ఆర్‌సిసి ఇంటి నెం. 1-7-238/15/ఎ/3 గల స్థిరాస్తి యావదాస్తి. సరిహద్దులు: తూర్పు రోడ్డు, పడమర: ఇతరుల ప్లాటు, ఉత్తరం: ఇతరుల ప్లాటు, దక్షిణం: ఇతరుల ఇల్లు. | |
| 1. శ్రీ సాయి గణేష్ ఇంటర్నెట్ అండ్ మీసేవ, 2. బి శ్యామ్ సుందర్ జీ, 3. ఎం. రజిత, 4. బయంకరి నర్సింహులు, 5. బయంకరి విజయ, రుణ ఖాతా నెంలు. USFBHYDLOAN000005017621, స్వాధీనత రకము: లాంఛనప్రాయ స్వాధీనత, తేది: 10.10.2025 | 09.07.2025, తేది: 08.07.2025 నాటికి రూ. 26,18,431.72 (రూపాయలు ఇరవై ఆరు లక్షల పద్దెనిమిది వేల నాలుగు వందల ముప్పై ఒక్కటి మరియు పైసలు డెబ్బై రెండు మాత్రమే) + వర్తించు వడ్డీ మరియు ఇతర చార్జీలు అదనము. |
| తనఖాపెట్టిన ఆస్తులు/సెక్యూర్డ్ ఆస్తి(లు) వివరణ: మహబూబ్‌నగర్ జిల్లా, మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ క్రింద, మహబూబ్‌నగర్ టౌన్, బండమీది పల్లి వద్ద సర్వే నెం. 614/1, 57.00 చ॥గ॥ల దానికి సమానమైన 47.65 చ॥మీ॥ల విస్తీర్ణములో 223.25 చ॥అ॥ల (గ్రౌండ్ ఫ్లోర్ ప్లింత్ ఏరియా, ఆర్‌సిసి రూఫ్ & మొదటి అంతస్తు ప్లింత్ ఏరియా 223.25 చ॥అ॥ల గల ఆర్‌సిసి రూఫ్ ఇంటి నెం. 2-52 గల స్థిరాస్తి యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: తాటికొండ రోడ్డు, పడమర: కె. ఎల్లప్ప ఖాళీ స్థలం, ఉత్తరం: కె. ఎల్లప్ప ఇల్లు, దక్షిణం: మైసమ్మ దేవాలయం. | |
| 1. శ్రీ సాయి ముకేష్ ఎంటర్‌ప్రైజెస్, 2. రాజి రెడ్డి గంగులు, 3. గంగుల భాగ్య లక్ష్మి, రుణ ఖాతా నెంలు. CFSLHYDLOAN000005000564 & USFBHYDLOAN000005005493 స్వాధీనత రకము: లాంఛనప్రాయ స్వాధీనత, తేది: 13.10.2025 | 15.07.2025, తేది: 08.07.2025 నాటికి రూ. 59,51,159.04 (రూపాయలు యాభై తొమ్మిది లక్షల యాభై ఒక్క వేల నూట యాభై తొమ్మిది మరియు పైసలు నాలుగు మాత్రమే) + వర్తించు వడ్డీ మరియు ఇతర చార్జీలు అదనము. |
| తనఖాపెట్టిన ఆస్తులు/సెక్యూర్డ్ ఆస్తి(లు) వివరణ: తెలంగాణ రాష్ట్రం (ఇంతకుముందు బాలానగర్ మం॥, రంగారెడ్డి జిల్లా), మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, కూకట్‌పల్లి మం॥ మరియు మున్సిపాలిటీ, కూకట్‌పల్లి గ్రా॥, పాపిరెడ్డి నగర్, సి-బ్లాక్ వద్ద సర్వే నెం. 359లో 160.00 చ॥గ॥లు లేదా 133.76 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. సి-291లో 4320 చ॥అ॥ల ప్లింత్ ఏరియా గల ఇంటి నెం. 4-41-103/1, పిటిఐఎన్ నెం. 1140407248 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: ప్లాట్ నెం. 290, పడమర: 20'-0 వెడల్పు రోడ్డు, ఉత్తరం: ప్లాట్ నెం. 292, దక్షిణం: 40'-0" వెడల్పు రోడ్డు. | |
| 1. శ్రీ వాసవి క్లీనిక్ అండ్ మెడికల్ స్టోర్స్, 2. బొడ్డుల రాజమౌళి, 3. బొడ్డుల మంజుల, రుణ ఖాతా నెంలు. USFBWARLOAN000005010577 స్వాధీనత రకము: లాంఛనప్రాయ స్వాధీనత, తేది: 10.10.2025 | 10.07.2025, తేది: 08.07.2025 నాటికి రూ. 40,40,271.70 (రూపాయలు నలభై లక్షల నలభై వేల రెండు వందల డెబ్బై ఒక్కటి మరియు పైసలు డెబ్బై మాత్రమే) + వర్తించు వడ్డీ మరియు ఇతర చార్జీలు అదనము. |
| తనఖాపెట్టిన ఆస్తులు/సెక్యూర్డ్ ఆస్తి(లు) వివరణ: కరీంనగర్, కరీంనగర్ జిల్లా, కొత్తపల్లి మున్సిపాలిటీ, కొత్తపల్లి మం॥, కొత్తపల్లి హావేలి గ్రా॥, గంగాధర, రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా, రిజిస్ట్రేషన్ జిల్లా కరీంనగర్, సర్వే నెం. 835లో మొత్తం ఏరియా 149.50 చ॥గ॥లు లేదా 125.58 చ॥మీ॥ల విస్తీర్ణములో ప్లింత్ ఏరియా 306.37 చ॥అ॥ల ఆర్‌సిసి రూఫ్ ఇంటి ఖాళీ స్థలం జిపి ఇంటి నెం. 9-88 పాతది, కొత్త ఇంటినెం. 16-61 భాగము, మున్సిపల్ నెం. 9-88/1 గల స్థిరాస్తి యావదాస్తి. సరిహద్దులు తనఖా దాక్యుమెంట్ ప్రకారం: తూర్పు: ఇంటి నెం. 9-88-పాత మిగిలిన భూమి, అమ్మకందారు కొత్త నెం. 16-61, పడమర: బి వీరయ్య ప్లాటు, ఉత్తరం: 15 అడుగుల వెడల్పు రోడ్డు, దక్షిణం: పి లక్ష్మి రాజం ఇల్లు. | |
| 1. స్వామి కిరాణా జనరల్ స్టోర్ అండ్ గిరీష్ టిఫిన్ సెంటర్ ప్రాతినిధ్య వహించువారు బుద్దుల రేణుక, 2. బుద్దుల రేణుక, 3. బుద్దుల స్వామి, రుణ ఖాతా నెంలు. USFBHYDMSME000005686, స్వాధీనత రకము: లాంఛనప్రాయ స్వాధీనత, తేది: 10.10.2025 | 10.07.2025, తేది: 08.07.2025 నాటికి రూ. 26,68,867.08 (రూపాయలు ఇరవై ఆరు లక్షల అరవై ఎనిమిది వేల ఎనిమిది వందల అరవై ఏడు మరియు పైసలు ఎనిమిది మాత్రమే) + వర్తించు వడ్డీ మరియు ఇతర చార్జీలు అదనము. |
| తనఖాపెట్టిన ఆస్తులు/సెక్యూర్డ్ ఆస్తి(లు) వివరణ: రంగారెడ్డి జిల్లా, అబ్దుల్లాపూర్‌మెట్ రెవెన్యూ మం॥, గువలేటి చిన్నరావిరాల గ్రా॥ మరియు గ్రామపంచాయతీ వద్ద గ్రామకంతంలోని 360.0 చ॥గ॥లు లేదా 300.96 చ॥మీ॥ల విస్తీర్ణములో 320.0 చ॥అ॥ల ఎసిసి ప్లింత్ ఏరియా కలిగి ఇంటి నెం. 3-96/2 గల స్థిరాస్తి యావదాస్తి. సరిహద్దులు (తనఖా/సేల్ దాక్యుమెంట్ ప్రకారం): తూర్పు: పొరుగువారి భూమి, పడమర: రోడ్డు, ఉత్తరం: రోడ్డు, దక్షిణం: విజయ ఆనంద్ టెక్స్‌టైల్స్. | |
| 1. త్రినేత్ర డిజైనర్స్, 2. మంగలి అరుంధతి, 3. మంగలి శివ కుమార్, రుణ ఖాతా నెంలు. USFBHYDLOAN000005011902 స్వాధీనత రకము: లాంఛనప్రాయ స్వాధీనత, తేది: 10.10.2025 | 10.07.2025, తేది: 08.07.2025 నాటికి రూ. 50,87,451.65 (రూపాయలు యాభై లక్షల ఎనభై ఏడు వేల నాలుగు వందల యాభై ఒక్కటి మరియు పైసలు అరవై ఐదు మాత్రమే) + వర్తించు వడ్డీ మరియు ఇతర చార్జీలు అదనము. |
| తనఖాపెట్టిన ఆస్తులు/సెక్యూర్డ్ ఆస్తి(లు) వివరణ: తెలంగాణ రాష్ట్రం, రంగారెడ్డి జిల్లా, శంకర్‌పల్లి మం॥ మరియు మున్సిపాలిటీ, శంకర్‌పల్లి గ్రా॥ వద్ద సర్వే నెం. 141లో 213.33 చ॥గ॥ల విస్తీర్ణము, గ్రౌండ్ ఫ్లోర్ బిల్టప్ ఏరియా 1170 చ॥అ॥లు & మొదటి అంతస్తు బిల్టప్ ఏరియా 750 చ॥అ॥లు మొత్తం బిల్టప్ ఏరియా 1920 చ॥అ॥లు గల ఇంటి నెం. 9-88 స్థిరాస్తి యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: 9 అడుగుల వెడల్పు రోడ్డు, పడమర: 9 అడుగుల వెడల్పు రోడ్డు, ఉత్తరం: ఖాజా మియ ఇల్లు, దక్షిణం: రుఖియ ఖాటున్ ఇల్లు. | |
| 1. యెంగల్ ఫామ్ ఫ్రెష్ చికెన్ మార్ట్, 2. బురుగు శ్రీకాంత్, 3. బురుగు సౌందర్య, రుణ ఖాతా నెంలు. USFBWARLOAN000005009996 , స్వాధీనత రకము: లాంఛనప్రాయ స్వాధీనత, తేది: 13.10.2025 | 09.07.2025, తేది: 08.07.2025 నాటికి రూ. 11,39,136.44 (రూపాయలు పదకొండు లక్షల ముప్పై తొమ్మిది వేల నూట ముప్పై ఆరు మరియు పైసలు నలభై నాలుగు మాత్రమే) + వర్తించు వడ్డీ మరియు ఇతర చార్జీలు అదనము. |
| తనఖాపెట్టిన ఆస్తులు/సెక్యూర్డ్ ఆస్తి(లు) వివరణ: కరీంనగర్ (టి.ఎస్), రిజిస్ట్రేషన్ జిల్లా మరియు జెడ్.పి.పి., రిజిస్ట్రేషన్ జిల్లా వేములవాడ, యెంగల్ జి.పి పరిధిలో రాజన్న సిరిసిల్ల జిల్లా, చసుర్తి మం॥, యెంగల్ గ్రా॥ లోకాలిటీ వద్ద మొత్తంఏరియా 296.27 చ॥గ॥లు దానికి సమానమైన 247.71 చ॥మీ॥ల విస్తీర్ణములో టైల్డ్ రూఫ్ ప్లింత్ ఏరియా 760.00 చ॥అ॥ల గల టైల్డ్ రూఫ్ ఇంటి ఖాళీ స్థలంతో పాటు గ్రామపంచాయతీ అలాటెడ్ ఇంటినెం. 1-28 గల స్థిరాస్తి యావదాస్తి. సరిహద్దులు (గిఫ్ట్ సెటిల్‌మెంట్ డీడ్ ప్రకారం): తూర్పు: బురుగు దేవయ్య ఖాళీ స్థలం, ఇల్లు, పడమర: గడ్డం పర్సరాములు ఖాళీ స్థలంతోపాటు ఇల్లు, ఉత్తరం: 20'-0" వెడల్పు రోడ్డు, దక్షిణం: రేగుల లచ్చయ్య ఖాళీ స్థలం, ఇల్లు. | |
| 1. బాలాజీ డైరీ ఫామ్ ప్రతినిధ్యం వహించువారు నిమ్మకాయల ప్రభాకర్, 2. నిమ్మకాయల ప్రభాకర్, 3. నిమ్మకాయల ప్రవీణ్ కుమార్, 4. నిమ్మకాయల శ్రీను. రుణ ఖాతా నెంలు. USFBHYDLOAN000005003540 & USFBHYDLOAN000005011478, స్వాధీనత రకము: లాంఛనప్రాయ స్వాధీనత, తేది: 10.10.2025 | 09.07.2025, తేది: 08.07.2025 నాటికి రూ. 24,39,628.37 (రూపాయలు ఇరవై నాలుగు లక్షల ముప్పై తొమ్మిది వేల ఆరు వందల ఇరవై ఎనిమిది మరియు పైసలు ముప్పై ఏడు మాత్రమే) + వర్తించు వడ్డీ మరియు ఇతర చార్జీలు అదనము. |
| తనఖాపెట్టిన ఆస్తులు/సెక్యూర్డ్ ఆస్తి(లు) వివరణ: తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్ జిల్లా, మేడ్చల్ మల్కాజ్‌గిరి, కీసర మం॥, కీసర గ్రా॥ మరియు గ్రామపంచాయతీ వద్ద 406.0 చ॥గ॥లు లేదా 339.41 చ॥మీ॥ల విస్తీర్ణములో ప్లింత్ ఏరియా 1000 చ॥అ॥ల ఎసిసి గ్రామకంతంలోని ఖాళీ ప్లాట్ ఇంటి నెం. 3-28 యావదాస్తి. సరిహద్దులు (తనఖా/సేల్ దాక్యుమెంట్ ప్రకారం): ఉత్తరం: 15' వెడల్పు రోడ్డు, దక్షిణం: వి. కేశమ్మ ఇల్లు, తూర్పు: ఇ. పెంటయ్య ఇల్లు, పడమర: ఖాళీ స్థలం. | |

తేది: 17.10.2025, ప్రదేశం: తెలంగాణ, సం/- అధీకృత అధికారి, యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

# కొనుగోలు కేంద్రాల ఇన్‌చార్జీలకు అవగాహన కల్పించాలి

**జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశం**



వనపర్తి ప్రతినిధి, అక్టోబర్ 16 (నినాదం) : ఖరీఫ్ 2025-26 సీజన్ ఎఫ్ ఏ క్యూ నిబంధనల ప్రకారం ఉన్న నాణ్యమైన వరి ధాన్యాన్ని సేకరించే విధంగా కొనుగోలు కేంద్రాల ఇన్చార్జిలకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా పౌరసరఫరాల శాఖ, సంస్థ ఆధ్వర్యంలో ఖరీఫ్ 2025-26 సీజన్ కొనుగోళ్లకు సంబంధించిన సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ తో పాటు డిసిసిబి ప్రెసిడెంట్ మామిళ్లపల్లి విష్ణువర్ధన్ రెడ్డి, అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్ పాల్గొన్నారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ధాన్యం కొనుగోళ్లకు సంబంధించిన ఎఫ్ ఏ క్యూ ప్రమాణాల ప్రకారం ఉన్న నాణ్యమైన ధాన్యాన్ని గుర్తించడంపై ఎపిఎం లకు, ఏఈఓ లకు అవగాహన కల్పించాలి. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వరి కొనుగోలు కేంద్రాల వద్ద వ్యవసాయ అధికారులు, ఏఈఓలు ఎఫ్ ఏ క్యూ ప్రమాణాలు కలిగిన నాణ్యమైన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో సేకరించే విధంగా నిర్వాహకులకు శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు. తప్పనిసరిగా నిర్దేశించిన వాహనాలు వరి ధాన్యం తరలింపుకు ఉపయోగించాలని తెలియజేశారు.

సమస్యలు తెలియజేస్తే పరిష్కార మార్గం చూపించడానికి కృషి చేస్తామని చెప్పారు. డిసిసిబి చైర్మన్ మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఈ సీజన్లో వరి ధాన్యం కొనుగోళ్ల విషయంలో గతంలో జరిగిన తప్పులు పునరావృతం కాకుండా చూసుకోవాలని తెలిపారు. ప్రతి కొనుగోలు కేంద్రానికి టార్పాలిన్ కవర్లు, గన్నీ బ్యాగులు, క్లీనర్లు సరిపడా అందుబాటులో ఉంచే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఎట్టి పరిస్థితుల్లోను రైతులకు నష్టం వాటిల్లకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు కోరారు. సమావేశంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి, డీఎం జగన్, డీ ఆర్ డి ఓ ఉమాదేవి, డీసీఓ రాణి, డీటీఓ మానస, డీఎంఓ స్వరణ్ సింగ్, వనపర్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, కొత్తకోట మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రశాంత్, ప్యాక్స్ సీఈఓలు, ఎంపీఓలు, ఏఈఓలు, ఐకెపి ఏపిఎం లు తదితరులు పాల్గొన్నారు.

# కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాలలో మెరుగైన విద్యను అందించాలి

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**



నల్లగొండ ప్రతినిధి, అక్టోబర్16 (నినాదం) : కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాల ద్వారా ఇంకా మెరుగైన విద్యను అందించేందుకు బాధ్యత కేజీబీవీ ల ప్రత్యేక అధికారులపై ఉందని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. గురువారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో కేజీబీవీ లపై మండల ప్రత్యేక అధికారులు, కేజీబీవీల ప్రత్యేక అధికారులతో సమీక్షించారు. కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాలలో అదనపు తరగతి గదులు, కాంపౌండ్ వాల్స్, టాయిలెట్లు, సంపుల నిర్మాణం తదితర పనులపై ఇదివరకే మండల ప్రత్యేక అధికారుల ద్వారా నిర్వహించిన సర్వే ప్రకారం పనులు మంజూరుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. కేజీబీవీ లలో అవసరమైన పనులు, మరమ్మతులు చేపట్టడం జరుగుతుందని, అయితే విద్య విషయంలో ఎట్టి పరిస్థితుల్లో రాజీ పడకూడదని, కేజీ బి వి ల ద్వారా మెరుగైన ఫలితాలు సాధించేందుకు ప్రత్యేక అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. అలాగే కేజీబీవీ అందిస్తున్న భోజనం నాణ్యతగా ఉండాలని అన్నారు. విద్య, వసతులు, భోజనం అంశాలను ఎస్ ఓ లు సవాల్ గా తీసుకోవాలని, అదనపు తరగతి గదుల ప్రారంభం సందర్భంగా ... ఎస్ ఓ లను ఆదేశించారు. జిల్లాలో 27 కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాలలో సుమారు 1335 లక్షలతో కాంపౌండ్ వాల్స్ ,టాయిలెట్లు ,సంపులు, అదనపు తరగతి గదులు తదితర నిర్మాణాలు చేపట్టేందుకు గుర్తించడం జరిగిందని, వీటన్నిటికి త్వరలోనే అంచనాలు రూపొందించి పంపించనున్నట్లు ప్రభుత్వానికి ప్రతిపాదించడం జరుగుతుందని తెలిపారు. అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, జె. శ్రీనివాస్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బాల ప్రసాద్, డీఈఓ బిక్షపతి, మండల ప్రత్యేక అధికారులు, తదితరులు, ఈ సమావేశానికి హాజరయ్యారు.

# మహిళలకు వచ్చే వ్యాధుల గురించి అవగాహన కల్పించాలి

**మహిళా ఆరోగ్య కేంద్రాలను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్, అదనపు రాష్ట్ర డైరెక్టర్**



ఖమ్మం, అక్టోబర్ 16(నినాదం): మహిళలకు వచ్చే వ్యాధుల పట్ల వారికి పూర్తిగా అర్థమయ్యే విధంగా వైద్యులు అవగాహన కల్పించాలని అన్నారు. గురువారం ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ ను అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, అదనపు రాష్ట్ర డైరెక్టర్ డా. శకుంతల, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. బి. కళావతి బాయి కలిసి ఆరోగ్య మహిళా కార్యక్రమం వేదురలపై సందర్శించి మహిళలకు అందుతున్న వైద్య సేవలు, వైద్య పరీక్షలు, వైద్య చికిత్సలు పర్యవేక్షణ చేశారు. ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని రాష్ట్ర అదనపు డైరెక్టర్ డా. శకుంతల సందర్శించారు. ఆరోగ్య మహిళా కార్యక్రమం కింద జరుగుతున్న స్క్రీనింగ్ కార్యకలాపాలను డా. శకుంతల తో పాటు జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారిణి డా. బి. కళావతి బాయి, ప్రోగ్రాం ఆఫీసర్ డా. రామారావు సమీక్షించారు. ఆరోగ్య మహిళా కార్యక్రమం అమలు, మహిళలకు అందజేస్తున్న స్క్రీనింగ్ మరియు నిర్వాహణ సేవల విధానాన్ని వివరంగా సమీక్షించారు. వైద్య సిబ్బంది సేవల వివరాలు, సిబ్బంది నైపుణ్యాలు, సేవల నాణ్యత, కార్యక్రమం అమలులో పాటించాల్సిన మార్గదర్శకాలపై సూచనలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఈ కార్యక్రమం ద్వారా మహిళల ఆరోగ్య రక్షణ వ్యాధుల ప్రాథమిక నిర్ధారణ చేసి మరియు సమస్యలతో వారికి సాగాలని డా. శకుంతల తెలిపారు. జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) డా. శ్రీజ, ఐ.ఏ.ఎస్. ఆరోగ్య మహిళా ఆరోగ్య శిబిరాన్ని సందర్శించింది, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుండి ఆరోగ్య మహిళా క్లినిక్‌లకు రిఫర్ చేయబడిన రోగులకు సక్రమమైన నిర్ధారణ సేవలు అందించేందుకు ప్రతి మంగళవారం మరియు గురువారం రోజుల్లో రేడియాలజిస్ట్ సేవలను ఏర్పాటు చేశారు. ఆరోగ్య మహిళా కార్యక్రమంలో భాగంగా స్త్రీలకు అనేక వ్యాధులకు పరీక్షలు, చికిత్సలు పొందే విధంగా అవగాహన కల్పించాలని, రోగుల సమస్యలకు తక్షణ పరిష్కారం, అనుమానాలు తీర్చి వారికి ఆరోగ్య పరిస్థితిపై కావాల్సిన సేవలు అందించాలన్నారు. డా. శ్రీజ, తెలిపారు. వారితో పాటు జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా. బి. కళావతి బాయి పాల్గొన్నారు.

# గొప్ప చరిత్ర కలిగిన కళాశాల కేఆర్ఆర్

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**



కోదాడ, అక్టోబర్ 16(నినాదం): గొప్ప చరిత్ర కలిగిన కళాశాల కే ఆర్ ఆర్ ప్రభుత్వ కళాశాల అని, ప్రతి సంవత్సరం ఇంటర్ లో మంచి ఫలితాలు సాధిస్తున్నారని ఈ సంవత్సరం కూడా అలాగే కొనసాగించి మంచి ఫలితాలు సాధించేందుకు విద్యార్థులు, అధ్యాపకులు కష్టపడాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ...అన్నారు. గురువారం కోదాడ పట్టణం లోని బాలుర జూనియర్ కళాశాలలో కే ఆర్ ఆర్ జూనియర్ కళాశాల, జడ్పీ హెచ్ ఎస్, ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ లను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. జీవితంలో పెద్ద లక్ష్యాలు ఎంచుకొని వాటిని సాధించేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఇంటర్ విద్యార్థులకు కెరియర్ గైడెన్స్ పై మోటివేషన్ చేశారు. జీవితంలో ముఖ్యమైన అంశాలకు సంబంధించి జీవితంలో సాధించిన పెద్దల సలహాలు తీసుకొని 5 సంవత్సరాల తర్వాత భవిష్యత్తులో ఎలా స్థిరపడతానో చెప్పాలని ఇంటర్మీడియట్ విద్యార్థులను అడిగారు. కార్యాచరణ మొదలు పెట్టాలని అలాగే ప్రతి ఒక్కరికి వేరువేరు లైఫ్ స్టైల్ ఉంటుందని దానికి తగ్గట్టుగా జాబ్స్ ఎంచుకోవాలని చెప్పారు. విద్యార్థుల సామర్థ్యాలు బట్టి భవిష్యత్తు ఉంటుంది కావున ఉద్యోగానికి నాలెడ్జ్, స్కిల్స్, ప్రవర్తన పెంపొందించుకోవాలని సూచించారు. సిబ్బంది హాజరు వివరాలు పరిశీలించి సమయపాలన పాటించాలని అన్నారు. టాయిలెట్స్ కావాలని అధ్యాపకులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా పనులు ప్రారంభించాలని డి ఈ రమేష్ ని ఆదేశించారు.తదుపరి జడ్పీ హెచ్ ఎస్ ని సందర్శించి పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడారు. వార్షిక పరీక్షలకు సన్నద్ధం కావాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులతో ముచ్చటించారు. వారి పేర్లు అడిగి తెలుసుకున్నారు. పిల్లలు మంచిగా పాటలు పాడటంతో కలెక్టర్ సంతోషం వ్యక్తం చేశారు. మధ్యాహ్న భోజనం కొరకు తయారు చేసిన అన్నం, కూరలను పరిశీలించి మెను ప్రకారం నాణ్యత పాటిస్తూ రుచి కరంగా వంటలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ సూర్యనారాయణ, తహసీల్దార్ వాజిద్ అలీ, మున్సిపల్ కమిషనర్ రమాదేవి, అధ్యాపకులు పిచ్చిరెడ్డి, ఎం ఈ ఓ సలీం షరీఫ్,ప్రధాన ఉపాధ్యాయులు ఇందిరా,వెంకటేశ్వర్లు,ఉపాధ్యాయులు , ఆర్ ఐ రాజేష్ అధికారులు సిబ్బంది తదితరులు కలెక్టర్ వెంట హాజరయ్యారు.

# రాజ్యాంగాన్ని కాపాడేందుకు రాహుల్ జోడో యాత్ర





## ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకు జోడు ఓటు యాత్ర
### ఏఐసిసి పరిశీలకులు జాన్సన్ అబ్రహం

**మణుగూరు, అక్టోబరు 16 (నినాదం):** భారత రాజ్యాంగాన్ని కాపాడేందుకు బిజెపి చేస్తున్న అరాచకాన్ని అరికట్టేందుకే రాహుల్‌గాంధీ జోడోయాత్ర నిర్వహించడం జరిగిందని, అలాగే రాజ్యాంగాన్ని పరిరక్షించేందుకు న్యాయ యాత్ర అలాగే ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకు ఓటు జోడోయాత్రను నిర్వహించిన ఘనత ఎసిసి అధ్యక్షుడు రాహుల్ గాంధీకి దక్కిందని ఏఐసిసి పరిశీలకుడు జాన్సన్ అబ్రహం స్పష్టం చేశారు. గురువారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు పట్టణంలో సింగరేణి ఇల్లెందుక్లబ్‌లోజరిగిన సమావేశంలో పాల్గొన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసిసి అధ్యక్షుడు ఎంపిక కోసం నిర్వహించిన పార్టీ కార్యకర్తలు ప్రజాభి సేకరణలో పాల్గొని ఆయన ప్రసంగించారు. అహ్మదాబాద్‌లో జరిగిన మొట్టమొదటి సంఘటన్ సీజన్ అభయాన్ ప్రోగ్రాంను ఈసమా వేశంలో కాంగ్రెస్ పార్టీపెద్దలు పాల్గొని కార్యక్రమానికి రూపకల్పన చేయడం జరిగిందన్నారు. ముఖ్య ఉద్దేశం ఏమిటంటే ఢిల్లీ నుంచి గల్లీ దాకా ఏ నాయకుడిని ఎంపిక చేయాలన్నా ప్రజాస్వామ్య పద్ధతిలో పార్టీ కార్యకర్తల అభిప్రాయాలను సేకరించి వాళ్ళ అభిప్రాయం మేరకే ఎంపిక చేయటం జరుగుతుందని దీని ఉద్దేశమని పేర్కొన్నారు.జిల్లా డిసిసి అధ్యక్షులు ఎంపికలో ఎన్నడూ లేని విధంగా కొత్త విధానాన్ని ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున కర్గే,ఏఐసిసి అధ్యక్షులు రాహుల్ గాంధీ సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని రూపొందించడం జరిగిందని అని పేర్కొన్నారు. ముఖ్యంగా ఎన్నుకునే అభ్యర్థిని ఆయన పార్టీలో గుణగణాలను పార్టీలో ఆయన క్రమశిక్షణ అంకితభావం ప్రజాభి సేకరణ వాక్కు చాతుర్యం తదితర గుణాల ఉన్న నేతలను ఎంపిక చేసుకునే విధంగా ఈ కార్యక్రమం ఉద్దేశం అని పేర్కొన్నారు. పార్టీ ఎంపిక సమయంలో ఎటువంటి విభేదాలు గొడవలు వర్గాలు లేకుండా క్రమశిక్షణతో అందరూ ఏకతాటిపైకి వచ్చి నాయకుడిని ఎంపిక చేసే విధానాన్ని సంఘటన సీజన్ అభయాన్ అంటారని అని పేర్కొన్నారు. దీని ద్వారా ఎస్ టి ఎస్ సి మైనార్టీ వెనుకబడిన తరగతుల వారికి న్యాయం జరిగే విధంగా ఈ ప్రోగ్రాం ని రూపకల్పన చేయడం జరిగిందన్నారు. ఈ ప్రక్రియలో పార్టీలో ఐదు సంవత్సరాలు పైబడిగా ఉన్న నాయకులనే డీసీసీ ఎంపీగా రేసులో పోటీ చేయాల్సి ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ఎంపిక విధానంలో పార్టీ కార్యకర్తలు అభిమానులు అభిప్రాయాలను తప్పనిసరిగా పరిగణలోకి తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపాలన దేశంలో అన్ని రాష్ట్రాల కంటే సంఘటన సీజన్ అభయాన్ పద్ధతిలో పరిపాలన కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సంక్షేమ పథకాలను పేద బడుగు వర్గాలకు అందించే సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే విధంగా ప్రతి కార్యకర్త ప్రతి నాయకుడు క్రమశిక్షణతో పని చేయాలని దానికోసమే రాహుల్ గాంధీ కలలు కంటున్నారని ఆయన స్పష్టం చేశారు.

వర్గాలు విభేదాలు లేకుండా ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో మెలగాలని ఆయన స్పష్టం చేశా రు. అనంతరం కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎంపిక కోసం పోటీపడుతున్న కార్యకర్తల నుంచి దరఖాస్తు ఫారాలను ఆయన స్వీకరించారు. పోటీ చేసేఅభ్యర్థుల అభిప్రాయాలను గుణగణాలను పార్టీకి అందించిన సేవలను స్థానిక నాయకులను అడిగి తెలుసుకున్నారు. ఈ ఎంపిక కేవలము అభిప్రాయ సేకరణ మాత్రమేనని ఈ మొత్తం ప్రక్రియను ఢిల్లీలో ఏఐసీసీ కార్యాలయంలో మల్లికార్జున కర్గేకిసమర్పిస్తానని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, జిల్లా డిసిసి అధ్యక్షులు పోడియం వీరయ్య, టీపీసీసీ పరిశీలకులు ఈడుపుగంటి సుబ్బారావు, సంజీవ్ ముదిరాజ్ సాగరిక నాగిరెడ్డి మోత్కూరి ధర్మారావు సీతారాములు వల్లపు దుర్గాప్రసాద్ పసుపులేటి వీరబాబు తోట దేవి ప్రసన్న కుమారి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పాల్గొన్నారు.

---

సిసిఐ కొనుగోలు కేంద్రం

# వెంటనే ఏర్పాటు చేయాలి



**మధిర, సెప్టెంబర్ 16 (నినాదం):**పత్తి సీజన్ ప్రారంభమైనా ప్రభుత్వం పత్తి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయడదని రైతులు ఆవేదన చెందుతున్నారు పోనీ మధిర నుండి ఖమ్మం మార్కెట్‌కి పత్తిని తీసుకెళ్లాలంటే వ్యయ ప్రయాసలతో కూడిన ఇబ్బంది దులతో కూడు కున్న పని అని మధిర పరిసర ప్రాంత రైతులు ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికే అకాల వర్షాలతో చాలా నష్టపోయామని పండించిన ఆ కాస్త పత్తిని మధిర మార్కెట్ కి తీసుకొచ్చామంటే సీసీఐ కొనుగోలు కేంద్రం లేదని బాధపడుతున్నారు. మా ఇబ్బంది ఇంత అంతా కాదని మా బాధలను అర్థం చేసుకొని మధిర మార్కెట్ యార్డులో ప్రభుత్వం అధికారులతో సీసీఐ కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని మధిర పరిసర ప్రాంత రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## డాక్టర్ మొరిశెట్టి హరికి పితృవియోగం
### తండ్రి నేత్రాలు అగర్వాల్ ఐ ఆస్పత్రికి అందజేత



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, అక్టోబర్16 (నినాదం):** ప్రముఖ పిల్లల వైద్యనిపుణులు డాక్టర్ మొరిశెట్టి హరి తండ్రి రాంపండు మృతిచెందారు. వారి నేత్రాలను అగర్వాల్ ఐ హాస్పిటల్ వారికి లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం అధ్యక్షులు లగడపాటి రమేష్‌చంద్ ఆధ్వర్యంలో అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం అధ్యక్షులు లగడపాటి రమేష్ చంద్ మాట్లాడుతూ.. ఈ ప్రాంతంలో పిల్లల వైద్య నిపుణులుగా అనేక మందికి గత 30 సంవత్సరాల నుంచి విశ్వసనీయ సేవలు అందించిన డాక్టర్ మొరిశెట్టి హరి వారి తండ్రి రాంపండు నేత్రాలను దానం చేయడం ద్వారా వారి మానవత్వాన్ని చాటుకున్నందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ప్రతి ఒక్కరు డాక్టర్ మొరిశెట్టి హరి ఆదర్శ భావాలను పాటించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం సభ్యులు మొరిశెట్టి మోహన్ రావు, కోశాధికారి శ్రీశైలం జయ కుమార్, సీనియర్ లయన్ మెంబర్, శ్రీనివాస పద్మావతి వస్త్రాలయం అధినేత లయన్ మొరిశెట్టి భవాని ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# కూనంనేని సమక్షంలో 60 కుటుంబాలు సిపిఐలో చేరిక

సింగభూపాలెం గ్రామీణులకు సిపిఐ అండగా ఉంటుంది
పోరాటాలు, ఉద్యమాల ఫలితమే సిపిఐకి జనాదరణ
గ్రామాల అభివృద్ధి, మౌలికవసతుల కల్పనపై దృష్టి సారించాం
కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, అక్టోబర్16(నినాదం):** సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివ రావు సమక్షంలో సుజాతనగర్ మండలం, సింగభూపాలెం గ్రామానికి చెందిన 60 కుటుంబాల వారు గురువారం సిపిఐలో చేరారు. నల్లవెల్లి ఏసురత్నం, ధీట్ల ఇమ్మానియేలు, గోరంట్ల వేణు, తంబళ్ళ సన్నీ, కల్లో డేవిడ్ రాజు, మైపా రాజు, దారా దేవదానం, శెట్టి అరుణ భీమాల వసంత, పురేటి సామేలు తదితరుల నాయకత్వంలో సిపిఐలో చేరారు. వీరికి ఎర్ర కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ పోరాటాలు, ఉద్యమాల ఫలితంగా వందేళ్లుగా ప్రజలు సిపిఐని ఆదరిస్తున్నారని అన్నారు. ఎమ్మెల్యేగా గడిచిన ఇరవై నెలల కాలంలో గ్రామాల అభివృద్ధిపై ద్రుష్టి సారించి ప్రాధాన్యతా క్రమంలో నిధులు మంజూరు చేయించి పనులు చేపడుతున్నామన్నారు. గ్రామీణ రహదారులు, విద్యుత్ సౌకర్యం, ఇతర మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయంగా అనునిత్యం శ్రమిస్తున్నాని స్పష్టం చేశారు. కొత్తగూడెం నియోజకవర్గంలో సిపిఐకి ఎదురులేదని, ప్రజలకు ఏ కష్టం వచ్చినా అండగా నిలబడేందుకు పార్టీ శ్రేణులు సిద్ధంగా, అందుబాటులో ఉంటారన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐకి ఘన విజయాన్ని అందించడం ద్వారా సమస్యల పరిష్కారానికి బాటలు వేయాలన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు భూక్యా దస్రు, కంచర్ల జమలయ్య, మండల కార్యదర్శి కొమారి హన్మంతరావు, నాయకులు జక్కుల రాములు, పొదిల శ్రీనివాస్, ఎండి యూసుఫ్, మూడ్ గణేష్, మురళి తదితరులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బ్రహ్మయ్య



**పాలేరు అక్టోబర్.16( నినాదం):** నేలకొండపల్లి మండలం ముజ్జుగూడెం గ్రామానికి చెందిన బొడ్డు త్రివేణి వివాహం గాజుల రవితేజ తో ఖమ్మం జిల్లా రఘునాథపాలెం లోని గణేష్ గార్డెన్ లో జరిగింది.ఆ వివాహానికి నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు వున్నం బ్రహ్మయ్య హాజరై నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో నేలకొండపల్లి, పైనంపల్లి సహకార సంఘం చైర్మన్ ను కోటి సైదారెడ్డి, నాగుబండి శ్రీనివాసరావు, బిఆర్ఎస్ నాయకులు శాఖమూరి రమేష్,తన్నీరు రవి తదితరులు పాల్గొన్నారు.

---

# స్లాట్ బుకింగ్ పద్ధతుల్లో పత్తి కొనుగోళ్లు
### కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

రైతులు కపాస్ కిసాన్ యాప్‌ను డౌన్ లోడ్ చేసుకోవాలి
పత్తి కొనుగోళ్లపై పత్రికా ప్రకటన విడుదల చేసిన కలెక్టర్



**ఖమ్మం ప్రతినిధి, అక్టోబర్ 16 (నినాదం):** పత్తి రైతులకు దళారుల సమస్యలు లేకుండా ఇక నుంచి నేరుగా స్లాట్ బుకింగ్ పద్ధతిలో పత్తి పంటను విక్రయించే అవకాశం ప్రభుత్వం కల్పించిందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.కేంద్ర ప్రభుత్వం కపాస్ కిసాన్ యాప్ ను ప్రవేశ పెట్టిందని, ఈ యాప్ ను రైతులు స్మార్ట్ ఫోన్ లో డౌన్ లోడ్ చేసుకోవాలని సూచించారు. ఈ యాప్ ద్వారా సమీపంలోని ఏ జిన్నింగ్ మిల్లులో పత్తి విక్రయించాలనుకుంటే ఆ రోజు స్లాట్ బుకింగ్ చేసుకోవచ్చుని, ఈ యాప్ వల్ల రైతులకు మేలు జరుగుతుందని అన్నారు.కపాస్ కిసాన్ యాప్‌ను గూగుల్ ప్లే స్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవాలని అన్నారు.ఆధార్ సంఖ్యను జత పరిచిన మొబైల్ నెంబర్‌ను నమోదు చేసి స్లాట్‌బుకింగ్ చేసుకోవచ్చుని అన్నారు. పత్తి నాణ్యత ప్రమాణాలు ఉంటే (8నుండి 12శాతం తేమ) ఉంటే స్లాట్ బుకింగ్ రోజుకు కొనుగోలు కేంద్రానికి తీసుకుని వెళ్లాలని, 12 శాతం మించి తేమ ఉంటే సిసిఐ వారు కొనుగోలు చేయరని అన్నారు.8 శాతం తేమ శాతం ఉంటే రూ. 8110, 12 శాతం ఉంటే రూ. 7786 మధ్యన ధర లభిస్తుందని, స్లాట్ బుక్ చేసుకున్న రోజు వెళ్లలేని పక్షంలో అట్టి స్లాట్ ను 24 గంటల ముందు రద్దు చేసుకోవాలని, ఒక రైతు మూడుసార్లు వరకు మాత్రమే స్లాట్ రద్దు చేసుకునే అవకాశం ఉంటుందని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఆలయ నిర్మాణానికి స్థలం అప్పగింతకు చర్యలు..
### జిల్లాలో తిరుమల వేంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణ స్థలంపై సమీక్షించిన కలెక్టర్




**ఖమ్మం ప్రతినిధి, అక్టోబర్ 16(నినాదం):** జిల్లాలో తిరుమల వెంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణానికి స్థల అప్పగింత చర్యలు వెంటనే చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. గురువారం కలెక్టరేట్ లోని కలెక్టర్‌ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్, తెలంగాణ దేవాదాయ శాఖ స్థపతి ఎన్. వాల్మీనాయగం, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డిలతో కలిసి సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ, ఖమ్మం అర్బన్ మండ లంలోని అల్లీపురం వద్ద 20 ఎకరాల స్థలం గుర్తించి, తిరుమల వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి కేటాయించినట్లు తెలిపారు. ఆలయ నిర్మాణం, విడిది, అన్ని వసతులకు అనువుగా స్థలసేకరణ చేశామన్నారు. వేద పాఠశాల, కళ్యాణ మండపం, కళాక్షేత్రం, భజన మండపం తదితర అన్ని సౌకర్యాల కల్పనకు ఆగమ శాస్త్ర ప్రకారం చర్యలు తీసుకోవాలని అన్నారు. రాష్ట్రపతి, ప్రధాన మంత్రి, ముఖ్యమంత్రి ప్రముఖుల సందర్శనకు విడిది, హెలీప్యాడ్ సౌకర్యాల కల్పనకు ప్రణాళిక చేయాలన్నారు.తిరుమల వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణంతో జిల్లా ఆధ్యాత్మిక శోభతో పాటు పర్యాటకంగా, ఉపాధి పరంగా అభివృద్ధి చెందుతుందని కలె క్టర్ తెలిపారు. సమీక్షలో ఖమ్మం ఆర్డీవో నర్సింహా రావు, దేవాదాయ శాఖ సహాయ కమీషనర్ ఎం. వీరస్వామి, డిఇ రమేష్ బాబు, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ సైదులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలి

### బీసీ బంద్‌కు తెలంగాణ జన సమితి మద్దతు
అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్‌కు వినతి



**నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 16 (నినాదం):**స్థానిక సంస్థల ఎన్నికల్లో, విద్యా రంగంలో, ఉద్యోగాల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్ కల్పించాలని తెలంగాణ జన సమితి ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. నగర అధ్యక్షుడు దువ్వ వెంకట్ మాట్లాడుతూ తెలంగాణ శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదిం చిన బిల్లును కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో చేర్చాలని అన్నారు. వెనుకబడిన వర్గాలకు (బీసీలు) రాజకీయ, విద్య, ఉద్యోగ రంగాలలో రిజర్వేషన్లను పెంచాలని సంవత్సరాలుగా జరుగుతున్న ఉద్యమాలను రాష్ట్ర ప్రభుత్వం సమగ్రంగా పరిగణనలోకి తీసుకోవాలన్నారు. సమగ్ర కుల గణన అనంతరం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర శాసనసభలో ప్రవేశపెట్టిన బిల్లును అన్ని రాజకీయ పక్షాలు ఏకగ్రీవంగా ఆమోదించాయని ఆ తర్వాత రాష్ట్ర ప్రభుత్వం ఈబిల్లును కేంద్ర ప్రభుత్వానికిపంపిం చిందనీ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు ఆ బిల్లును రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో చేర్చిపార్లమెం టులో చట్టం చేయటంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందనీ ఆరోపిం చారు. ఫలితంగా బీసీలకు విద్య, ఉద్యోగ, రాజకీయ అవకాశాల్లో నష్టం కలుగుతుందని అన్నారు. అందువలన, కలెక్టర్ ద్వారా కేంద్ర ప్రభుత్వానికి విన్నవించవలసినదిగా కోరారు. బిల్లును తక్షణమే రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో చేర్చిరక్షణ కల్పించవలసిందిగా, ఆచరణలోకి తేవలసిందిగా విన్నవిం చారు. కార్యక్రమంలో టీజేఎస్ పార్టీ నేతలు మర్రి కిరణ్,తమలపాకుల గంగాధర్,సుంకరి గంగాధర్, సలీం తదితరులు పాల్గొన్నారు.

# నిజామాబాద్‌లో దొంగతనాలు.. జగిత్యాలలో అమ్మకాలు

వాహనాల దొంగల ముఠా
ఆటకట్టించిన సీసీఎస్
ఇద్దరి అరెస్టు.. పరారీలో ముగ్గురు
12 వాహనాలు స్వాధీనం
సీపీ సాయిచైతన్య




**నిజామాబాద్ప్రతినిధి,అక్టోబర్ 16 (నినాదం):** నిజామాబాద్, నిర్మల్, జగిత్యాల్ జిల్లాలో వాహనాలు దొంగతనాలు చేసి ఫేకనం బర్ప్లేట్లతో జగిత్యాల్ జిల్లాలో అమ్మకాలు చేసే ముఠాలో ఇద్దరు సభ్యులను సీసీఎస్ పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు.వారి వద్ద నుంచి వాహనాలను స్వాధీనం చేసుకోగా కీలక సూత్రదారులైన ముగ్గురి కోసం గాలింపు చర్యలు చేపట్టారు.తీగ లాగితే డొంక కదిలినట్లు ఇటీవల జగిత్యాలజిల్లాలో ఒకఆటోకు స్థానిక పోలీసులు ఫైన్ వేశారు. అయితే ఫైన్‌మాత్రం కామారెడ్డి జిల్లా వాసికి వచ్చింది. సదరు ఆటో యజమాని తాను ఎన్నడూ జగిత్యాల్‌జిల్లాలో తిరిగింది లేదు.తాను ఎలాఫైన్‌కట్టేదని పోలీసు అధికారులకు ఫిర్యాదు చేశారు.

ఈవిష యంపై నిజామాబాద్ పోలీసు కమిషనర్ సాయి చైతన్య సీసీఎస్ టీం ఆధ్వర్యంలో విచార ణకు ఆదేశిం చారు. సీపీ ఆదేశాల మేరకు సీసీఎస్ ఏసీపీ కర్రోజు నాగేంద్రచారి, సిఐలుసాయినాథ్, సురే ష్, ఎస్సై గోవింద్, సిబ్బంది ఆధ్వర్యంలో కేసు ను చేదించినట్లు పోలీసు కమిషనర్ సాయి చైతన్య తెలిపారు. గురువారం నిజామాబాద్ సీసీఎస్ ఏసీపీ కార్యాలయంలో పోలీసు కమి షనర్ సాయిచైతన్య విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు.

సీసీఎస్‌టీం ఆధ్వర్యంలో విశ్వసనీయ సమాచారం మేరకు ఆటోనగర్‌కు చెందిన ఆటో డ్రైవర్‌షేక్ ఫాజిల్, ఆటోనగర్‌కు చెందిన ఎలక్ట్రిషియన్‌గా పని చేసే మహ్మద్‌నవాజ్‌లను అదుపులోకి తీసుకు న్నారు. వారిని విచారించగా నిజామాబాద్ నగరంలోని ఆటోనగర్‌కు చెందిన షేక్‌ఆలీ, ఆలీం లతోపాటు పీఎంపీ వైద్యుడిగా పని చేసు న్న ఆటోనగర్‌కు చెందిన మహ్మద్ వాహిద్ పాషాలతోకలిసి నిజామాబాద్, బోధన్, ఆర్మూర్, ముథోల్‌జిల్లాలో ఆటోలో,బైక్‌లు దొంగ తనాలకు పాల్పడినట్లు షేక్ ఫాజిల్, మహ్మద్ నవాజ్‌లు సీసీఎస్ పోలీసుల విచారణలో ఒప్పుకున్నారు.వారిచ్చిన సమాచారంతో వాటిని అమ్మిన జగిత్యాల్ జిల్లాలో, కోరుట్లలో 9ఆటోలో,3మోటార్ సైకిళ్లను రికవరి చేశారు.ఇందులో ఫాజిల్, నవాజ్ లను అరెస్టు చేయగా షేక్ ఆలీ, ఆలీం, మహ్మద్ వాహిద్‌లు పరారీలో ఉన్నారని తెలిపారు. సంబంధిత ఆటోలో, బైక్ లను కొనుగోలు చేసిన జగిత్యాల్ జిల్లా కోరుట్ల మండలం బెండపల్లి గ్రామానికిచెందిన మహ్మద్ ఇమ్రాన్, మహ్మద్ ఇలియాస్‌ల ద్వారా వాహనాలను రికవరి చేసినట్లు తెలిపారు. ఇప్పటి వరకు4ఆటోలో, 3మోటార్ సైకిళ్ళ అడ్రస్‌లు లభించాయని వాటిని ఆయా పోలీస్ స్టేషన్ లకు అప్పగిస్తామని సీసీఎస్ ఏసీపీ తెలిపారు. పరారీలో ఉన్న ముగ్గురి కోసం గాలిస్తున్నట్లు తెలిపారు. ఈకేసులో ప్రధానంగా దొంగతనాలు చేసిన వాహనాలను ఫేక్ నంబర్లతో విక్రయించి సొమ్ము చేసుకుం టున్న మూఠాను పట్టు కోవడంలో సీసీఎస్ టీం పని తీరును నిజా మాబాద్ పోలీసు కమిషనర్ సాయిచైతన్య అభినందించారు. సమావేశంలో సీసీఎస్ ఏసీపీ నాగేంద్రచారి, సిఐలు సాయినాథ్, సురేష్, ఎస్సై నారాయణ, కానిస్టేబుళ్ళు ఉన్నారు.

---


ADITYA BIRLA CAPITAL
PROTECTING INVESTING FINANCING ADVISING

## ఆదిత్య బిర్లా క్యాపిటల్ లిమిటెడ్

సమోదిత కార్యాలయం : ఇండియన్ రేయాన్ కాంపౌండ్, వేరావల్, గుజరాత్- 362266.
కార్పొరేట్ కార్యాలయం: 12వ అంతస్తు, ఆర్ టెక్ పార్క్, నిర్లాన్ కాంప్లెక్స్, హబ్ మాల్ సమీపాన, గోరెగావ్ (ఈస్ట్) ముంబయి- 400063, మహారాష్ట్ర.

### డిమాండ్ నోటీస్

**సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్సియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్-2002 ("ది యాక్ట్") మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ("ది రూల్స్")లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(2) క్రింద.**

నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్-అహ్మదాబాద్ వారిచే **తేది.24.03.2025న** జారీచేయబడిన ఉత్తర్వులో రికార్డు చేసిన విధంగా విలీన పథకం తేది.11.03.2024 ప్రకారం **ఆదిత్య బిర్లా ఫైనాన్స్ లిమిటెడ్,** మరియు **ఆదిత్య బిర్లా క్యాపిటల్ లిమిటెడ్** మధ్యన విలీనం కారణంగా అనంతరం SARFAESI చర్యల క్రింద తెలిపిన తనఖా ఆస్తికి సంబంధించి **ఆదిత్య బిర్లా ఫైనాన్స్ లిమిటెడ్** వారు విలీన కంపెనీ అయిన **ఆదిత్య బిర్లా క్యాపిటల్ లిమిటెడ్** వారికి బదిలీ చేసినారు.

**ఆదిత్య బిర్లా క్యాపిటల్ లిమిటెడ్ (ఎబిసిఎల్)** వారి అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు చట్టం క్రింద మరియు రూల్ 3తో చదువబడుతూ చట్టంలోని సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలు వినియోగించుకొని సదరు నోటీసు స్వీకరణ తేది నుండి **60 రోజులలోగా** సంబంధిత నోటీసు(లు)లో తెలిపిన మొత్తాన్ని తిరిగి చెల్లించమని దిగువ రుణగ్రహీత(ల)ను కోరుతూ చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు(లు)ను జారీ చేసినారు. డిమాండ్ నోటీసు(ల)ను స్వీకరించకుండా రుణగ్రహీత(లు) తప్పించుకుంటున్నారని క్రింది సంతకందారు సహేతుకంగా విశ్వసిస్తున్నారు. అందు వలన నోటీసు రూల్స్ ప్రకారం అతికించబడింది మరియు ప్రచురణ ద్వారా అందజేయబడింది. డిమాండ్ నోటీసు(ల)లోని విషయాలు దిగువ తెలుపబడినవి:

పై వాటికి సంబంధించి సదరు రుణగ్రహీతలచే అమలు చేయబడిన ఏవేని వ్రాతపూర్వక/ఇతర పత్రములు మరియు రుణ ఒప్పందంతో చదవబడు చెల్లింపు మరియు/లేదా విడిపించుకునే తేదీ వరకు కాలం (డి)లో దిగువ తెలుపబడిన సంబంధిత తేదీల నుండి దిగువ వివరించిన విధముగా తదుపరి వడ్డీతో పాటు వారి సంబంధిత పేర్లకు ఎదురుగా దిగువ సూచించిన మొత్తాన్ని సంబంధిత నోటీసు/ల తేదీ నుండి 60 రోజులలోగా **ఎబిసిఎల్** కు చెల్లించవల్సిందిగా సదరు రుణగ్రహీతలు/చట్టబద్ధ వారసు(లు)/ చట్టబద్ధ ప్రతినిధి(లు)కు మరొకసారి ఈ నోటీసు ద్వారా కోరడమైనది. రుణం యొక్క తిరిగి చెల్లింపు కొరకు సెక్యూరిటీగా దిగువ సెక్యూర్డ్ ఆస్తి(లు) సదరు రుణగ్రహీత ద్వారా **ఎబిసిఎల్** కు తనఖాపెట్టబడినవి.

| క్ర. సం. | రుణగ్రహీత(లు)ల పేరు & చిరునామా | డిమాండ్ నోటీసు తేది & ఎన్‌పిఎ తేది | స్థిరాస్తి వివరణ |
|---|---|---|---|
| 1. | **1. మెస్సర్స్. అల్ఫా కార్జు, దాని ప్రొప్రైటర్ మహమ్మద్ అబ్దుల్ మన్నన్** 19-5-33/ఏ/7,10 ఫలక్‌నుమా హైదరాబాద్ తెలంగాణ -500064. **ఇ-మెయిల్-** m.amannamn990@gmail.com ఫోన్: 9908660270 **మరియు:** నెం.19-5-33/ఏ, నందిముస్లాయిగూడ, హైదరాబాద్ - 500064.<br>**2. శ్రీ మహమ్మద్ అబ్దుల్ మన్నన్,** తండ్రి మహమ్మద్ అబ్దుల్ సత్తార్, 19-5-482/114, నజామ్‌నగర్ కిషన్‌బాగ్ వెనుకవైపు, అల్‌నూర్ మసీదు, బహదూర్‌పురా, హైదరాబాద్ రంగారెడ్డి - 500064. **ఫోన్:** 9908660270.<br>**3. శ్రీమతి అష్రఫ్ సుల్తానా,** భర్త / తండ్రి మహమ్మద్ అబ్దుల్ సత్తార్, 19-5-482/114, నజామ్‌నగర్ కిషన్‌బాగ్ వెనుకవైపు అల్ నూర్ మసీదు, బహదూర్‌పురా, హైదరాబాద్ రంగారెడ్డి -500064.<br>**రుణ ఖాతా నెం. ABHYDSTS000000810946** | **07.10.2025 & 03.10.2025**<br>రావల్సిన బకాయి మొత్తం<br>**09.10.2025 నాటికి రూ. 60,75,539/-** | హైదరాబాద్, నందిముస్లాయిగూడ వద్ద 154.25 చ.అ.ల విస్తీర్ణపు భూమి, ఇం.నెం.19-5-33/ఏ యొక్క యావత్తు. **సరిహద్దులు: తూర్పు:** మున్సిపల్ నెం.19-533/ఏ గల ఆస్తి భాగము, **పడమర:** మున్సిపల్ నెం.19-533/ఏ గల ఆస్తి భాగము, **ఉత్తరం:** పొరుగువారి ఇం.నెం.19-5-33/ఏ/1 గల ఆస్తి భాగము, **దక్షిణం:** మెయిన్ రోడ్డు 60'-0" వెడల్పు. ప్రస్తుతం ఉన్న నిర్మాణము మరియు భవనములతో పాటు |
| 2. | **1. శ్రీ హర్చన్‌పల్లి నరేష్,** తండ్రి లక్ష్మీ నారాయణ హర్చన్‌పల్లి, ఇం.నెం. 10-06-523, బ్రహ్మపురి, నిజామాబాద్, చక్రం గుడి దగ్గర, నిజామాబాద్, పిన్ కోడ్-503001. **ఇ-మెయిల్-** harchanpallinaresh.mysqul@gmail.com ఫోన్: 9959773308 **మరియు:** క్లోవర్ ఇన్ఫోటెక్ ప్రైవేట్ లిమిటెడ్ క్లోవర్ సెంట్రమ్ నెం 5 గెలాక్సీ సొసైటీ 245 బోట్ క్లబ్ రోడ్ దగ్గర, పూణే, మహారాష్ట్ర, పిన్ - 411001. **మరియు:** మున్సిపల్ నంబర్లు 10-6-522 మరియు 10-6-523, బ్రహ్మపురి, నిజామాబాద్, పిన్- 503001.<br>**2. శ్రీమతి హర్చన్‌పల్లి అలేఖ్య,** తండ్రి/ భర్త యమున లక్ష్మణ్, ఇం.నెం.10-06-523, బ్రహ్మపురి, నిజామాబాద్ చక్రం గుడి దగ్గర, నిజామాబాద్, పిన్ కోడ్-503001. ఫోన్: 7780638032.<br>**3. శ్రీ లక్ష్మీ నారాయణ హర్చన్‌పల్లి,** తండ్రి. నర్సయ్య హర్చన్‌పల్లి, నెం. 10-06-523, బ్రహ్మపురి, నిజామాబాద్ దగ్గర చక్రం గుడి, నిజామాబాద్, పిన్ కోడ్-503001.<br>**ఫోన్: 9652253952**<br>**రుణ ఖాతా నెం. ABNIZSTS000000568695** | **07.10.2025 & 03.10.2025**<br>రావల్సిన బకాయి మొత్తం<br>**09.10.2025 నాటికి రూ. 21,04,924/-** | రిజిస్ట్రేషన్ జిల్లా మరియు రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా నిజామాబాద్, నిజామాబాద్, మున్సిపల్ కార్పొరేషన్ పరిమితులలో ఆర్‌సిసి రూఫ్ ప్లింత్ ఏరియా (669.67 చ.అ.లు) మరియు (197.77 చ.గ.లు) లేదా (165.35) చ.మీ.ల ఏరియా విస్తీర్ణ, నిజామాబాద్, చక్రం గుడి సమీపంలో బ్రహ్మపురి వద్ద బ్లాక్ నెం.(6), వార్డు నెం.10 వద్ద ఎంపిఎల్ నెం.(10-6-522 & 10-6-523) భాగము గల గ్రౌండ్ ఫ్లోర్‌లో (గ్రౌండ్ ఫ్లోర్ విస్తీర్ణం మాత్రమే) భాగములో ప్రస్తుతం ఉన్న ఆర్‌సిసి రూఫ్ నివాసిత భాగం యావత్తు. **సరిహద్దులు: తూర్పు:** అదే ఇంటి యొక్క ఎం.నెం.10-6-522యొక్క మిగిలిన భాగం, **పడమర:** లింగం ఇల్లు, **ఉత్తరం:** అదే ఇంటి యొక్క ఎం.నెం.10-6-522యొక్క మిగిలిన భాగం, **దక్షిణం:** 20'-0" వెడల్పు రోడ్డు. ప్రస్తుతం ఉన్న నిర్మాణము మరియు భవనములతో పాటు |
| 3. | **1. మెస్సర్స్. లతీఫ్ రైస్ డిపో,** దాని భాగస్వామి మొహమ్మద్ అబ్దుల్ లతీఫ్ ద్వారా, ఇం.నం. 8-1-84/9, చేపల మార్కెట్, అహ్మద్ బజార్, జిల్లా, నిజామాబాద్, పిన్ కోడ్- 503001. **ఇ-మెయిల్:** abdulla-teef1313@gmail.com ఫోన్: 9246811313 **మరియు:** ఇం.నెం.9-20-182/1బి, మాలపల్లి, ముజాహిద్ నగర్, జిల్లా: నిజామాబాద్, పిన్ నంబర్- 503001<br>**2. శ్రీ మొహమ్మద్ అబ్దుల్ లతీఫ్,** తండ్రి మొహమ్మద్ అబ్దుల్ మజీద్, ఇం.నెం.9-20-182/1బి, మాలపల్లి, ముజాహిద్ నగర్, జిల్లా: నిజాంబాద్, పిన్ నెం- 503001.<br>**3. శ్రీమతి రుబీనా ఫిర్దౌస్,** భర్త మహ్మద్ అబ్దుల్ లతీఫ్, ఇం.నెం- 9-20-182/1బి, మాలపల్లి, ముజాహిద్ నగర్, జిల్లా: నిజాంబాద్, పిన్ నెం- 503001.<br>**రుణ ఖాతా నెం. ABNIZSTS000000615228 & ABNIZSTS000000756698** | **07.10.2025 & 03.10.2025**<br>రావల్సిన బకాయి మొత్తం<br>**09.10.2025 నాటికి రూ. 41,06,423/-** | రిజిస్ట్రేషన్ జిల్లా మరియు సబ్ జిల్లా నిజామాబాద్, మున్సిపల్ కార్పొరేషన్ నిజామాబాద్ పరిమితులలో మాలపల్లి (ముజాహిద్ నగర్) వద్ద (497.11) చ.అ.ల ఆర్‌సిసి రూఫ్ ప్లింత్ ఏరియా, (150.00) చ.గ.లు లేదా (125.41) చ.మీ.లు, నిజామాబాద్ శివారులో సర్వే నెం.2492 లో కలిగిన భూమిలోని భాగము, ప్లాట్ నెం.లేదు లోని ఒక భాగంపై నిర్మితమైన మున్సిపల్ నెం.9-20-182/1బి గల ఖాళీ ప్రదేశముతో ప్రస్తుతం మొత్తం ఏరియా (150) చ.గ.లు లేదా (125.41) చ.మీ.ల ప్లింత్ ఏరియా, ఆర్‌సిసి రూఫ్ (497.11) చ.అ.లు ఉన్న ఆర్‌సిసి రూఫ్ నివాసిత ఇంటి యావత్తు. **సరిహద్దులు: తూర్పు:** 30' వెడల్పు రోడ్డు, **పడమర:** ప్లాట్ నెం.(లేదు) యొక్క భాగం, **ఉత్తరం:** మహ్మద్ అబ్దుల్ రఫీ ఇల్లు, **దక్షిణం:** ఉర్దూ మోడల్ హైస్కూల్ యొక్క ఆవరణము మరియు షేక్ ఉమర్ ఇల్లు. ప్రస్తుతం ఉన్న నిర్మాణము మరియు భవనములతో పాటు |
| 4. | **1. మెస్సర్స్. ఎస్.కె. కట్ పర్స్,** దాని యజమాని మహమ్మద్ షంషీర్ బేగ్ ద్వారా, ఇంటి నం. 3-2-82/1, గ్రౌండ్ ఫ్లోర్, రాయ్‌పురా వరంగల్- పిన్ కోడ్-506001. **ఇ-మెయిల్-** skcutsza@gmail.com ఫోన్: 9390108698 **మరియు:** ఇం.నం. 4-8-9/1, పార్క్ చౌరస్తా హన్మకొండ వరంగల్- 506001<br>**2. శ్రీ మహమ్మద్ షంషీర్ బేగ్,** తండ్రి మన్సూర్ బేగ్, ఇంటి నం. 3-2-82/1, గ్రౌండ్ ఫ్లోర్, రాయ్‌పురా వరంగల్, పిన్ కోడ్-506001. **ఇ-మెయిల్-** skcutsza@gmail.com ఫోన్: 9390108698.<br>**3. శ్రీమతి మహమ్మద్ రాయీస్ ఉన్నిసా,** భర్త మహమ్మద్ షంషీర్ బేగ్, ఇంటి నెం. 3-2-82/1, గ్రౌండ్ ఫ్లోర్, రాయ్‌పురా వరంగల్, పిన్ కోడ్-506001. **ఇ-మెయిల్-** mohammed@gmail.com **ఫోన్: 7989514221**<br>**రుణ ఖాతా నెం. ABWARSTS000000547064** | **07.10.2025 & 03.10.2025**<br>రావల్సిన బకాయి మొత్తం<br>**09.10.2025 నాటికి రూ. 40,35,694/-** | గ్రేటర్ వరంగల్, మున్సిపల్ కార్పొరేషన్ పరిమితులలో హన్మకొండ జిల్లా, హన్మకొండ పోలీస్ స్టేషన్ ఎదురుగా, హన్మకొండ చౌరస్తా వద్ద 11.58 చ.గ.లు లేదా 9.68 చ.మీ.ల అవిభాజ్య మరియు అస్పష్టత భాగం (34.76 చ.గ.లు) లేదా 29.06 చ.మీ.ల) మొత్తం విస్తీర్ణంలోని), ఇం.నెం.4-8-9/1 గల మున్సిపల్ కార్పొరేషన్ గల గ్రౌండ్ ఫ్లోర్ మాత్రమే ఇల్లు (మల్గి), **సరిహద్దులు: తూర్పు:** ద్వారకా గార్డెన్స్ యొక్క ఇం.నెం.4-8-8 & ఉమ్మడి గోడ, **పడమర:** భూమి యాజమానుల యొక్క 4'-0" కామన్ లేన్, **ఉత్తరం:** భూమి యాజమానుల యొక్క 3'-0" కామన్ లేన్, **దక్షిణం:** 100'-0" మెయిన్ రోడ్డు. ప్రస్తుతం ఉన్న నిర్మాణము మరియు భవనములతో పాటు |
| 5. | **1. మెస్సర్స్. శ్రీ ధనలక్ష్మి టీ ట్రేడర్స్,** దాని యాజమాన్యం అనుగం రమేష్ బాబు ద్వారా, 7-7-158, లెక్చరర్ కాలనీ, జమ్మికుంట, కరీంనగర్- పిన్ కోడ్-505122. **ఇ-మెయిల్-** ajaykumararanu-garm@gmail.com ఫోన్: 9703873426<br>**2. శ్రీ అనుగం రమేష్ బాబు,** తండ్రి. మొగిలాల అనుగం, 7-7-158, లెక్చరర్ కాలనీ, జమ్మికుంట, కరీంనగర్- పిన్ కోడ్- 505122. **ఇ-మెయిల్-** ajaykumararanugarm@gmail.com ఫోన్: 9703873426.<br>**3. శ్రీమతి అనుగం భాగ్య లక్ష్మి,** భర్త. రమేష్ బాబు, 7-7-158, లెక్చరర్ కాలనీ, జమ్మికుంట, కరీంనగర్- పిన్ కోడ్-505122.<br>**4. శ్రీ అనుగం అజయ్ కుమార్,** తండ్రి. రమేష్ బాబు, 7-7-158, లెక్చరర్ కాలనీ, జమ్మికుంట, కరీంనగర్- పిన్ కోడ్-505122.<br>**రుణ ఖాతా నెం. ABWARSTS000000832531** | **13.10.2025 & 03.10.2025**<br>రావల్సిన బకాయి మొత్తం<br>**09.10.2025 నాటికి రూ. 55,89,203/-** | కరీంనగర్ జిల్లా, జమ్మికుంట గ్రామం మరియు మండలం, లెక్చరర్ కాలనీ వద్ద సర్వే నెం.630లో మొదటి అంతస్తులో ప్లింత్ ఏరియా 477.18 చ.అ.లు మరియు గ్రౌండ్ ఫ్లోర్‌లో ప్లింత్ ఏరియా 1482.15 చ.అ.లు ఆర్‌సిసి స్లాబ్, ప్లాట్ నెం.37లో గ్రౌండ్ మరియు మొదటి అంతస్తు కలిగిన 369.00 చ.గ.లు లేదా 308.48 చ.మీ.ల విస్తీర్ణం, ఇం.నెం.7-7-158 (పాత ఇం.నెం.7-162/5) గల ఖాళీ ప్రదేశపు ఆస్తితో ఇల్లు. **సరిహద్దులు: తూర్పు:** 20' వెడల్పు నగర పంచాయతీ రోడ్డు, **పడమర:** గంట నారాయణ రెడ్డి ఇం.నెం.7-7-159, **ఉత్తరం:** నూనె వీరస్వామి ఇం.నెం.7-7-157, **దక్షిణం:** రవీందర్ రెడ్డి ప్లాట్. ప్రస్తుతం ఉన్న నిర్మాణము మరియు భవనములతో పాటు |

చెల్లింపు మరియు/లేదా విడిపించుకునే తేది వరకు వెచ్చించిన అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, చార్జీలు వగైరాతో పైన తెలిపిన తేదీగల సంబంధిత డిమాండ్ నోటీసులలో మరింత స్పష్టముగా తెలుపబడిన విధముగా రేటు వంతున తదుపరి వడ్డీ, అదనపు వడ్డీతో సదరు రుణగ్రహీత పైన తెలిపిన విధముగా **ఎబిసిఎల్** కు చెల్లించుటలో విఫలమైనట్లయితే, వ్యయాలు మరియు పరిణామాల మేరకు సదరు రుణగ్రహీత/చట్టబద్ధ వారసు(లు)/చట్టబద్ధ ప్రతినిధి(ల) నష్టపూచీలపై సదరు చట్టము మరియు వర్తించు రూల్స్‌లోని సెక్షన్ 13(4) క్రింద సెక్యూర్డ్ ఆస్తి(లు)/స్థిరాస్తి(లు) పై **ఎబిసిఎల్** వారు ముందుకు సాగుతారు.

**ఎబిసిఎల్** వారి ముందస్తు వ్రాతపూర్వక సమ్మతి లేకుండా అమ్మకం, లీజు లేదా ఇతరత్ర ద్వారా పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తి(లు)/ స్థిరాస్తి(లు) బదిలీ చేయుటకు సదరు చట్టము క్రింద సదరు రుణగ్రహీత/ చట్టబద్ధ వారసు(లు)/ చట్టబద్ధ ప్రతినిధి(లు) నిషేధించబడినారు. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్సియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (2002 లోని 54)లోని సెక్షన్ 13(2) క్రింద దీనిని ఆఖరి నోటీసుగా కూడా గమనించగలరు. వారి పూర్తి నష్టపూచీలు, బాధ్యత & వ్యయాల మేరకు రుణగ్రహీత(ల)కు వ్యతిరేఖముగా పైన తెలుపబడిన హక్కులలో అన్నిటిని లేదా ఏదేనిని **ఎబిసిఎల్** వినియోగించుకుంటుంది తెలియజేయాల్సిన అవసరం లేదు.

**ప్రదేశం: హైదరాబాద్, నిజామాబాద్, హన్మకొండ, కరీంనగర్, తెలంగాణ**
**తేది: 17.10.2025**

**సం/- అధీకృత అధికారి,**
**ఆదిత్య బిర్లా క్యాపిటల్ లిమిటెడ్**


---

### ఆశ్రమ పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు
# నేటి నుండి డివిజన్ స్థాయి క్రీడా పోటీలు

**దమ్మపేట, అక్టోబర్ 16(నినాదం):** ఐటిడిఏ భద్రాచలం ప్రాజెక్ట్ అధికారి, డిప్యూటీ డైరెక్టర్ ఆదేశాల మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్థాయి పరిధిలోని ఆశ్రమ పాఠశాల వసతి గృహాలలో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు ఈనెల నేటి నుండి క్రీడా పోటీలు నిర్వహించనున్నారు. దమ్మపేట డివిజన్ స్థాయి గిరిజన క్రీడా పోటీలు ఏహెచ్ఎస్ పార్కలగండి పాఠశాలలోని విద్యార్థులకు నేడు జరగనున్నాయి. అదేవిధంగా 18న బాలికలకు క్రీడా పోటీలు జరగనున్నాయి. ఈ క్రమంలో కన్వీనర్ పీజి హెచ్ఎం ఎల్ రవి, ఎల్ భద్రు, పిడి అశోక్ కుమార్, పిఈటి మరియు పాఠశాల పాల్గొననున్నారు.

# బీసీల బంద్‌కు సహకరించండి
### బిరాజకీయ పార్టీలకు బీసీ సంఘాల నాయకుల వినతి



**ఖమ్మం,అక్టోబర్ 16(నినాదం ):** బీసీ కులస్తులకు 42 శాతం రిజర్వేషన్అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 18న బీసీ సంఘాల ఆధ్వర్యంలో జరిగేబంద్‌కు సహకరించాలని కోరుతూ గురువారం బీసీ సంఘాల ప్రతినిధులు పలు రాజకీయ పార్టీల నాయకులను కలిశారు.బీజేపీ,బిఆర్ఎస్,టిడిపి, సిపిఐ, సీపీయం, ఎంఎల్ పార్టీల నాయకులను కలసినవారు బంద్‌కు సహకరించాలని కోరారు. బీసీల 42శాతం రిజర్వేషన్లపై కోర్టు తీర్పుకుప్రభుత్వ విధానాలే కారణమని అన్నారు. బీసీలకు 42% శాతం రిజర్వేషన్ ఇవ్వడంలో రాష్ట్ర ప్రభుత్వానికి ఏ మాత్రం చిత్తశుద్ధి లేదని ఆరోపించారు.ఉభయ సభల్లో ను బిల్లు ఆమోదం పొం దాక ఇలా జరగడం అగ్ర వర్ణాల ఆధిపత్యాన్ని చూపుతుందన్నారు.చీకట్లో గొంగడి కప్పుకొని చాటుగా రిజర్వేషన్ ఇవ్వొచ్చా లేదా అని ప్రభుత్వం చూస్తుందాని మండి పడ్డారు.జనాభా దామాషా ప్రకారం హక్కుగా రావాల్సిన రిజర్వేషన్లను అడ్డుకోవాలని హై కోర్టులో,సుప్రీంకోర్టులో కేసు వేశారని ఆరోపించారు. ఏది ఏమైనా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాల్సిందేనని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో 18న జరిగే బంద్ విజయవంతానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.అనంతరం బిఆర్ ఎస్ సీనియర్ నాయకులు గుండాల కృష్ణ, డీసీసీబీ మాజీ చైర్మన్ కురాకుల నాగభూషణం, బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వర రావు,టీడీపీ నాయకులు కేతినేని హరీష్ చంద్ర,సీపీయం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, సిపిఐ జిల్లాకార్యదర్శి దండి సురేష్,ఎం.ఎల్. పార్టీ రాష్ట్ర నాయకులు పోటు రంగారావు మట్లాడుతూ బంద్‌కు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని ప్రకటించారు.కార్యక్రమంలో బీసీ సంఘాల నాయకులు ,బొమ్మా రాజేశ్వర రావు,కూరపాటి వెంకటేశ్వర్లు,కత్తి నెహ్రూ, మేకల సుగుణారావు, పెరుగు వెంకట రమణ,స్వర్ణ కుమార్,బిచ్చాల తిరుమలరావు, పెళ్ళూరి విజయ్ కుమార్,తోడేటి లింగరాజు,శ్రీ లక్ష్మి, నరేందర్, పోట్ల సమ్మయ్య, రాజేశ్వర రావు, సైదేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.తొలుత బీసీ సంఘాల నాయకులు స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహం వద్ద గల జ్యోతీ బా పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు..

## హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

HINDUJA HOUSING FINANCE

కార్పొరేట్ ఆఫీస్: 167-169, 2వ అంతస్తు, అన్నా సలై, సైదాపేట్, చెన్నై-600015.
CIN U65922TN2015PLC100093, www.hindujahousingfinance.com

### డిమాండ్ నోటీసు

మీరు, క్రింద పేర్కొన్న రుణగ్రహీతలు, సహ-రుణగ్రహీతలు మరియు హామీదారులు మీ స్థిరాస్తి(ల)ని హెచ్‌హెచ్‌ఎఫ్‌ఎల్ వారికి తనఖా పెట్టడం ద్వారా గృహ రుణాలు/ఆస్తి పై రుణం (లు) పొందియున్నారు. [illegible] సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద [illegible] సెక్షన్ 13(2) క్రింద పంపబడిన రుణగ్రహీతలు, సహ-రుణగ్రహీతలు, హామీదారులు, సెక్యూరిటీలు, బకాయిలు, డిమాండ్ నోటీసు మరియు దాని క్రింద ఇవ్వబడిన వివరాలు క్రింద ఇవ్వబడ్డాయి.

| క్ర.సం. | రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/హామీదారు పేరు/రుణ ఖాతా నెం./రుణ మొత్తం/బ్రాంచ్ | ఎన్‌పిఏ తేది | డిమాండ్ నోటీసు తేది & బకాయి మొత్తం |
|---|---|---|---|
| 1 | 1. శ్రీ తాగిరు రాజు తండ్రి టి. వెంకటేసులు ....రుణగ్రహీత, 2. శ్రీమతి [illegible] కేరాఫ్ తాగిరు రాజు ....సహ-రుణగ్రహీత, నివాసం: డి.నెం. 2-53, తంబురాయిపల్లి, బంగారుపాలెం (మం), చిత్తూరు జిల్లా - 517416. రుణ దరఖాస్తు నెం. AP/CTR/CHTR/A000000270. రూ. 7,50,000/-. | 05-09-2025 | 22/09/2025 11/09/2025 నాటికి రూ. 5,41,272/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: చిత్తూరు జిల్లా, బంగారుపాలెం ఉప జిల్లా మరియు మండలం, తంబురాయిపల్లి రెవెన్యూ గ్రామం మరియు గ్రామ పంచాయతీ [illegible] | | |
| 2 | 1. శ్రీ సుధాకర్ ఇంద్రపల్లి, ...రుణగ్రహీత 2. శ్రీమతి పుష్పా రాజమ్మ ఇంద్రపల్లి, ...సహ-రుణగ్రహీత నివాసం: డి.నం. 1-189ఎ, అటపాక గ్రామం, కైకలూరు మండలం, కృష్ణ జిల్లా, ఆం.ప్ర.-521333. రుణ ఖాతా నం. AP/VWD/GDVD/A000000155 | 20-06-2025 రూ. 5,73,722/- (రూపాయలు ఐదు లక్షల డెబ్బై మూడు వేల ఏడు వందల ఇరవై రెండు మాత్రమే) | 15-10-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): ఏలూరు జిల్లా, కైకలూరు ఎస్ఆర్ఓ పరిధి, కైకలూరు మండలం, అటపాక గ్రామ పంచాయతీ, అటపాక గ్రామ తాలూకా ఆర్. సర్వే నెం. 141/7 & 141/8 మరియు అసెస్‌మెంట్ నెం. 189, డోర్ నెం. 1-76, 217.8 చదరపు గజాల విస్తీర్ణంలో ఆర్‌సిసి భవనం మరియు సైట్. సరిహద్దులు మరియు కొలతలు: తూర్పు: పంచాయతీ రోడ్డు, పశ్చిమం: పంచాయతీ రోడ్డు, దక్షిణం: కుమ్మరిగుంట యాకోబు ఆస్తి, ఉత్తరం: కొడమల సుశీలమ్మ ఆస్తి | | |
| 3 | 1. శ్రీ శ్రీనివాస్ పసుపులేటి, ...రుణగ్రహీత 2. శ్రీమతి చిక్కాల వెంకట సుమ్మ, ...సహ రుణగ్రహీత నివాసం: డోర్ నెం: 16ఎ, 1-72 మూడవ అంతస్తు, తంగలమూడి గ్రామం, ఎస్.ఆర్. పెట్రోల్ బంక్ దగ్గర, ఎల్లూరు, ఆంధ్రప్రదేశ్- 534002. రుణ ఖాతా నం. AP/VWD/IBPT/A000000113 | 12-06-2025 రూ. 30,19,160/- (రూపాయలు ముప్పై లక్షల తొమ్మిది వేల నూట అరవై మాత్రమే) | 15-10-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): పశ్చిమ గోదావరి జిల్లా, ఏలూరు జిల్లాలో ఉన్న వట్లూరు సబ్ డిస్ట్రిక్ట్, పెదవేగి మండలం, చోడిమెల్ల పంచాయతీ ప్రాంతం దొండపాడు గ్రామం, ఆర్ఎస్ నం. 79/4, 78/2, 78/3, 79/1 లలో 2.74 సెంట్లు ఆ పక్క విస్తీర్ణంలో 1.17 సెంట్లు భూమిని ఇళ్ల ప్లాట్లుగా విభజించిన తర్వాత బి బ్లాక్, ఫ్లాట్ నెం.1లో 240 చదరపు గజాల విస్తీర్ణంలో తూర్పు వైపున 120 చదరపు గజాల విస్తీర్ణం లేదా కొత్తగా నిర్మించిన ఆర్‌సిసి భవనంతో కూడిన 100.33 చదరపు మీటర్ల స్థలం. సరిహద్దులు: డోర్ నెం.6-90, తూర్పు: సి బ్లాక్‌లోని ఫ్లాట్ నెం.4 స్థలం-4 అడుగులు, దక్షిణం: బి బ్లాక్‌లోని ఫ్లాట్ నెం.2 స్థలం-27 అడుగులు, పశ్చిమం: రెగెటి శ్యామలకి విక్రేత విక్రయించిన ఆస్తి- 40 అడుగులు, ఉత్తరం: 33 అడుగుల వెడల్పు రోడ్డు-27 అడుగులు. | | |
| 4 | 1. శ్రీ శ్రీ నికితా శేషాద్రి, ...రుణగ్రహీత 2. శ్రీ అశోక్ ప్రభాకర్ మేసా, ...సహ-రుణగ్రహీత నివాసం: డోర్ నెం: 1-31-40, యడ్లపాలి వారి వీధి, తెనాలి, గుంటూరు, ఆంధ్ర ప్రదేశ్ - 52220. రుణ ఖాతా నం. AP/VWD/VJDA/A000000703 | 23-06-2025 రూ.35,15,118/- (రూపాయలు ముప్పై ఐదు లక్షల పదిహేను వేల నూట పద్దెనిమిది మాత్రమే) | 15-10-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): గుంటూరు జిల్లా, మంగళగిరి ఉప జిల్లా, మంగళగిరి మండలం, ఆత్మకూరు గ్రామ పంచాయతీ ప్రాంతం, ఆత్మకూరు గ్రామం, డి.నెం. 162/2ఏ, సమీప డోర్ నెం. 5-240/1, 254 చదరపు గజాలు లేదా 212.36 చదరపు మీటర్ల విస్తీర్ణంలో "లక్ష్మీ నరసింహ ఎన్‌క్లేవ్" అపార్ట్‌మెంట్. సరిహద్దులు: తూర్పు: ఆస్తి లంకిరెడ్డి తులసమ్మకు చెందినది- 28 అడుగులు, దక్షిణం: ఆస్తి లంకిరెడ్డి తులసమ్మకు చెందినది- 80 అడుగులు, పశ్చిమం: 33 అడుగుల వెడల్పు రోడ్డు -30.3 అడుగులు, ఉత్తరం: స్థలం మానెం నాగ రావు మరియు మూర్నేని జోజయ్యకు చెందినది- 77 అడుగులు. ఈ సరిహద్దులలో 254 చదరపు గజాలు లేదా 212.36 చదరపు మీటర్ల విస్తీర్ణంలో "లక్ష్మీ నరసింహ ఎన్‌క్లేవ్" అపార్ట్‌మెంట్‌తో స్థలం ఉంది. షెడ్యూల్ బి: 254 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న 31.75 చదరపు గజాల లేదా 26.54 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉన్న ఒక అవిభాజ్య మరియు అనిర్దేశిత వాటా కలిగిన సైట్, రెండవ అంతస్తులో ఉన్న "లక్ష్మీ నరసింహ ఎన్‌క్లేవ్" అపార్ట్‌మెంట్‌లోని ఒక ఫ్లాట్ నెం. 301, 840 చదరపు అడుగుల ప్లింత్ ఏరియా మరియు 210 చదరపు అడుగుల కామన్ ఏరియా మరియు 100 చదరపు అడుగుల కార్ పార్కింగ్ ఏరియా మరియు అన్ని అనుబంధాలను ఈ క్రింది విధంగా సరిహద్దులుగా కలిగి ఉంది:- తూర్పు: కామన్ కారిడార్ దక్షిణం: ఖాళీ ప్రదేశం, పశ్చిమం: ఖాళీ ప్రదేశం, ఉత్తరం: ఖాళీ ప్రదేశం. | | |
| 5 | 1. శ్రీ సంగీత రావు కట్టా, ...రుణగ్రహీత 2. శ్రీమతి రత్న కుమారి కట్టా, ...సహ రుణగ్రహీత నివాసం: 6-6-1/8, సత్తెనపల్లి, లుద్రాన్ చర్చ్ బ్యాక్ సైడ్ రోడ్, రూరల్, సత్తెనపల్లె, ఆంధ్రప్రదేశ్- 522403. రుణ ఖాతా నం. AP/GNT/GNTR/A000000536 | 17-06-2025 రూ.9,75,248/- (రూపాయలు తొమ్మిది లక్షల డెబ్బై ఐదు వేల రెండు వందల నలభై ఎనిమిది మాత్రమే) | 15-10-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): గుంటూరు జిల్లా, ప్రస్తుత పల్నాడు జిల్లా, నరసరోపేట రిజిస్ట్రేషన్ జిల్లా, సత్తెనపల్లి ఉప జిల్లా, సత్తెనపల్లి మునిసిపాలిటీ ప్రాంతంలో, సర్వే నెం. 347-1ఎలో, 109.16 చదరపు గజాల స్థలం మరియు ఆర్‌సిసి దాబా ఇల్లు. సరిహద్దులు: 550 ఆర్‌సిసి తూర్పు: మున్సిపల్ బజార్- 15 అడుగులు. దక్షిణం: ఇ-షెడ్యూల్ స్థలం- 65.5 అడుగులు. పశ్చిమం: గొట్టిముక్కల కిషోర్ బాబు ఆస్తి 15 అడుగులు. ఉత్తరం: కారంశెట్టి ధీనమ్మ ఇంటి పక్కన మిగిలి ఉన్న 16 అడుగుల వెడల్పు స్థలం - 65.5 అడుగులు | | |
| 6 | 1. శ్రీ.రాజ శేఖర్ వర్రీ, ...రుణగ్రహీత 2. శ్రీమతి సంపూర్ణమ్మ వర్రీ, ...సహ-రుణగ్రహీత నివాసం: డోర్ నెం: 1-84, తక్కెళ్లపాడు, మండవల్లి, కృష్ణా జిల్లా, ఏలూరు, ఆంధ్ర ప్రదేశ్- 521345. రుణ ఖాతా నం. AP/VWD/BENZ/A000000655 | 23-06-2025 రూ. 9,72,218/- (రూపాయలు తొమ్మిది లక్షలు డెబ్బై రెండు వేల రెండు వందల పద్దెనిమిది మాత్రమే) | 15-10-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): అన్ని అనుభోగ హక్కులతో పాటు ఏలూరు జిల్లా, ఎస్ఆర్ఓ మండలవల్లి, మండలవల్లి మండలం, తక్కెళ్లపాడు గ్రామం, తక్కెళ్లపాడు గ్రామ పంచాయతీ ఏరియా, ఆర్.ఎస్. నెం. 12/1, డోర్ నెం. 1-137, అస్సెస్‌మెంట్ నెం.137లో ఉన్న 245 చ.గ.లు లేదా 204.85 చ.మీ.ల విస్తీర్ణంలో నిర్మించబడుతున్న గ్రౌండ్ ఫ్లోర్ కలిగి ఆర్‌సిసి భవనముతో భూమి యావదాస్తి. సరిహద్దులుగా: తూర్పు: రోడ్, దక్షిణం: ఇల్లు వర్రే దానియేలుకు చెందినది, పశ్చిమం: ఇల్లు దత్తాడి పెద్ది రాజుకు చెందినది, ఉత్తరం: ఇల్లు చోరి అప్పల స్వామికి చెందినది | | |
| 7 | 1. శ్రీ పరిమి శ్రీనివాసరావు, ...రుణగ్రహీత 2 శ్రీమతి పరిమి లక్ష్మి, ...సహ-రుణగ్రహీత నివాసం: డి.నెం. 8-84, కావూరు, చిలకలూరిపేట, గుంటూరు, ఆంధ్రప్రదేశ్- 522611. రుణ ఖాతా నం. AP/VWD/VDA/A000001170 | 14-06-2025 రూ. 9,02,992/- (రూపాయలు తొమ్మిది లక్షలు రెండు వేల తొమ్మిది వందల తొంభై రెండు మాత్రమే) | 15-10-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): అన్ని అనుభోగ హక్కులతో పాటు నర్సరావుపేట జిల్లా, చిలకలూరిపేట మండలం, కావూరు గ్రామం మరియు గ్రామ పంచాయతీ, డోర్ నెం. 8-84 లో ఉన్న ఆర్.ఎస్.నెం. 220, పంచాయతీ అస్సెస్‌మెంట్ నెం. 348లోని గ్రౌండ్ ఫ్లోర్ ఆర్‌సిసి భవనముతో పాటు 71.0 చదరపు గజాలు లేదా 59.36 చదరపు మీటర్ల సైట్. సరిహద్దులు: తూర్పు: యర్రమాసు రామారావు ఆస్తి- 38.3, దక్షిణం: బజార్ - 19.0 అడుగులు, పశ్చిమం: బజార్ 38.3 అడుగులు, ఉత్తరం: కందుల రాఘవరావు ఆస్తి- 19.0 అడుగులు | | |
| 8 | 1. శ్రీ నాగురి ప్రభుదాసు, ...రుణగ్రహీత 2 శ్రీమతి నాగురి కుమారి, ...సహ-రుణగ్రహీత నివాసం: 5-355, నందిగామ, ఎంపియుపి స్కూల్ రోడ్ సమీపంలో, ఎస్‌సి కాలనీ, రూరల్, సత్తెనపల్లె, ఆంధ్రప్రదేశ్- 522403. రుణ ఖాతా నం. AP/GNT/GNTR/A000000591 | 17-06-2025 రూ. 9,96,183/- (రూపాయలు తొమ్మిది లక్షల తొంభై ఆరు వేల నూట ఎనభై మూడు మాత్రమే) | 15-10-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): పల్నాడు జిల్లా, నరసరోపేట ఆర్.డి. సత్తెనపల్లి ఎస్.డి., సత్తెనపల్లి ఎస్.డి., సత్తెనపల్లి మండలం, నందిగామ గ్రామ పంచాయితీ ప్రాంతం, నానిద్గామ గ్రామం డి.నెం. 189, 138 చ.గ.ల విస్తీర్ణం డోర్ నెం. 5-355, అసెస్‌మెంట్ నెం. 1560 ఆర్‌సిసి ఇంటి స్థలం. సరిహద్దులు: 700 ఆర్.సి.సి. తూర్పు: మొద్దు ఆదాము ఇల్లు- ఈ వైపు 49.5 అడుగులు, దక్షిణం: నాగూరి ఇజ్రాయెల్ ఇల్లు- ఈ వైపు 25 అడుగులు, పశ్చిమం: మోదీ జాన్ ఇల్లు- ఈ వైపు 49.5 అడుగులు, ఉత్తరం: ఈ వైపు పంచాయతీ బజార్ ఈ వైపు 25 అడుగులు. సరిహద్దుల లోపల 138 చదరపు గజాలు లేదా 115.92 చదరపు మీటర్ల స్థలం, దీనిలో 700 చదరపు అడుగుల ఆర్‌సిసి భవనం అన్ని ఫిక్చర్లు మరియు అనుభోగ హక్కులతో. | | |
| 9 | 1. శ్రీ దుర్గా మల్లికార్జున రావు పెదపూడి, ...రుణగ్రహీత 2. శ్రీమతి పద్మావతి పెదపూడి, ...సహ-రుణగ్రహీత నివాసం: డోర్ నెం:5-58, శివాలయం వీధి, పాటి మీద, ద్గోదావరిస్ట్, కల్లా, పశ్చిమగోదావరి జిల్లా, భీమవరం, ఆంధ్ర ప్రదేశ్ 534237. రుణ ఖాతా నం. AP/VWD/ELRU/A000000108 | 23-06-2025 రూ. 13,34,410/- (రూపాయలు పదమూడు లక్షల ముప్పై నాలుగు వేల నాలుగు వందల పది మాత్రమే) | 15-10-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): పశ్చిమ గోదావరి జిల్లా, కాళ్ల గ్రామ పంచాయతీ ప్రాంతం, కాళ్ల గ్రామం, కాళ్ల మండలం, ఎస్ఆర్ఓ అకివీడు, ఆర్ఎస్ నం. 155/1, డోర్ నంబర్ 5-58, అస్సెస్‌మెంట్ నంబర్ 98 లో 60 చదరపు గజాలు లేదా 50.16 చదరపు మీటర్ల విస్తీర్ణంలో నిర్మించిన గ్రౌండ్ మరియు మొదటి అంతస్తుతో కూడిన భూమి మరియు ఆర్‌సిసి భవనం మరియు అన్ని అనుభోగ హక్కులతో యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: స్థలం గంటి గంగయ్యకు చెందినది- 47 లింక్‌లు, దక్షిణం: పంచాయతీ రోడ్డు-27 లింక్‌లు, పశ్చిమం: ఉమ్మడి మార్గం - 45 లింక్‌లు, ఉత్తరం: ఆస్తి గంటి పోలయ్య మరియు ఇతరులకు చెందినది- 27 లింక్‌లు: | | |
| 10 | 1. శ్రీమతి దుర్గా చుంచల, ...రుణగ్రహీత 2. శ్రీ శ్రీనివాసరావు చుంచులా, ...సహ-రుణగ్రహీత నివాసం: డి/నెం: 2-169, ఏపురు, ఏపురు, ఏపురు, బాపులపాడు, కృష్ణ ఆం.ప్ర.-521105. రుణ ఖాతా నం. AP/VWD/GDVD/A000000092 | 23-06-2025 రూ. 8,47,818/- (రూపాయలు ఎనిమిది లక్షల నలభై ఏడు వేల ఎనిమిది వందల పద్దెనిమిది మాత్రమే) | 15-10-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): పశ్చిమ గోదావరి జిల్లా, వట్లూరు ఉప జిల్లా, పెదపాడు మండలం, ఏపురు గ్రామ పంచాయతీ ప్రాంతం, ఏపురు గ్రామం ఆర్.ఎస్.నెం. 151, 148.5 చదరపు గజాల స్థలం మరియు ఆర్‌సిసి దాబా ఇల్లు. సరిహద్దులు: తూర్పు : పసివేదల రామారావు స్థలం - 27.4 అడుగులు, దక్షిణం: చుంచల శ్రీనివాసరావు స్థలం- 48.0 అడుగులు, పశ్చిమం: పంచాయతీ రోడ్డు- 28.7 అడుగులు, ఉత్తరం: కపగని రాజు ఇల్లు- 49.0 అడుగులు | | |
| 11 | 1. శ్రీమతి భవానీ ధరణికోట, ...రుణగ్రహీత 2. శ్రీ శంకర్ ధరణికోట, ...సహ-రుణగ్రహీత నివాసం: డోర్ నెం:1-113, కంబెపూడి గ్రామం, బొడ్డురై బజార్, సత్తెనపల్లి మండలం, పల్నాడు, ఆంధ్రప్రదేశ్- 522438. రుణ ఖాతా నం. AP/VWD/VJDA/A000000679 | 23-06-2025 రూ. 10,43,305/- (రూపాయలు పది లక్షల నలభై మూడు వేల మూడు వందల ఐదు మాత్రమే) | 15-10-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): పల్నాడు జిల్లా, నరసరావుపేట జిల్లా, సత్తెనపల్లి ఉప జిల్లా, సత్తెనపల్లి మండలం, కాంటెపూడి గ్రామ పంచాయతీ ప్రాంతం, కాంటెపూడి గ్రామం డి.నెం. 35, డోర్ నెం. 1-116, అస్సెస్‌మెంట్ నెం. 116 మరియు 145.2 చదరపు గజాల స్థలం ఆర్‌సిసి దాబా ఇల్లు. సరిహద్దులు: తూర్పు: స్థలం వెదుళ్లపల్లి కోటేసు మరియు ఇతరులకు చెందినది, దక్షిణం: మదనా శ్రీనివాసరావు ఆస్తి, పశ్చిమం: బజార్, ఉత్తరం: ధరణికోట నాగరాజు ఆస్తి. | | |

ప్రదేశం: ఆంధ్ర ప్రదేశ్, తేది: 17-10-2025
(అధీకృత అధికారి), హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

# రష్యా నుంచి ఇక భారత్ చమురు కొనదు

**మోడీ నాతో చెప్పి..**
**హామీ కూడా ఇచ్చారు**
**మరోమారు ట్రంప్ సంచలన వ్యాఖ్యలు**

**వాషింగ్టన్:** రష్యా నుంచి భారత్ చమురు కొనుగోళ్లపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇకపై రష్యా నుంచి భారత్ చమురు కొనుగోలు చేయదని.. ఈమేరకు ప్రధాని మోదీ తనకు హామీ ఇచ్చారని ట్రంప్ చెప్పారు.ఉక్రె యిన్ యుద్ధానికి సంబంధించి రష్యాను ఒంటరిని చేయడంలో ఇదొక కీలక అడుగని అభివర్ణించారు. ప్రధాని మోదీ గొప్ప వ్యక్తి అంటూ పొగడ్తలతో ముంచెత్తారు.రష్యా నుంచి భారత్ చమురును దిగుమతి చేసుకో వడంపై ప్రధాని మోదీ వద్ద తాను ఆందో ళన వ్యక్తం చేశానని ట్రంప్ చెప్పారు. మా స్కో నుంచి భారత్ చమురు కొనడం వల్ల ఉక్రెయిన్‌పై యుద్ధం కొనసాగించేందుకు పుతిన్ ఆ నిధులు ఉపయోగిస్తున్నారని అమె రికా భావిస్తున్నదని తెలిపారు. ఈ కొను గోళ్లపై తాను సంతోషంగా లేనని చెప్పాను. ఈ సందర్భంగా ఇక నుంచి రష్యా నుంచి చమురు కొనుగోలు చేయమని ప్రధాని మోదీ ఈరోజు తనకు హామీ ఇచ్చారని. ఇదొక కీలక ముంద డుగు అని చెప్పారు. చైనా కూడా రష్యా ఆయిల్‌ను కొనకుండా చేస్తానని,ఇకఅదే మిగిలి ఉందని తెలిపారు. ఇంధన విధానంపై భారత్, అమెరికాల మధ్యఘర్షణ ఉన్నప్పటికీయూ ఎస్‌కు భారత సన్నిహిత భాగ స్వామి అని ట్రంప్ పేర్కొ న్నారు. ప్రధాని మోదీ తనకు స్నేహితు డని, తమ మధ్య గొప్ప అనుబం ధం ఉందని చెప్పొకొచ్చారు. నేను చాలా ఏండ్లుగా భార త్‌ను గమనిస్తున్నానని, అది అద్భుతమైన దేశమని చెప్పారు. ఇదిలాఉం డగా భారత్- పాకిస్థాన్ కాల్పుల విరమణకు సంబంధించి ట్రంప్ మళ్లీ పాత పాటే పాడారు. యుద్ధం ఆపకపోతే 200 శాతం టారిఫ్‌లు విధిస్తానని ఈ దేశాలను తాను హెచ్చరించానని అన్నారు. వాణిజ్యంతోనే తాను భారత్-పాక్ ఉద్రిక్తతలను తగ్గించానని తెలిపారు. ఓ డిన్నర్ ఈవెం ట్‌లో మాట్లాడుతూ ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా భారత్‌కు కొత్తగా నియమితులైన అమెరికా రాయబారి సెర్గి యో గోర్ గురించి ఆయన ప్రస్తావించారు. 'గోర్ గొప్పగా పనిచేస్తు న్నారు. ఆయన భారత్‌లో అమెరికాకు మంచి ప్రాతినిధ్యం వహిస్తారని పేర్కొన్నారు.

# గీతంలో ప్రమాణ సెక్రటేరియట్ ప్రారంభం





పటాన్ చెరు. అక్టోబర్. 16(నినాదం): సంగారెడ్డి జిల్లా రుద్రారం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్ లో ప్రమాణ సచివాలయాన్ని గురువారం లాంఛనంగా ప్రారంభించారు. గీతంలో ప్రతియేటా సాంకేతిక-సాహిత్య-నిర్వహణల మేలు కలయికగా నిర్వహించే మూడు రోజుల పండుగకు సన్నాహకంగా ఈ కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. సాంకేతిక శిక్షణ, ఉపన్యాసాలు, పోటీలతో పాటు ర్యాంప్ వాక్, సింఫోనీ, కన్సర్ట్, బ్యాటిల్ ఆఫ్ బ్యాండ్స్, కార్నివాల్, పలు యాజమాన్య మెళకువ లను నేర్పే పోటీల సమాహారంగా ఈ కార్యక్రమం కొనసాగుతుంది. గీతం, హైదరాబాద్ లో ఉన్న ఏడు స్కూళ్ల (టెక్నాలజీ, మేనేజ్ మెంట్, సైన్స్,ఫార్మసీ, ఆర్కిటెక్చర్, హ్యూమానిటీస్, పబ్లిక్ పాలసీ) విద్యార్థులందరూ పెద్దయెత్తున పాలొనేలా కార్యక్రమాలకు రూపకల్పన చేయాలని గీతం హైదరాబాద్ రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, ఆతిథ్య-క్యాంపస్ లైఫ్ డైరెక్టర్ అంబికా ఫిలిప్ సూచించారు.

**హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్**
HINDUJA HOUSING FINANCE
హెడ్ ఆఫీస్: "నెం. 167-169", 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై-600015.
www.hindujahousingfinanace.com, CIN U65922TN2015PLC10093,

**అనుబంధము-IV స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధన 2002లోని నిబంధన 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలు వినియోగించుకుంటూ **హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (హెచ్‌హెచ్‌ఎఫ్‌ఎల్)** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకముదారు దిగువ తెలిపిన రుణగ్రహీత(లు)/హామీదారు(లు)కు డిమాండ్ నోటీసును(లు) జారీచేసి, బకాయి మొత్తమును సదరు నోటీసు స్వీకరణ తేదీ నుంచి 60 రోజులలోపుగా తిరిగి చెల్లించమని వారిని కోరడమైనది. సదరు రుణగ్రహీత బకాయి మొత్తం చెల్లించుటలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8తో చదవబడు సదరు చట్టంలోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ ఈ క్రింద తెలిపిన ఆస్తిని క్రింది సంతకముదారు స్వాధీనం చేసుకోవడమైనదని రుణగ్రహీత(లు)కు/ హామీదారు(లు)కు మరియు సాధారణ ప్రజానీకానికి తెలిజేయడమైనది. మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల లభ్యతకు సంబంధించి సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (8) నిబంధనలు గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది. కావున ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒకవేళ జరిపినట్లయితే హెచ్‌హెచ్‌ఎఫ్‌ఎల్‌గా వారికి చెందవలసినబకాయి మొత్తం మరియు వడ్డీ క్రింద వర్తించును.

| క్ర. సం. | రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/హామీదారు పేరు/రుణ ఖాతా నెం. | డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం | స్వాధీనతా తేది |
|---|---|---|---|
| 1 | 1. శ్రీ లింగోలు శ్రీనివాస్ ...రుణగ్రహీత, 2. శ్రీమతి లింగోలు శ్రీలక్ష్మి ...సహ-రుణగ్రహీత, నివాసం: 8-133, కొమరగిపట్నం, శివాలం దగ్గర, డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, రూరల్, అల్లవరం మం॥, ఆంధ్రప్రదేశ్ - 533210. రుణ ఖాతా నెంబు. AP/RAJ/AMLP/A000000404. | 18-06-2025 రూ. 14,71,522/- (రూపాయలు పద్నాలుగు లక్షల డెబ్బై ఒక్క వేల ఐదు వందల ఇరవై రెండు మాత్రమే) | 15-10-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): డా॥ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, అల్లవరం మండలం, అల్లవరం సబ్-రిజిస్ట్రీ, కొమరగిరిపట్నం గ్రామ పంచాయితీ ఏరియా, కొమరగిరిపట్నం రెవెన్యూ గ్రామం, ఆర్.ఎస్. నెం. 545/5లో 242 చు॥గు॥ల స్థలం విస్తీర్ణములోని ఆర్‌సిసి భవనంతో కూడిన డోర్ నంబర్ 8-133 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: జాయింట్ పాసేజ్, పడమర: గుర్రం పట్టాభి రామయ్య స్థలం, ఉత్తరం: రోడ్డు, దక్షిణం: ఎలి అన్నవరమ్మ ఇల్లు మరియు స్థలం. | | |
| 2 | 1. శ్రీ జక్కంశెట్టి శ్రీను ...రుణగ్రహీత, 2. శ్రీమతి జక్కంశెట్టి శ్రీదేవి, నివాసం: ఎంపి యుపి స్కూల్, మెట్రో, భీమవరం, ఆంధ్రప్రదేశ్ - 53420. రుణ ఖాతా నెంబు. AP/VWD/BMVR/A000000204. | 12-06-2025 రూ. 34,77,650/- (రూపాయలు ముప్పై నాలుగు లక్షల డెబ్బై ఏడు వేల ఆరు వందల యాభై మాత్రమే) | 14-10-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): ఐటం నెం. 1: పశ్చిమ గోదావరి జిల్లా, భీమవరం మం॥, భీమవరం మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, గునుపూడి గ్రా॥లోని ఆర్.ఎస్. నెం. 193/5 వద్ద 115.50 చు॥గు॥ల విస్తీర్ణము గల డోర్ నెం. 8-11-24/1, అసెస్‌మెంట్ నెం. 1074027464 ఆస్తి యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: రామాలయంకు చెందిన ఆస్తి, దక్షిణం: గడిరాజు రంగారాజుకు చెందిన ఆస్తి, పడమర: జూలూరి యేసుబాబు కు చెందిన ఆస్తి మరియు 3వ ఐటం ఆస్తి (ఉమ్మడి దారి), ఉత్తరం: ఇందుకూరి రంగరాజు కు చెందిన ఆస్తి. ఐటం నెం. 2: పశ్చిమ గోదావరి జిల్లా, భీమవరం మం॥, భీమవరం మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, గునుపూడి గ్రా॥లోని ఆర్.ఎస్. నెం. 193/5 వద్ద 665 చు॥లింకులలలో 3.22 చు॥గు॥ల విభజించని మరియు పేర్కొనబడని విస్తీర్ణము ఆస్తి యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: కొంతవరకు 3వ ఐటం ఆస్తి, కొంతవరకు జూలూరి యేసుబాకు & గడిరాజు రంగరాజుకు చెందిన ఆస్తి, దక్షిణం: కొంతవరకు గడిరాజు రంగారాజుకు చెందిన ఆస్తి మరియు స్థలం దారి, పడమర: కొంతవరకు గడిరాజు జగన్నాధరాజు, గడిరాజు సత్యనారాయణరాజు ల కు చెందిన ఆస్తి, ఇతరుల కామన్ జాయింట్‌వే, ఉత్తరం: ముదునూరి కృష్ణం రాజుకు చెందిన స్థలం. ఐటం నెం. 3: పశ్చిమ గోదావరి జిల్లా, భీమవరం మం॥, భీమవరం మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, గునుపూడి గ్రా॥లోని ఆర్.ఎస్. నెం. 193/5 వద్ద 234 చు॥లింకులలలో 98 చు॥గు॥ల విభజించని మరియు పేర్కొనబడని విస్తీర్ణము గల ఆస్తి యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: 1వ ఐటం ఆస్తి, దక్షిణం: జూలూరి యేసుబాబుకు చెందిన స్థలం, పడమర: ఐటం నెం. 2 ఆస్తి, ఉత్తరం: కొంతవరకు ముదునూరి కృష్ణంరాజు కు చెందిన స్థలం & కొంతవరకు గధిరాజు గంగరాజుకు చెందిన స్థలం. | | |
| 3 | 1. శ్రీమతి మణి సవర ...రుణగ్రహీత, 2. శ్రీమతి సర్వార చిన్నారి ...సహ- రుణగ్రహీత, నివాసం: డి.నెం. 6-38-67-7, రామాలయం దేవాలయం దగ్గర, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ - 530026. రుణ ఖాతా నెంబు. AP/VKP/VSKP/A000000968. | 10-07-2025 రూ. 15,41,767/- (రూపాయలు పదిహేను లక్షల నలభై ఒక్క వేల ఏడు వందల అరవై ఏడు మాత్రమే) | 10-10-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): ఆస్తి షెడ్యూల్: విశాఖపట్నం రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా మరియు విశాఖపట్నం, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, వాల్తేరు వార్డులోని టౌన్ సర్వే నెం. 593తో కవర్‌చేయబడి, వాల్తేరు మెయిన్ రోడ్డు తూర్పు వైపు వద్ద 58 చు॥గు॥లు లేదా 48.49 చు॥మీ॥ల స్థలం విస్తీర్ణములో ఉన్న గ్రౌండ్ ఫ్లోర్, మొదటి అంతస్తు, రెండవ అంతస్తు మరియు మూడవ అంతస్తు నిర్మాణాలతో ఉన్న ఆర్‌సిసి భవనము యావదాస్తి మరియు మొత్తం ఆస్తి సరిహద్దులు: తూర్పు: కోయ్య కనకరావు ఇల్లు, దక్షిణం: గెడ్డ, పడమర: కోయ్య అప్పయ్యమ్మ ఇల్లు, ఉత్తరం: మున్సిపల్ రోడ్డు, కొలతలు: తూర్పు భాగం: 54.00 అడుగులు లేదా 16.46 మీటర్లు, దక్షిణ భాగం: 9.65 అడుగులు లేదా 2.94 మీటర్లు, పడమర భాగం: 54.00 అడుగులు లేదా 16.46 మీటర్లు, ఉత్తర భాగం: 9.65 అడుగులు లేదా 2.94 మీటర్లు, 14.50 చు॥గు॥లు లేదా 12.12 చు॥మీ॥ల విభజించని మరియు పేర్కొనబడిన వాటాలలో గ్రౌండ్ ఫ్లోర్‌తో కలిపి 500 చు॥అ॥ల ఆర్‌సిసి, డి.నెం. 6-12-4, అసెస్‌మెంట్ నెం. 1086143947తో పాటు ఎలక్ట్రికల్ ఎస్.సి. నెం. 112204బిజె304054102 ఈ టైటిల్ డీడ్ డిపాజిట్ మెమోరాండంకు సంబంధించినది మరియు సరిహద్దులు: తూర్పు: కొయ్య కనకరావు ఇల్లు, దక్షిణం: గెడ్డ, పశ్చిమం: కొయ్య అప్పయ్యమ్మ ఇల్లు, ఉత్తరం: సాధారణ మెట్లు మరియు మార్గం. | | |
| 4 | 1. శ్రీ వెంకటేశ్వర్లు వాక ...రుణగ్రహీత, 2. శ్రీమతి వాక కృష్ణవేణి ....సహ-రుణగ్రహీత, నివాసం: డి.నెం. 2-8, గౌడ రామాలయం వీధి, పెండ్యాల, నిడదవోలు మండలం, పశ్చి గోదావరి జిల్లా, రాజమండ్రి, ఆంధ్రప్రదేశ్ -534329. రుణ ఖాతా నెంబు. AP/RAJ/THRD/A000000494. | 18-06-2025 రూ. 8,92,143/- (రూపాయలు ఎనిమిది లక్షల తొంభై రెండు వేల నూట నలభై మూడు మాత్రమే) | 15-10-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): ఎస్.ఆర్.ఓ. నిడదవోలు పరిధి, పశ్చిమ గోదావరి జిల్లా, నిడదవోలు మం॥, పెండ్యాల గ్రామపంచాయతీ వద్ద ఆర్.ఎస్. నెం. 69లో డోర్ నెం. 2-8 భూమి ఆవరణలో 194 చు॥గు॥ల విస్తీర్ణములో నిర్మించబడిన గ్రౌండ్ ఫ్లోర్‌తో పాటు భూమి మరియు ఆర్‌సిసి భవనము యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: వాక సత్యనారాయణకు చెందిన స్థలం, దక్షిణం: వాక వెంకన్న, పడమర: పంచాయతీ రోడ్డు, ఉత్తరం: రోడ్డు. | | |
| 5 | 1. శ్రీ సురేంద్ర సిరిపురం ...రుణగ్రహీత, 2. శ్రీమతి గంగా భవాని సిరిపురం ...సహ-రుణగ్రహీత, నివాసం: డోర్ నెం: 1-2-7/1, ఎంపిపి స్కూల్ పక్కన, రావుల చెరువు, వార్డు నెం: 30, అమలాపురం మండలం, తూర్పు గోదారి జిల్లా, ఆంధ్రప్రదేశ్- 533201. రుణ ఖాతా నెంబు. AP/RAJ/AMLP/A000000097. | 18-06-2025 రూ. 18,79,381/- (రూపాయలు పద్దెనిమిది లక్షల డెబ్బై తొమ్మిది వేల మూడు వందల ఎనభై ఒకటి మాత్రమే) | 15-10-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): ఆస్తి షెడ్యూల్: డా॥ అంబేద్కర్ కోనసీమ జిల్లా, అమలాపురం సబ్ రిజిస్ట్రేషన్ అధికార పరిధి, టౌన్ డైరెక్టర్ మరియు కంట్రీ ప్లానింగ్ ద్వారా ఆమోదించబడిన బిల్డింగ్ పర్మిట్ ఐటి ఆర్డర్ నెం. 14/2021 ఆర్, తేది: 28-05-2021, తరువాత కార్యదర్శి, కామనగరువు పంచాయతీ 21-06-2021న స్టిల్ట్, గ్రౌండ్ ప్లస్ ఫోర్ పై అంతస్తులతో కూడిన అపార్ట్‌మెంట్ నిర్మాణం కోసం ప్రొసీడింగ్స్ జారీ చేశారు. ఇంతకుముందు తూర్పు గోదావరి జిల్లా, డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, అమలాపురం రూరల్ మం॥, అమలాపురం రెవెన్యూ గ్రా॥ మరియు కామనగరువు గ్రామపంచాయతీలోని ఆర్.ఎస్. నెం. 280/3ఎ-1బి & 280/3ఎ-2తో కవర్‌చేయబడి మొత్తం విస్తీర్ణము 3303.3 చు॥గు॥లలలో 2281.88 చు॥గు॥ల స్థలం మరియు భౌతికంగా మొత్తం ఆస్తి యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: ఎల్ల ప్రజలకు చెందిన భూమి, దక్షిణం: మోక నరసింహ మూర్తి, ఉడ్డిసాపు వెంకటేశ్వర రావ్ మరియు ఇతరులకు చెందిన స్థలం, పడమర: 80 అడుగుల మాస్టర్ ప్లాన్ రోడ్డు, ఉత్తరం: మాతృశ్రీ గండి పోసమ్మ డెవలపర్స్ మరియు బిల్డర్స్ కు చెందిన స్థలం. షెడ్యూల్ బి: డా॥ అంబేద్కర్ కోనసీమ జిల్లా, అమలాపురం సబ్ రిజిస్ట్రేషన్ అధికార పరిధి, ఇంతకుముందు పశ్చిమ గోదావరి జిల్లా, డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, అమలాపురం రూరల్ మం॥, అమలాపురం రెవెన్యూ గ్రా॥ మరియు కామనగరువు గ్రామపంచాయతీలోని ఆర్.ఎస్. నెం. 280/3ఎ-1బి & 280/3ఎ-2తో కవర్‌చేయబడి మొత్తం విస్తీర్ణము 3303.3 చు॥గు॥లలలో 2281.88 చు॥గు॥ల స్థలంలో విభజించబడని మరియు పేర్కొనబడని వాటా 32.43 చు॥గు॥లు లేదా 27.11 చు॥మీ॥ల గల నాల్గవ కొలతలో పూర్తి చేసిన తర్వాత నిర్మించిన నరసింహ టవర్స్ అపార్ట్‌మెంట్‌లోని ఫ్లాట్ నెం. 507తో కలిపి 845 చు॥అ॥లు (కార్పెట్ ఏరియా 536 చు॥అ॥లు, ప్లింత్ ఏరియా 640 చు॥అ॥లు, సూపర్ బిల్టప్ ఏరియా 845 చు॥అ॥లు) (అన్ని సాధారణ ప్రాంతాలతో సహా) పొడవు, షెడ్యూల్‌లోని స్టిల్ట్ ఫ్లోర్‌లో 100 చు॥అ॥ల కార్ పార్కింగ్‌లోని షెడ్యూల్ ఎ యావదాస్తి. నాల్గవ అంతస్తులోని స్థలం ఫ్లాట్ నెం. 507 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: కామన్ కారిడార్, దక్షిణం: డక్ట్, పడమర: ఫ్లాట్ మరియు ఫ్లాట్ నం. 509 మధ్య ఉన్న సాధారణ గోడ, ఉత్తరం: కామన్ కారిడార్. | | |
| 6 | 1. శ్రీ శ్రీనువాస్ రావ్ గెద్దాడ ...రుణగ్రహీత, 2. శ్రీమతి వేంకటేశ్వర రావ్ గెద్దాడ ...1వ సహ-రుణగ్రహీత, 3. శ్రీమతి ధనలక్ష్మి గెద్దాడ ...సహ-రుణగ్రహీత, నివాసం: డోర్ నెం: 3-3-182/2, ఉప్పర కాలనీ, రోడ్డు పక్కన, అర్బన్, అమలాపురం, తూర్పు గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 533201. రుణ ఖాతా నెంబు. AP/RAJ/AMLP/A000000221. | 18-06-2025 రూ. 9,78,108/- (రూపాయలు తొమ్మిది లక్షల డెబ్బై ఎనిమిది వేల నూట ఎనిమిది మాత్రమే) | 15-10-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, గతంలో తూర్పు గోదావరి జిల్లా, అమలాపురం మండలం, అమలాపురం సబ్ రిజిస్ట్రీ, అమలాపురం మున్సిపాలిటీ, ఆర్.ఎస్.నెం. 426/2 లో ఎ. 0.03 సెంట్లు దానికి సమానమైన 145.2 చు॥గు॥ల స్థలం విస్తీర్ణములోని ఆర్‌సిసి భవనము డోర్ నెం. 31-54/5 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: బండారు నారాయణుడు గడ్డితో కప్పబడిన ఇల్లు, దక్షిణం: దంగేటి శ్రీనువాసరావు స్థలం, పడమర: ఉప్పు దుర్గారావ్ యొక్క ఆర్‌సిసి భవనము, ఉత్తరం: రోడ్డు | | |
| 7 | 1. శ్రీ రామ చింతనిన బొట్టా ...రుణగ్రహీత, 2. శ్రీమతి దుర్గాప్రశాంతి బొట్టా ...సహ-రుణగ్రహీత, నివాసం: డోర్ నెం. 2-57/2, బిసి కాలనీ నబీపేట, పోతవరం, నల్లెర్ల, పశ్చిమ గోదావరి, ఆంధ్రప్రదేశ్ - 534176. రుణ ఖాతా నెంబు. AP/RAJ/RJDR/A000000186. | 12-06-2025 రూ. 8,83,093/- (రూపాయలు ఎనిమిది లక్షల ఎనభై మూడు వేల తొంభై మూడు మాత్రమే) | 14-10-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): పశ్చిమ గోదావరి జిల్లా, అనంతపల్లి సబ్ రిజిస్ట్రార్, నల్లజర్ల మండలం, అనంతపల్లి శివారు, నబీపేట ఆర్.ఎస్. నెం. 270/1లో 146 చు॥గు॥ల స్థలం విస్తీర్ణము మరియు ఆర్‌సిసి భవనం డోర్ నెం. 2-27, ప్రస్తుత డోర్ నెం. 2-48 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: పంచాయతీ రోడ్డు, దక్షిణం: బొట్టా చంద్రరావు ఇంటి స్థలం, పడమర: బొట్టా సూర్యచంద్రరావు ఇంటి స్థలం, ఉత్తరం: అనంతపల్లి - కవులూరు రోడ్డు. | | |
| 8 | 1. శ్రీ పాపారావు యెంగుపల్లి ...రుణగ్రహీత, 2. శ్రీమతి అశ్విని యనుగుపల్లి ...సహ-రుణగ్రహీత, నివాసం: డి.నెం. 3-8, సింగవరం, రూరల్, సీతానగరం, ఆంధ్రప్రదేశ్ - 533287. రుణ ఖాతా నెంబు. AP/RAJ/RJDR/A000000327. | 18-06-2025 రూ. 5,00,020/- (రూపాయలు ఐదు లక్షల ఇరవై మాత్రమే) | 15-10-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): తూర్పు గోదావరి జిల్లా, సీతానగరం సబ్ రిజిస్ట్రార్, సీతానగరం మండలం, సింగవరం గ్రామ పంచాయతీ, సింగవరం, ఆర్.ఎస్. నెం. 170/2లో 168 చు॥గు॥ల విస్తీర్ణంలోని ఖాళీ స్థలం మరియు షెడ్, లావేటరీ బాత్ రూమ్, డోర్ నెం. 3-8, ప్రస్తుత డోర్ నెం. 13-14 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: ఏనుగుపల్లి గాంధీ టైల్డ్ హౌస్ 42'-0", దక్షిణం: పంచాయతీ రోడ్ 36'-0", పడమర: యేనుగుపల్లి నాగేశ్వరరావు టిర్రస్ హౌస్ 42'-0", ఉత్తరం: యేనుగుల్లి యశోధ టైల్డ్ హౌస్ 36'-0". | | |
| 9 | 1. శ్రీ పాండు కొయ్య ...రుణగ్రహీత, 2. శ్రీమతి గాయత్రి లక్ష్మి ప్రసన్న కొయ్య ...సహ-రుణగ్రహీత, నివాసం: డి.నెం. 5-254, ముత్త కాలనీ, ఇసుకపల్ల, పంగిడి, పశ్చిమ గోదావరి, ఆంధ్రప్రదేశ్ - 534342. రుణ ఖాతా నెంబు. AP/RAJ/THRD/A000000742. | 18-06-2025 రూ. 8,21,339/- (రూపాయలు ఎనిమిది లక్షల ఇరవై ఒక్క వేల మూడు వందల ముప్పై తొమ్మిది మాత్రమే) | 14-10-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): పశ్చిమ గోదావరి జిల్లా, కొవ్వూరు సబ్ రిజిస్ట్రార్, కొవ్వూరు మండలం, ఐ. పంగడి పంచాయితీ, ఐ పంగిడి, ఆర్.ఎస్. నెం. 40/2, వార్డు నెం. 5, డోర్ నెం. 5-254 దగ్గర, 100 చు॥గు॥ల విస్తీర్ణంలోని ఖాళీ స్థలం యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: పరుమూరి ప్రకాశం స్థలం, దక్షిణం: వై. జోహాన్ ఇంటి స్థలం, తూర్పు: వీధి, పడమర: వీధి, విస్తీర్ణం: 100 చు॥గు॥లు. | | |
| 10 | 1. శ్రీ లక్ష్మి ధనరాజు కొప్పిశెట్టి ...రుణగ్రహీత, 2. శ్రీమతి నాగ లక్ష్మి కొప్పిశెట్టి ...సహ-రుణగ్రహీత, నివాసం: డోర్ నెం. 1-48/1, శ్రీరామ్ నగర్, వక్కలంక, మెయిన్ రోడ్డు దగ్గర, అమలాపురం, తూర్పు గోదావరి, ఆంధ్రప్రదేశ్ - 533241. రుణ ఖాతా నెంబు. AP/RAJ/AMLP/A000000182. | 18-06-2025 రూ. 15,13,762/- (రూపాయలు పదిహేను లక్షల పదమూడు వేల ఏడు వందల అరవై రెండు మాత్రమే) | 15-10-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, గతంలో తూర్పుగోదావరి జిల్లా, అంబాజీపేట సబ్-రిజిస్ట్రీ, అంబాయిపేట మండలం, వక్కలంక గ్రామం, ఆర్.ఎస్. నెం. 7/22 & ఆర్.ఎస్. నెం. 7/21, 137 చు॥గు॥ల స్థలం, సమీప డోర్ నెం. 1-48/1కి సమానంగా ఎ. 0.2 1/2 సెంట్లు గల ఆస్తి యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: మట్టపర్తి ఇల్లు & స్థలం, దక్షిణం: గుత్తుల ఆది వీర వెంకట సత్యనారాయణ ఇల్లు, పడమర: పంచాయతీ రోడ్ - 13' ఉత్తరం: ఉత్తరం & హక్కుదారు యొక్క ఆస్తి ఇల్లు - 47'ఎస్. | | |
| 11 | 1. శ్రీ హనుమాంజనేయులు అడ్డగళ్ళ ...రుణగ్రహీత, 2. శ్రీమతి దివ్య చరిత అడ్డగళ్ళ ...సహ-రుణగ్రహీత, నివాసం: డోర్ నెం. 12-3-22/1, 21వ వార్డు, కొబ్బరితోట, తెనాలి రామ కృష్ణ వీధి, తాడేపల్లిగూడెం, తాడేపల్లిగూడెం బజారు, పశ్చిమ గోదావరి, ఆంధ్రప్రదేశ్ - 534102. రుణ ఖాతా నెంబు. AP/RAJ/THRD/A000000414. | 18-06-2025 రూ. 19,74,149/- (రూపాయలు పంతొమ్మిది లక్షల డెబ్బై నాలుగు వేల నూట నలభై తొమ్మిది మాత్రమే) | 15-10-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): ఎస్.ఆర్.ఓ. లంకెలపాలెం పరిధి, విశాఖ జిల్లా, అనకాపల్లి మం॥, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, కొప్పాక గ్రా॥ వద్ద ఆర్.ఎస్. నెం. 39/5ఎలో 2226.4 చు॥గు॥లలో 37.10 చు॥గు॥ల విభజించబడని మరియు పేర్కొనబడని వాటా కలిగిన "శ్రీ సత్య రెసిడెన్సీ" అను పేరు గల భవనములో 850 చు॥అ॥ల గ్రౌండ్ ఫ్లోర్‌లోని ఫ్లాట్ నెం. 101 ఆస్తి యావదాస్తి. స్థలం సరిహద్దులు: షెడ్యూల్-ఎ: తూర్పు: మోహన్ టైర్స్ కు చెందిన ఇల్లు, దక్షిణం: ఎన్.హెచ్-5 రోడ్డు, పడమర: సిరసపల్లి పైడితల్లి, కొలుసు అప్పారావ్ కు చెందిన స్థలం, ఉత్తరం: జి.వి.కె. రావ్ కు చెందిన స్థలం. ఫ్లాట్ సరిహద్దులు: తూర్పు: కామన్ కారిడార్, దక్షిణం: ఖాళీ ప్రదేశం, పడమర: ఖాళీ ప్రదేశం, ఉత్తరం: ఫ్లాట్ నెం. 102. | | |
| 12 | 1. శ్రీ దంగేటి శ్రీను ...రుణగ్రహీత, 2. శ్రీమతి దంగేటి దుర్గా భవాని ...సహ-రుణగ్రహీత, నివాసం: డి.నెం. 5, మెయిన్ రోడ్, ఆలమూరు మం॥, చొప్పెళ్ళ, యెదిత, తూర్పు గోదావరి జిల్లా, రాజమండ్రి, ఆంధ్రప్రదేశ్ - 533234. రుణ ఖాతా నెంబు. AP/RAJ/THR/A000000545. | 12-06-2025 రూ. 8,39,959/- (రూపాయలు ఎనిమిది లక్షల ముప్పై తొమ్మిది వేల తొమ్మిది వందల యాభై తొమ్మిది మాత్రమే) | 15-10-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): ఎస్.ఆర్.ఓ. ఆలమూరు పరిధి, తూర్పు గోదావరి జిల్లా, ఆలమూరు మం॥, చోపెల్ల గ్రామం మరియు పంచాయతీ వద్ద ఆర్.ఎస్.నెం. 270/1బిలో 290 చు॥గు॥ల భూమి విస్తీర్ణము గలు గ్రౌండ్ ఫ్లోర్‌తో నిర్మించబడిన భూమి మరియు ఆర్‌సిసి భవనము పాత డోర్ నెం. 2-323, కొత్త డోర్ నెం. 2-350 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: దరఖాస్తుదారు భూమి, దక్షిణం: పి. వెంకట రావ్‌కు చెందిన భూమి, పడమర: నేషనల్ హైవే రోడ్డు, ఉత్తరం: ఎస్. కనకయ్య కు చెందిన భూమి. | | |
| 13 | 1. శ్రీ అరుణ్‌కుమార్ లాగు ...రుణగ్రహీత, 2. శ్రీమతి బుల్లమ్మ లాగు ...సహ-రుణగ్రహీత, నివాసం; డి.నెం. 5-3-128, పేరంపేట రోడ్, హెచ్ పోస్ట్ ఆఫీస్ దగ్గర, జగ్గారెడ్డిగూడెం, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్. రుణ ఖాతా నెంబు. AP/RAJ/RJDR/A000000195. | 12-06-2025 రూ. 7,61,920/- (రూపాయలు ఏడు లక్షల అరవై ఒక్క వేల తొమ్మిది వందల ఇరవై మాత్రమే) | 14-10-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): ఏలూరు జిల్లా, జంగారెడ్డి గూడెం మండలం, జంగారెడ్డి గూడెం సబ్ రిజిస్ట్రార్, జంగారెడ్డి గూడెం మునిసిపాలిటీ, జంగారెడ్డి గూడెం, ఆర్.ఎస్. నెం. 298/3, డోర్ నెం. 5-3-128 దగ్గర, విస్తీర్ణం 145.2 చు॥గు॥ల స్థలం, దానిపై ఆర్‌సిసి భవనం యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: పంచాయతీ రోడ్డు, దక్షిణం: మార్గము, పడమర: వేమూరి ప్రసాద్ ఇల్లు, స్థలం, ఉత్తరం: కలపల మహాలక్ష్మి ఇల్లు, స్థలం. | | |

ప్రదేశం: ఆంధ్రప్రదేశ్, తేది: 17.10.2025,
(అధీకృత అధికారి) - హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

# సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యేకి ధన్యవాదాలు

### బిఆర్ఎస్ పార్టీ మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ లావుడ్యా పూర్ణ



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, అక్టోబర్16(నినాదం):**దశాబ్దాల తరబడి కొత్తగూడెం ముర్రేడు బ్రిడ్జి కాలంతో సంబంధం లేకుండా రోడ్డుపై పడ్డ గుంతలతో ఎంతోమంది పాదచారులకు, ద్విచక్ర వాహనదారులు, ప్రయాణికులు అనేక ఇబ్బందులు పడుతున్న విషయం అందరికీ తెలిసిందే. ఈ సమస్యను పరిష్కరించాలని కోరుతూ బిఆర్ఎస్ పార్టీ లక్ష్మీదేవిపల్లి మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ లావుడ్యా పూర్ణ మూడు రోజుల క్రితం ప్రాణాలు పోయేదాకా పట్టించుకోరా అంటూ సామాన్య ప్రజల్లో ఒకడిగా నిరసన తెలిపారు. ఈ నిరసనకు కొత్తగూడెం, లక్ష్మీదేవిపల్లి మండల ప్రజానీకం సైతం మద్దతు తెలిపారు. ఈ విషయంపై స్పందించి స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సాంబశివరావు అధికారులను అప్రమత్తం చేసి రోడ్డుపైన పడిన గుంతల మరమ్మతులు రెండు రోజులుగా చేపిస్తున్న నేపథ్యంలో వారికి బాధ్యత కలిగిన ప్రతిపక్షంగా బిఆర్ఎస్ పార్టీ తరఫున లక్ష్మీదేవి పల్లి మండల ప్రజల తరఫున ధన్యవాదాలు తెలియజేశారు.

## రాజస్థాన్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

ఈ ఘటనపై పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గూడమలానీ తహసీల్‌లోని డాబర్ గ్రామానికి చెందిన ఐదుగురు యువకులు పని నిమిత్తం సింధారీకి వెళ్లారు. పని ముగించుకుని అర్ధరాత్రి దాటాక తమ స్కార్పియో వాహనంలో ఇంటికి తిరుగు ప్రయాణమయ్యారు. వారి గమ్యస్థానానికి ఇంకా 30 కిలోమీటర్ల దూరంలో ఉండగా, సింధారీ పోలీస్ స్టేషన్ పరిధిలోని సదా గ్రామ సమీపంలో మెగా హైవేపై ఎదురుగా వస్తున్న ఓ ట్రైలర్‌ను వారి కారు బలంగా ఢకొ?ట్టింది. ప్రమాదం జరిగిన తీరు ఎంత తీవ్రంగా ఉందంటే, ఢకొ?న్న వెంటనే కారులో పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. దీంతో లోపల ఉన్నవారు బయటకు వచ్చే అవకాశం లేకుండా పోయింది. ఈ ఘటనలో మోహన్ సింగ్ (35), శంభు సింగ్ (20), పంచారామ్ (22), ప్రకాశ్ (28) అనే నలుగురు యువకులు తీవ్రమైన గాయాలతో అక్కడికక్కడే మంటల్లో కాలిపోయి మరణించారు. కారు నడుపుతున్న దిలీప్ సింగ్ ప్రాణాలతో బయటపడ్డాడు. అతడికి తీవ్ర గాయాలు కావడంతో స్థానిక ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం అతని పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు.

## రైల్లో ప్రయాణికురాలిపై అత్యాచారం

గుంటూరు, :

రైల్లో ప్రయాణికురాలిపై అత్యాచారం చేసిన నిందితుడిని రైల్వే పోలీసులు అరెస్టు చేశారు. రెండు రోజుల క్రితం గుంటూరు స్టేషన్‌కు చేరుకున్న సంత్రగాచి స్పెషల్ రైలులోని మహిళా బోగీలో ఈ ఘటన చోటు చేసుకుంది. దీనిపై కేసు నమోదు చేసిన పోలీసులు.. సీసీ కెమెరాల సాయంతో నిందితుడిని గుర్తించారు. తెనాలి స్టేషన్‌లో గుంటూరు రైల్వే పోలీసులు నిందితుడిని పట్టుకున్నారు. ఓ మహిళ సోమవారం రాజమహేంద్రవరం రైల్వే స్టేషన్‌లో సంత్రగాచి స్పెషల్ రైలు మహిళా బోగీలో ఎక్కారు. గుంటూరు వచ్చేసరికి ఆ భోగీలో ప్రయాణికులు ఎవరూ లేరు. ఆమె మాత్రమే మిగిలారు. రన్నింగ్ ట్రైన్‌లో మహిళ భోగికి ప్రవేశించాడు. కొద్దిసేపటికే తలుపు మూసివేసి ఆమెను కత్తితో బెదిరించాడు. ఆమె వద్ద ఉన్న రూ.5,600, సెల్‌ఫోన్, హ్యాండ్‌బ్యాగును లాక్కొని దాడి చేసి అత్యాచారానికి పాల్పడ్డాడు. పెదకూరపాడులో ఫలకనామ ఎక్రెప్రెస్ క్రాసింగ్ కోసం రైలును నిలిపివేశారు. అదే అదునుగా పెదకూరపాడు రైల్వే స్టేషన్ దిగి పారిపోయాడు. మంగళవారం రైలు చర్లపల్లి స్టేషన్‌కు చేరుకున్న అనంతరం బాధితురాలు సికింద్రాబాద్ జీఆర్పీ పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి నడికుడి జీఆర్పీ పోలీసులకు బదిలీ చేశారు దీంతో రంగంలోకి దగిన పోలీసులు దర్యాప్తు చేపట్టి నిందితుడుని పట్టుకున్నారు.

## మావోయిస్టులకు వరుస ఎదురుదెబ్బలు

2026 మార్చి 31 నాటికి నక్సలిజాన్ని సమూలంగా నిర్మూలించేందుకు తాము కట్టుబడి ఉన్నామని పునరుద్ఘాటించారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్'లో సుదీర్ఘ పోస్టు పెట్టారు. నిన్న ఛత్తీస్‌గఢ్‌లో 27మంది మహారాష్ట్రలో 61 మంది జనజీవన స్రవంతిలోకి వచ్చారన్నారు. దీంతో రెండు రోజుల వ్యవధిలో 258 మంది లొంగిపోయారన్న అమిత్ షా.. నక్సలిజంపై పోరులో ఇదో పెద్ద విజయమన్నారు. భారత రాజ్యాంగంపై తమ విశ్వాసాన్ని ప్రకటిస్తూ హింసను త్యజించాలనే వీరి నిర్ణయాన్ని అభినందిస్తున్నట్లు అమిత్ షా తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం వామపక్ష తీవ్రవాదాన్ని అంతం చేసేందుకు చేస్తున్న ప్రయత్నాల ఫలితాలను ఇది ప్రతిబింబిస్తుందన్నారు. తమ విధానం స్పష్టంగా ఉందన్న అమిత్ షా.. లొంగిపోయేవారిని స్వాగతిస్తామని.. ఇంకా తుపాకీతో ఉద్యమం కొనసాగించాలను కొనేవారు భద్రతా దళాల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. నక్సలిజం మార్గంలో ఇంకా కొనసాగుతున్న వారు ఆయుధాలను విడిచిపెట్టి జనజీవన స్రవంతిలో చేరాలని మరోసారి విజ్ఞప్తి చేశారు. ఒకప్పుడు వామపక్ష తీవ్రవాద స్థావరాలుగా ఉన్న ఛత్తీస్‌గఢ్‌లోని అబూజ్‌మడ్, ఉత్తర బస్తర్‌లు విముక్తిపొందిన ప్రాంతాలుగా ప్రకటించడం సంతోషదాయకమని తెలిపారు. ఇప్పుడు దక్షిణ బస్తర్‌లో నక్సలిజం జాడ ఉందని.. దీన్ని భద్రతా దళాలు త్వరలో తుడిచిపెడతాయని పేర్కొన్నారు. ఛత్తీస్‌గఢ్‌లో భాజపా సర్కార్ ఏర్పాడిన తర్వాత జనవరి 2024 నుంచి 2,100 మంది మావోయిస్టులు లొంగిపోగా, 1785మందిని అరెస్టు చేశారని తెలిపారు. 477 మందిని భద్రతాదళాలు నిర్మూలించాయని తెలిపారు. లొంగిపోయిన వారిలో సతీష్ అలియాస్ టి. వాసుదేవరావు సహా 10 మంది సీనియర్ మావోయిస్టులు ఉన్నట్లు సమాచారం. లొంగిపోయిన వారి జాబితాలో రాణిత, భాస్కర్, నీలా అలియాస్ నందే, దీపక్ పాలో సహా పలువురు ఉన్నారు. వీరిలో వాసుదేవరావు తలపై రూ.కోటి రివార్డు ఉండగా.. మరికొందరిపై లక్షల్లో రివార్డులు ఉన్నట్లు తెలుస్తోంది.

## బెయిల్ షరతులు ఉల్లంఘించిన జగన్

ఈ నేపథ్యంలో వైఎస్ జగన్ పర్యటనకు ఇచ్చిన అనుమతిని రద్దు చేయాలని కోర్టుకు సీబీఐ విజ్ఞప్తి చేసింది. అందుకు కౌంటర్ దాఖలు చేయాలని జగన్ తరపు న్యాయవాదికి సీబీఐ కోర్టు ఆదేశించింది. ఈ కౌంటర్‌పై సీబీఐ కోర్టు ఈ రోజు అంటే.. గురువారం విచారణ చేపట్టనుంది. అక్టోబర్ 1 నుంచి 30వ తేదీ మధ్య.. 15 రోజుల పాటు ఐరోపా పర్యటనకు వెళ్తున్నాననీ.. అందుకు అనుమతించాలంట సీబీఐ కోర్టులో వైసీపీ అధినేత వైఎస్ జగన్ పిటిషన్ దాఖలు చేశారు. విదేశాలకు వెళ్లే ముందు తన ఫోన్ నెంబర్, ఈమెయిల్ ఐడీ సహా పర్యటన వివరాలను సమర్పించాలని షరతులు విధిస్తూ సీబీఐ కోర్టు అనుమతి మంజూరు చేసింది. అయితే కోర్టుకు వైఎస్ జగన్ ఇచ్చిన ఫోన్ నెంబర్ ఆయనది కాదని సీబీఐ పరిశీలనలో వెల్లడైంది. ఈ నేపథ్యంలో బెయిల్ షరతులను వైఎస్ జగన్ ఉల్లంఘించిన అంశాన్ని కోర్టు దృష్టికి సీబీఐ తీసుకు వెళ్లింది. వేరే నెంబర్ కోర్టుకు సమర్పించడంపై అభ్యంతరం వ్యక్తం చేసింది. దీంతో వైఎస్ జగన్ విదేశీ పర్యటనను రద్దు చేయాలంటూ హైదరాబాద్‌లోని సీబీఐ ప్రధాన కోర్టులో మెమో దాఖలు చేసింది. ఈ మెమోపై ఇటీవల న్యాయమూర్తి విచారణ చేపట్టారు. అందులో భాగంగా జగన్ తరపు న్యాయవాదికి కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది. ఈ కౌంటర్‌పై ఈ రోజు విచారణ జరగనుంది.

## ఎయిర్ ఇండియా విమాన ప్రమాదం

### న్యాయస్థానం పర్యవేక్షణలో దర్యాప్తు

### సుప్రీంను కోరిన పైలట్ సుమీత్ సభర్వాల్ తండ్రి

న్యూఢిల్లీ, నినాదం:

ఈ ఏడాది జూన్‌లో అహ్మదాబాద్‌లో చోటుచేసుకున్న ఘోర విమాన ప్రమాదం ఘటనలో 260 మంది మృతి చెందారు. ప్రధాన పైలట్ కెప్టెన్ సుమీత్ సభర్వాల్, కో`పైలట్ క్లైవ్ కుందర్ కూడా మరణించిన వారిలో ఉన్నారు. తాజాగా ఈ కేసులో న్యాయస్థానం పర్యవేక్షణలో దర్యాప్తు కోరుతూ.. సుమీత్ సభర్వాల్ తండ్రి పుష్కరాజ్ సభర్వాల్ సుప్రీం కోర్టును ఆశ్రయించారు. భారత పైలట్ల సమాఖ్య సైతం ఈమేరకు పిటిషన్ దాఖలు చేసింది. పైలట్‌గా సభర్వాల్‌కు విస్తృత అనుభవం ఉందని, 30 ఏళ్ల కెరీర్‌లో ఒక్క మచ్చ కూడా లేదని ప్రస్తావించారు. ఈ నేపథ్యంలో సుప్రీం కోర్టు విశ్రాంత జడ్జి నేతృత్వంలో.. స్వతంత్ర నిపుణుల కమిటీతో న్యాయ పర్యవేక్షణలో దర్యాప్తు చేయించాలని డిమాండ్ చేశారు. జూన్ 12న అహ్మదాబాద్ నుంచి లండన్ బయల్దేరిన ఎయిరిండియా విమానం టేకాఫ్ అయిన వెంటనే కూలిపోయింది. ఈ ప్రమాదంపై ఏఏఐబీ జులైలో తన ప్రాథమిక నివేదికను విడుదల చేసింది. రెండు ఇంజిన్లకు ఇంధన సరఫరా నిలిచిపోవడంవల్లే విమానం కూలిపోయిందని పేర్కొంది. ఇంధన సరఫరాను ఎందుకు ఆపావని ఒక పైలట్ ప్రశ్నించగా.. తాను ఆపలేదని మరో పైలట్ సమాధానమివ్వడం కాక్‌పిట్ వాయిస్ రికార్డర్‌లో నమోదైందని తెలిపింది. ఇదికాస్త పైలట్ల లోపం ఉందనే ఊహాగానాలకు దారితీసింది. ఈ నివేదికను పైలట్ సంఘాలు తీవ్రంగా విమర్శించాయి.

# బిసి రిజర్వేషన్లపై వెనక్కి తగ్గేది లేదు

మొదటిపేజీ తరువాయి



రెండు రోజుల్లో న్యాయ నిపుణుల అభిప్రాయాలతో నివేదిక ఇవ్వాలని అధికారులకు సీఎం రేవత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ఈ విషయంలో వెనక్కి తగ్గేది లేదని, ముందుకు వెళ్లాలని కెబినేట్‌లో నిర్ణయించారు. ఇకపోతే స్థానిక ఎన్నికల్లో ముగ్గురు పిల్లలు ఉంటే పోటీచేయకుండా తీసుకున్న నిర్ణయాన్ని ఎత్తివేస్తూ కేబినేట్ ఆమోదించింది. సిఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన గురువారం సచివాలయంలో జరిగిన కేబినేట్‌లోకీలక నిర్ణయాలు తీసుకున్నారు. వివరాలను సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మీడియాకు వివరించారు. ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు కావస్తున్నందున డిసెంబరు 1 నుంచి 9వ తేదీ వరకు ప్రజాపాలన `ప్రజా విజయోత్సవాలు నిర్వహించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. ప్రజా ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లయిన సందర్భంగా ఉత్సవాలు నిర్వహించాలని మంత్రివర్గ సమావేశంలో నిర్ణయించారు. ప్రధానంగా బీసీ రిజర్వేషన్లు, రైతు భరోసా, మైనింగ్ కొత్త పాలసీ, మెట్రో ఫేజ్`2 టెండర్లపై చర్చించారు. మెట్రో ఫేజ్`2పై సమావేశంలో ఓ నిర్ణయం తీసుకున్నారు. దీనికి సిఎస్ అధ్యక్షతన కేబినేట్ సబ్‌కమిటీ వేశారు. అయితే, కేబినెట్ భేటీకి మంత్రి కొండా సురేఖ హాజరు కాలేదు. తన ఇంటికి పోలీసులు రావడంపై ఆగ్రహంగా ఉన్నారు మంత్రి కొండా సురేఖ. ఈ నేపథ్యంలోనే కేబినెట్ భేటీకి రాకూడదని మంత్రి సురేఖ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. అలాగే, జయశంకర్ వర్సిటీకి మూడు కొత్త వ్యవసాయ కళాశాలలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. వ్యవసాయ కళాశాలలు లేని ఉమ్మడి నల్లగొండ, నిజామాబాద్, వికారాబాద్ జిల్లాల్లో ఈ విద్యా సంవత్సరం నుంచి ప్రారంభించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అలాగే,ఆర్ అండ్ బీ హ్యామ్ రోడ్లకు కేబినెట్ ఆమోదం తెలిపింది. రూ.10,500 కోట్లతో నిర్మించే 5500 కిలోమీటర్ల హ్యామ్ రోడ్లకు కేబినెట్ ఆమోదించింది. త్వరలో టెండర్లు పిలవాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. స్థానిక ఎన్నికల్లో పోటీకి ఇద్దరు పిల్లలు నిబంధనపై తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. ఇద్దరు పిల్లల నిబంధన తొలగించాలని మంత్రివర్గం నిర్ణయించింది. పలు రంగాలకు భూ కేటాయింపులు జరిపేందుకు కేబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. మద్దతు ధరతో పాటు సన్నవడ్లకు బోనస్ కూడా ఇస్తామన్నారు. వరి రికార్డు స్థాయిలో పండిరదని, దానిని పూర్తిగా కొనుగోలు చేస్తామని అన్నారు. 'రాష్ట్రంలో కొత్తగా 3 వ్యవసాయ కళాశాలల ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. నల్సార్‌లో స్థానిక విద్యార్థులకు 50శాతం సీట్లు ఇవ్వాలని కేబినెట్ తీర్మానించింది. నల్సార్ వర్సిటీకి గతంలో ఇచ్చిన దానికంటే అదనంగా 7 ఎకరాలు ఇస్తాం. రైతులు పండిరచిన ధాన్యం మొత్తం కొనుగోలు చేయాలని నిర్ణయించాం. కేంద్రం కొనుగోలు చేసినా.. చేయకపోయినా మా ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది. మెట్రో రెండో దశను క్షుణ్ణంగా పరిశీలించేందుకు సీఎస్ ఛైర్మన్‌గా కమిటీ ఏర్పాటు చేశామని మంత్రి పొంగులేటి తెలిపారు.

### బీసీ రిజర్వేషన్లపై ప్రభుత్వానికి దక్కని ఊరట

హైకోర్టు ఈ నెల 9న జారీచేసిన మధ్యంతర ఉత్తర్వులను సవాల్‌చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం 13వ తేదీన పిటిషన్ దాఖలుచేసింది. అత్యవసర పరిస్థితుల దృష్ట్యా 16, 17వ తేదీల్లో ఏదో ఒకరోజు ఈ అంశంపై విచారించాలని మంగళవారం సుప్రీంకోర్టు రిజిస్ట్రార్ ముందు మెన్షన్ చేసింది. రాష్ట్ర ప్రభుత్వం కోరినట్లుగానే రిజిస్ట్రీ ఈ కేసును గురువారం విచారణ జాబితాలో చేర్చింది. అయితే సుప్రీంకోర్టు దీనిపై విచారణకు నిరాకరించింది. ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహతాతో కూడిన ధర్మాసనం గురువారం విచారణ జరిపింది. రాష్ట్ర ప్రభుత్వం తరపున అభిషేక్ సింఘ్వీ వాదనలు వినిపించారు. రిజర్వేషన్లు 50 శాతం మించొద్దనే అభిప్రాయం సరికాదన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో కులగణన సర్వే జరిగిందని, ప్రభుత్వం ఇంటింటి సర్వే చేసి లెక్క తేల్చిందని సర్వోన్నత న్యాయస్థానంకు వివరించారు. రిజర్వేషన్ల పెంపుపై అసెంబ్లీలో అన్ని పార్టీలు ఏకాభిప్రాయం వ్యక్తం చేశాయని, 3 నెలలు దాటినా బిల్లుపై గవర్నర్ నిర్ణయం తీసుకోలేదని అభిషేక్ సింఘ్వీ వాదించారు. రిజర్వేషన్లు 50 శాతం మించొద్దన్న తీర్పులు స్పష్టంగా ఉన్నాయని, కృష్ణమూర్తి జడ్జిమెంట్ ఈ విషయాన్ని స్పష్టంగా చెప్పిందని ప్రతివాది లాయర్ వాదనలు బలంగా వినిపించారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన స్పెషల్ లీవ్ పిటిషన్‌ను సుప్రీంకోర్టు తిరస్కరించింది. హైకోర్టులో పెండిరగ్‌లో ఉండటంతో విచారణకు స్వీకరించలేమని స్పష్టం చేసింది. కావాలనుకుంటే పాత రిజర్వేషన్ల ఆధారంగా స్థానిక ఎన్నికలకు వెళ్లవచ్చని పేర్కొంది. సుప్రీంకోర్టు నిర్ణయంతో రాష్ట్ర ప్రభుత్వం తదుపరి తీసుకునే చర్యలపై అందరిలో ఉత్కంఠ నెలకొంది. కేబినెట్ భేటీలో ఈ అంశంపై చర్చించే అవకాశాలు ఉన్నాయి.

# కులగణన సర్వేకు నారాయణమూర్తి దంపతులు దూరం

## ఎలాంటి సర్వేతో తమవద్దకు రావద్దని తెలిపినట్లు సమాచారం

బెంగళూరు, నినాదం:

కర్ణాటక ప్రభుత్వం ఇటీవల చేపట్టిన సామాజిక, ఆర్థిక సర్వేకు దూరంగా ఉండాలని, అందులో తాము పాల్గొనబోమని ఇన్ఫోసిస్ నారాయణమూర్తి దంపతులు స్పష్టం చేసినట్లు సమాచారం. సర్వేలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రతి ఇంటికి వెళ్లి సిబ్బంది వివరాలు సేకరిస్తున్నారు. అయితే, ఈ సర్వే లో తాము పాల్గొనబోమని ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు నారాయణమూర్తి దంపతులు చెప్పినట్లు తెలుస్తోంది. తాము వెనకబడిన వర్గానికి చెందిన వ్యక్తులం కాదని వారు అధికారులతో తెలిపినట్లు సమాచారం. ఈ మేరకు పలు ఆంగ్ల మీడియా కథనాలు వెల్లడిరచాయి. సామాజిక, ఆర్థిక గణనలో భాగంగా బెంగళూరులోని జయానగర్‌లోని నారాయణమూర్తి నివాసానికి ఇటీవల సిబ్బంది వెళ్లారు. అయితే తమ వివరాలు చెప్పేందుకు నారాయణమూర్తి, ఆయన సతీమణి, రాజ్యసభ ఎంపీ సుధామూర్తి నిరాకరించినట్లు తెలుస్తోంది. మా నివాసంలో ఎలాంటి సర్వే నిర్వహించొద్దు. మేం వెనకబడిన సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులం కాదు. అందువల్ల ఈ సర్వేలో పాల్గొనాల్సిన అవసరం లేదని వారు చెప్పారని తెలుస్తోంది. ఇదే విషయాన్ని వారు సర్వే పత్రంపై రాసి సంతకాలు చేసినట్లు సదరు కథనాలు పేర్కొన్నాయి. తమ ఇంట్లో ఈ సర్వే చేయడం వల్ల ప్రభుత్వానికి ఏ ఉపయోగం ఉండబోదని పేర్కొంటూ నారాయణమూర్తి దంపతులు స్వీయ ధ్రువీకరణ పత్రాలను కూడా సమర్పించినట్లు సమాచారం. కాగా.. ఈ పరిణామాలపై కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ స్పందించారు. సర్వేలో పాల్గొనాలని తాము ఎవరినీ బలవంతం చేయడం లేదని ఆయన పేర్కొన్నారు. ఇది పూర్తిగా స్వచ్ఛందంగా చేపడుతున్న గణన అని స్పష్టంచేశారు. సెప్టెంబరు 22 నుంచి రాష్ట్రంలో ఈ సర్వే జరుగుతోంది. దీని కింద రాష్ట్ర జనాభాకు సంబంధించి సామాజిక, ఆర్థిక, విద్య, కుల వివరాలను సేకరించనున్నారు. ఇందుకోసం మొత్తంగా 60 ప్రశ్నలను రూపొందించారు. ఈ గణన కోసం రూ.420 కోట్ల వరకు ఖర్చు పెట్టనున్నట్లు అంచనాలున్నాయి.ఈ సర్వేపై కర్ణాటకలో పెద్దఎత్తున వ్యతిరేకతలు వచ్చాయి. హైకోర్టులోనూ పలు పిటిషన్లు దాఖలయ్యాయి. వాటిని న్యాయస్థానం తోసిపుచ్చింది. సామాజిక, ఆర్థిక సర్వేను అడ్డుకోలేమని చెప్పింది. అయితే, బలవంతంగా వ్యక్తిగత వివరాలు సేకరించరాదని, సిబ్బంది ప్రతి ఇంటినీ సందర్శించాలని సూచించింది. కోర్టు ఉత్తర్వుల నేపథ్యంలోనే నారాయణమూర్తి దంపతులు సర్వేకు దూరంగా ఉన్నట్లు తెలుస్తోంది.

# వ్యూస్, లైక్స్‌తో సోషల్ మీడియాలో ఫేమస్

వ్యూస్ మాయలో విలువలు మరిచిపోతే ఎలా ?
చిన్నారుల భవిష్యత్‌ను పణంగా పెట్టడం సమంజసమా
చిన్నారులతో అసభ్యకరమైన కంటెంట్ ఉంటే నేరం
ఇలాంటి వాటిని తొలగించండి..భవిష్యత్‌లో పెట్టకండి
లేదంటే చట్టప్రకారం చర్యలు తప్పవని సిపి సజ్జన్నార్ హెచ్చరిక

**హైదరాబాద్, నినాదం:**



వ్యూస్ మాయలో పడి విలువలు మరిచిపోతే ఎలా అని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ యూ ట్యూబర్లను ప్రశ్నించారు. వ్యూస్, లైక్స్‌తో సోషల్ మీడియాలో ఫేమస్ అయ్యేందుకు చిన్నారుల భవిష్యత్‌ను పణంగా పెట్టడం ఎంతవరకు సమంజసమని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. మైనర్లతో కొన్ని యూట్యూబ్ ఛానళ్లు చేస్తున్న ఇంటర్వ్యూలను ఉద్దేశిస్తూ ఎక్స్‌లో సజ్జనార్ పోస్ట్ పెట్టారు. చిన్నారులతో అసభ్యకరమైన కంటెంట్ చేస్తూ సభ్య సమాజానికి ఏం సందేశం ఇస్తున్నారని నిలదీశారు. చిన్నారులు, యువతకి స్ఫూర్తినిచ్చే, ఆదర్శంగా నిలిచే వ్యక్తులను ఇంటర్వ్యూలు చేసి సమాజాభివృద్ధికి దోహదం చేయండి. అంతేకానీ.. ఇలాంటి వీడియోలు వారితో చేసి పిల్లలను పెడదోవ పట్టించవద్దు. గుర్తు పెట్టుకోండి.. ఇది బాలల హక్కుల ఉల్లంఘనే కాదు.. చట్టరీత్యా నేరం. ఇటువంటి చర్యలు పోక్సో, జువైనల్ జస్టిస్ చట్టాలను ఉల్లంఘించడమే అవుతుందని హెచ్చరించారు. పిల్లలను ఇలాంటి కంటెంట్‌లో భాగం చేయడం వారిని వేధించడం కిందికే వస్తుంది. మైనర్లతో ఈ తరహా కంటెంట్ చేసే వారిపట్ల పోలీస్‌శాఖ కఠినంగా వ్యవహరిస్తుంది. బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటుంది. తక్షణమే వీటిని తొలగించుకున్నా.. భవిష్యత్తులో ఇలాంటి కంటెంట్ అప్‌లోడ్ చేసినా చట్టప్రకారం కేసులు నమోదు చేస్తాం అని కూడా హెచ్చరించారు. సోషల్ మీడియాలో ఇలాంటి వీడియోలు మీ దృష్టికి వస్తే వెంటనే రిపోర్టు చేయండి. స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వండి. హెల్ప్‌లైన్ నంబర్ 1930కి గానీ.. జాతీయ సైబర్ క్రైమ్ పోర్టల్ లో ఫిర్యాదు చేయండని సూచించారు. తల్లిదండ్రులుగా పిల్లలను పెంచడం మాత్రమే కాదు.. వారి బాల్యం, మానసిక ఆరోగ్యం, భవిష్యత్తును కాపాడటం కూడా మీ బాధ్యతే అనే విషయం మరిచిపోవద్దని సజ్జనార్ పేర్కొన్నారు.

# నిమిషప్రియ కేసులో స్టే కొనసాగుతోంది

## మరణశిక్ష అమలుపై సుప్రీంకు కేంద్రం వివరణ

న్యూఢిల్లీ, నినాదం:

యెమెన్‌లో మరణశిక్షను ఎదుర్కొంటున్న భారత నర్సు నిమిష ప్రియకు శిక్ష అమలుపై స్టే కొనసాగుతోందని గురువారం సుప్రీంకోర్టుకు కేంద్రప్రభుత్వం వెల్లడిరచింది. తీవ్రమైన పరిణామాలు ఏమీ జరగలేదని తెలిపింది. ఈ భారతీయ నర్సును కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం దౌత్యమార్గాలను ఉపయోగించేలా ఆదేశించాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు విచారిస్తోంది. తాజాగా ఆ మరణశిక్ష గురించి ప్రశ్నించింది. ఆమెకు చట్టపరమైన సహకారం అందిస్తోన్న 'సేవ్ నిమిషప్రియ ఇంటర్నేషనల్ యాక్షన్ కౌన్సిల్' తరపు న్యాయవాది స్పందిస్తూ.. శిక్ష అమలుపై స్టే కొనసాగుతోందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం తరపున అటార్నీ జనరల్ వెంకటరమణి మాట్లాడుతూ.. ప్రస్తుతం ఈ కేసులోకి కొత్త మధ్యవర్తి వచ్చారు. ఇప్పటివరకు మంచి విషయం ఏంటంటే.. తీవ్రమైన పరిణామాలు చోటుచేసుకోకపోవడమేనని వెల్లడిరచారు. ఈ వాదనలు విన్న అత్యున్నత న్యాయస్థానం కేసును జనవరికి వాయిదా వేసింది. అయితే ఏవైనా అత్యవసర పరిస్థితులు ఉంటే.. ముందస్తు లిస్టింగ్ కోసం దరఖాస్తు చేసుకునే వెసులుబాటు కల్పించింది. నిమిష ప్రియ నర్సింగ్ కోర్సు పూర్తిచేసిన తర్వాత 2008లో యెమెన్ వెళ్లి అక్కడే ఉద్యోగంలో చేరారు. ఆ దేశ నిబంధనల ప్రకారం స్థానిక వ్యక్తి తలాల్ అదిబ్ మెహది భాగస్వామ్యంతో అల్‌అమన్ మెడికల్ కౌన్సిల్ సెంటర్‌ను ప్రారంభించారు. తర్వాత ఆ వ్యక్తి ప్రియను వేధించి, పాస్‌పోర్ట్, ఇతర పత్రాలను లాక్కొన్నాడన్న ఆరోపణలు ఉన్నాయి. 2016లో అతడిపై ప్రియ పోలీసులకు కూడా ఫిర్యాదు చేసింది. కానీ, వారు ఆమెను పట్టించుకోలేదు. దీంతో 2017లో మెహదికి మత్తుమందు ఇచ్చి అతడి వద్ద ఉన్న తన పాస్‌పోర్టును స్వాధీనం చేసుకోవాలని భావించింది. కానీ, ఆ డోస్ ఎక్కువకావడంతో అతడు చనిపోయాడు. ఆ తర్వాత మృతదేహాన్ని ఓ వాటర్ ట్యాంక్‌లో పారేసింది. చివరికి అక్కడినుంచి సౌదీకి వెళ్లిపోతుండగా.. సరిహద్దుల్లో ఆమెను అరెస్టు చేసి, మరణశిక్ష విధించారు. భారత ప్రభుత్వం, మత పెద్దల ప్రయత్నాలతో ప్రస్తుతానికి ఆ శిక్ష అమలు వాయిదాపడింది.

# మీడియాకు ఎక్కి రచ్చ చేయవద్దు

## కొండాసురేఖకు మీనాక్షి సున్నిత హెచ్చరిక

హైదరాబాద్, నినాదం:

తెలంగాణ మంత్రి కొండా సురేఖతో ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్ ఫోన్‌లో మాట్లాడారు. మీడియా ముందుకు వెళ్లవద్దని కొండా సురేఖకు ఆమె సూచించారు. కూర్చొని మాట్లాడదామని మీనాక్షి నటరాజన్ చెప్పినట్లు సమాచారం. మంత్రి కొండా సురేఖ ఓఎస్డీగా ఉన్న సుమంత్‌ను ఆ బాధ్యతల నుంచి ఇటీవల తప్పించిన విషయం తెలిసిందే. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని సిమెంటు కంపెనీల యాజమాన్యాలను ఆయన బెదిరించినట్లు ప్రభుత్వం దృష్టికి రావడంతో గట్టిగా వ్యవహరించాలని నిర్ణయించినట్లు సమాచారం. ఈ పరిణామాల నేపథ్యంలో హైదరాబాద్‌లో కొండా సురేఖ ఇంటికి పోలీసులు వెళ్లారు. సురేఖ నివాసంలో ఆమె మాజీ ఓఎస్డీ సుమంత్ ఉన్నారన్న సమాచారంతో మఫ్టీలో ఉన్న పోలీసులు అక్కడికి చేరుకున్నారు. మంత్రి కుమార్తె సుస్మిత వారిని ప్రశ్నించారు.

# జివిఎస్టీ సంస్కరణలతో పేదలకు మేలు

మొదటిపేజీ తరువాయి

రాష్ట్రవ్యాప్తంగా పలుచోట్ల నిర్మించిన, నిర్మించబోతున్న రూ.13,429 కోట్ల విలువైన ప్రాజెక్టులకు ప్రధాని నరేంద్రమోదీ వర్చువల్‌గా ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ .. ఆత్మగౌరవం, సంస్కృతికి నిలయంగా ఆంధ్రప్రదేశ్ ఉందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. సైన్స్, ఆవిష్కరణల కేంద్రంగా ఆంధ్రప్రదేశ్ ఉంది. ఏపీలో అనంత అవకాశాలతో పాటు యువతకు అపార శక్తి ఉంది. అహోబిలం నర్సింహస్వామి, మహానంది ఈశ్వరుడికి నమస్కరిస్తున్నా. మంత్రాలయం రాఘవేంద్ర స్వామి అందరినీ ఆశీర్వదించాలని కోరుతున్నా. జ్యోతిర్లింగం సోమనాథుడి నేల అయిన గుజరాత్‌లో నేను జన్మించాను. విశ్వనాథుడి భూమి అయిన కాశీకి సేవ చేసే అవకాశం లభించింది. ఇవాళ శ్రీశైలం మల్లికార్జునస్వామి ఆశీస్సులు పొందానని అన్నారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్ రూపంలో ఏపీకి శక్తిమంతమైన నాయకత్వం ఉంది. ఏపీకి కేంద్ర ప్రభుత్వం పూర్తి మద్దతు ఉంది. 16 నెలలుగా రాష్ట్రంలో అభివృద్ధి శరవేగంగా జరుగుతోంది. డబుల్ ఇంజిన్ సర్కారు ఆధ్వర్యంలో రాష్ట్రం అపూర్వ ప్రగతి సాధిస్తోంది. దిల్లీ, అమరావతి వేగంగా అభివృద్ధి పథంలో సాగుతున్నాయి. 2047 నాటికి మన దేశం.. వికసిత్ భారత్‌గా మారుతుంది. 21వ శతాబ్దం.. 140 కోట్ల భారతీయుల శతాబ్దం అని ప్రధాని మోదీ అన్నారు. ప్రాజెక్టుల వల్ల రాష్ట్రంలో కనెక్టివిటీ బలోపేతం అవుతుంది. ప్రాజెక్టులతో పరిశ్రమలకు ఊతంతో పాటు జీవన ప్రమాణాలు మెరుగవుతాయి. ఏ దేశమైనా, రాష్ట్రమైనా అభివృద్ధి చెందాలంటే ఇంధన భద్రత కీలకం. ట్రాన్స్‌మిషన్ ప్రాజెక్టులతో దేశం ఇంధన సామర్థ్యం పెరుగుతుంది. గూగుల్ ఏఐ డేటా సెంటర్ ద్వారా సబ్ సీ గేట్‌వేగా ఏపీ మారుతుంది. ఈ ప్రాజెక్టు విశాఖను ఏఐ, కనెక్టివిటీ హబ్‌గా మారుస్తుంది. దీని ద్వారా భారత్‌తో పాటు యావత్ ప్రపంచానికి సేవలు అందుతాయి. భారత్ అభివృద్ధికి ఏపీ అభివృద్ధి చాలా అవసరం. అలాగే ఏపీ అభివృద్ధికి.. రాయలసీమ అభివృద్ధి అంతే అవసరం. ఈ ప్రాజెక్టులు రాయలసీమ లోని ప్రతి జిల్లాలో ఉద్యోగాలు సృష్టిస్తాయి. రాయలసీమ ప్రగతికి సరికొత్త ద్వారాలు తెరిపిస్తాయి. ప్రాజెక్టులతో పారిశ్రామిక అభివృద్ధి మరింత వేగవంతమవుతుంది. ఓర్వకల్లు, కొప్పర్తి పారిశ్రామిక కారిడార్లతో ఉపాధి అవకాశాలు పెరిగాయి. భారత్‌ను 21వ శతాబ్దపు తయారీ కేంద్రంగా ప్రపంచం చూస్తోంది. ఆత్మనిర్భర్ భారత్ సాధనకు ఆంధ్రప్రదేశ్ కీలకంగా మారనుంది. కాంగ్రెస్ ప్రభుత్వాలు ఏపీ సామర్థ్యాన్ని విస్మరించాయి. దేశాన్ని ముందుకు నడిపించే శక్తి ఏపీకి ఉంది. ఎన్‌డీఏ హయాంలో ఆంధ్రప్రదేశ్ ముఖచిత్రం మారుతోందని ప్రధాని అన్నారు. ప్రాజెక్టుల వల్ల రాష్ట్రంలో కనెక్టివిటీ బలోపేతం అవుతుందని.. ప్రాజెక్టులతో పరిశ్రమలకు ఊతంతో పాటు జీవన ప్రమాణాలు మెరుగవుతాయని వెల్లడిరచారు. ఏ దేశమైనా.. రాష్ట్రమైనా అభివృద్ధి చెందాలంటే ఇంధన భద్రత కీలకం అన్నారు ప్రధాని నరేంద్ర మోడీ.. ట్రాన్స్‌మిషన్ ప్రాజెక్టులతో దేశం ఇంధన సామర్థ్యం పెరుగుతుందన్న ఆయన గూగుల్ ఏఐ డేటా సెంటర్ ద్వారా సబ్ సీ గేట్‌వేగా ఆంధ్రప్రదేశ్ మారుతుందనే నమ్మకాన్ని వ్యక్తం చేశారు.. ఈ ప్రాజెక్టు విశాఖను ఏఐ, కనెక్టివిటీ హబ్‌గా మారుస్తుందని.. తద్వారా భారత్‌తో పాటు యావత్ ప్రపంచానికి సేవలు అందుతాయన్నారు.. భారత్ అభివృద్ధికి ఆంప్రదేశ్ అభివృద్ధి చాలా అవసరం.. అలాగే ఏపీ అభివృద్ధికి.. రాయలసీమ అభివృద్ధి అంతే అవసరం అన్నారు భారత ప్రధాని.. అయితే, ఈ ప్రాజెక్టులు రాయలసీమలోని ప్రతి జిల్లాలో ఉద్యోగాలు సృష్టిస్తాయి.. రాయలసీమ ప్రగతికి సరికొత్త ద్వారాలు తెరుస్తాయని వెల్లడిరచారు.. ప్రధాని నరేంద్ర మోదీ సూపర్ జీఎస్టీ`సూపర్ సేవింగ్స్ సభా వేదికగా వివిధ ప్రాజెక్టులను వర్చువల్‌గా ప్రారంభించారు. రాష్ట్ర వ్యాప్తంగా రూ. 13,429 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు ప్రధాని మోదీ శ్రీకారం చుట్టారు. వర్చువల్ విధానం ద్వారా వివిధ అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు, రెండు ప్రాజెక్టులను జాతికి అంకితం చేశారు ప్రధాని. వీటిలో రూ. 9449 కోట్ల విలువైన 5 అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయగా.. రూ. 1704 కోట్ల విలువైన 8 అభివృద్ధి పనులను ప్రారంభించారు. రూ. 2276 కోట్ల విలువైన 2 ప్రాజెక్టులను జాతికి అంకితం చేశారు ప్రధాని మోదీ. వికసిత్ భారత్ లక్ష్యం సాధనకు.. మల్టీమోడల్ ఇన్‌ఫ్రా ప్రాజెక్టుల అభివృద్ధి. సబ్బవరం `షీలానగర్ హైవేతో కనెక్టివిటీ మరింత పెరుగుతుంది. ఓర్వకల్లు, కొప్పర్తి పారిశ్రామిక కారిడార్లతో ఉపాధి లభిస్తోంది. భారత్‌ను 21వ శతాబ్దపు తయారీ కేంద్రంగా ప్రపంచం చూస్తోంది. ఏపీ అభివృద్ధికి రాయలసీమ అభివృద్ధి చాలా ముఖ్యం. రాయలసీమ జిల్లాల్లో ఉపాధి కల్పించేలా పలు ప్రాజెక్టులు వస్తున్నాయి. ప్రజలే ప్రాధాన్యంగా మా ప్రభుత్వ నిర్ణయాలు, అభివృద్ధే మా విధానం. జీఎస్టీ భారాన్ని కూడా తగ్గించాం. జీఎస్టీ పొదుపు ఉత్సవాన్ని పండుగగా చేసుకున్నారు. మంత్రి నారా లోకేశ్ ఆధ్వర్యంలో ఉత్సవాన్ని జరుపుకోవడం ఆనందాన్నిచ్చింది. కాంగ్రెస్ ప్రభుత్వాలు ఏపీ సామర్థ్యాన్ని విస్మరించాయి. దేశాన్ని ముందుకు నడిపించే శక్తి ఏపీకి ఉంది. ఏపీ మాత్రం సొంత అభివృద్ధి కోసం పోరాడే దుస్థితి కలిగింది. ఎన్డీఏ హయాంలో ఏపీ ముఖచిత్రం మారుతోంది. నిమ్మలూరు నైట్ విజన్ పరికరాల తయారీ ఫ్యాక్టరీ.. రక్షణ రంగంలో కీలక పాత్ర పోషించబోతోంది. కర్నూల్‌ను డ్రోన్ హబ్‌గా మార్చాలన్నది ప్రభుత్వం సంకల్పం' అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు.



### ఏపిలో పర్యటించడం అదృష్టంగా భావిస్తున్న

ఏపీలో పర్యటించడం ఎంతో ఆనందంగా ఉందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. శ్రీశైలం మల్లికార్జున స్వామి ఆశీర్వాదం పొందడం అదృష్టంగా భావిస్తున్నట్లు వెల్లడిరచారు. పరిశ్రమలను బలోపేతం చేసి.. పౌరులను శక్తిమంతం చేసేలా అనేక ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్టు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా కనెక్టివిటీని పెంచే కార్యక్రమంలో పాల్గొనడం గర్వకారణమన్నారు. ఏపీ స్వాభిమాన సంస్కృతి భూమి.. విజ్ఞానశాస్త్రం.. ఆవిష్కరణల కేంద్రం కూడా. స్వచ్ఛశక్తి నుంచి సంపూర్ణ శక్తి ఉత్పత్తి వరకు భారత్ కొత్త రికార్డులు సృష్టిస్తోంది. దేశవ్యాప్తంగా మల్టీమోడల్ మౌలిక వసతులు వేగంగా అభివృద్ధి చెందుతున్నాయి. గ్రామాల నుంచి నగరాలు, నగరాల నుంచి పోర్టుల వరకు కనెక్టివిటీపై దృష్టి పెట్టాం. భారత్, ఆంధ్రప్రదేశ్ వేగం, సామర్థ్యాన్ని ప్రపంచం చూస్తోందని మోదీ పేర్కొన్నారు.

# నాణ్యమైన విత్తనాలతో అధిక దిగుబడులు

## చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య



**వికారాబాద్, అక్టోబర్ 16(నినాదం):** రైతులు విత్తనాల ఎంపికలో తగిన జాగ్రత్తలు పాటించాలని నాన్యమైన విత్తనాలతో అధిక దిగుబడి సాధ్యమని చేవెళ్ళ ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. గురువారం జిల్లా పరిధిలోని నవాబుపేట మండల కేంద్రంలోని రైతు వేదిక లో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని, ఎన్ ఎఫ్ ఎస్ ఎం, ఎన్ ఎం ఈవో, ఓ ఎస్ (జాతీయ ఆహార భద్రతా మిషన్) పథకం కింద రైతులకు ఉచితంగా శనగ మకుసుమ విత్తనాలు మినీ కిట్స్ చిరు సంచులు ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి రాజరత్నం గారు, ఏ డి ఎ వెంకటేష్, నాయకులు పోలీసు రాంరెడ్డి,ఏ ఎం సీ చైర్మన్ గీతా సింగ్, మాజీ ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## గీతం హైదరాబాద్ అదనపు ఉప కులపతి

# ఎన్‌సీసీ కార్యాలయం ప్రారంభం





**పటాన్ చెరు, అక్టోబర్16 (నినాదం) :** సంగారెడ్డి జిల్లా రుద్రారం గీతం విద్యాలయం లో అత్యాధునిక సౌకర్యాలతో, విశాలంగా ఏర్పాటు చేసిన నేషనల్ క్యాడెట్ కోర్ (ఎన్ సీసీ) కార్యాలయాన్ని గురువారం గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, ఆతిథ్య-క్యాంపస్ లైఫ్ డైరెక్టర్ అంబికా ఫిలిప్ తదితరులు లాంఛనంగా ప్రారంభించారు. ఎన్నో అంశాలలో అత్యుత్తమంగా రాణిస్తూ, జాతీయ, అంతర్జాతీయ క్యాంపులలో పాల్గొని ఇటు గీతంకు, అటు సంగారెడ్డి ఎన్ సీసీ బెటాలియన్ కు విద్యార్థులు మంచి పేరు తెస్తున్నారని, ఇకమీదట ఇనుమడించిన ఉత్సాహంతో మరింతగా వన్నె తేవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్పోర్ట్స్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ నారాయణరావు, కేర్ టేకింగ్ ఆఫీసర్ అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై కీలక సమావేశం



**అల్వాల్, అక్టోబర్ 16 (నినాదం) :** జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికల ప్రచార కార్యక్ర మంలో భాగంగా తెలంగాణ భవన్‌లో భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కల్వ కుంట్ల తారక రామారావు . మాజీ మంత్రి శ్రీ తన్నీ రు హరీష్ రావు అధ్యక్షతన కీలక సమావే శం నిర్వహించబడింది.ఈ సమావే శంలో సోమాజిగూడ డివిజన్ క్లస్టర్ పరిధి లోని బూత్ ఇంచార్జీలతో సమావేశమై, జూబ్లీ హి ల్స్ ఉపఎన్నికలో పార్టీ విజయాన్ని సాధించే దుకు కార్యాచరణ రూపకల్పన, ప్రచార వ్యూహాలపై దిశానిర్దేశం చేశారు.బీఆర్ఎస్ పార్టీ ఘనవిజయాన్ని సాధించేందుకు ప్రతినిధులంతా ఏకతాటిపై పని చేయాలని నాయకులు కోరారు. ఈ సమావేశంలో మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి, ఉప్పల్ ఎమ్మెల్యే శ్రీ బండారి లక్ష్మా రెడ్డి, ఎమ్మెల్సీ శ్రీ నవీన్ కుమార్ రెడ్డి , మాజీ చైర్మన్ రావుల శ్రీధర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ మహే ష్ యాదవ్, డివిజన్ అధ్యక్షుడు అప్పు ఖాన్, నాయకులు జహీర్ ఖాన్, బీఆర్ఎస్ కార్యకర్తలు కాసాని వీరేశ్, ప్రదీప్, సోషల్ మీడియా విభాగం నుండి సతీష్ రెడ్డి, గౌతమ్, లీగల్ సెల్ ప్రతినిధి దీప్తి తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ కానిస్టేబుల్‌ని అభినందించిన సొంటిరెడ్డి పున్నారెడ్డి



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 16 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల ట్రాఫిక్ సిఐ నరసింహారావు ఆధ్వర్యంలో ట్రాఫిక్ కానిస్టేబుల్ శివకుమార్ చేస్తున్న అకుంఠిత వృత్తి, సేవా కార్యక్రమాలు, బుధవారం ప్రాణాలకు తెగించి రెప్పపాటులో జరగబోయే ప్రమాదాన్ని ఆపడం అభినందనీయమని మాజీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్ పి ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్, చైర్మన్ సొంటి రెడ్డి పున్నారెడ్డి తెలిపారు. ఒక్క క్షణం ఆలస్యం చేసి ఉంటే ఒక నిండు ప్రాణం బస్సు చక్రాల కింద నలిగిపోయి ఉండేదని తల్లిదండ్రులకు పుత్రశోకం మిగిలేదని ఆవేదన వ్యక్తం చేశారు. బస్సు పక్క నుండి వెళ్తున్న టు వీలర్ బైక్ పైన ఉన్న వ్యక్తి ఒక్కసారిగా జారి కింద పడిపోవడం జరగడం, ప్రమాదాన్ని గ్రహించిన శివకుమార్ రెప్పపాటు కాలంలో ప్రమాదం జరిగిన చోటికి చేరుకొని ఆ వ్యక్తిని శివకుమార్ కాపాడటంతో ప్రమాదాన్ని చూసిన వారందరూ ఊపిరి పీల్చుకున్నారు. ఒక వ్యక్తి నిండు నూరేళ్ల జీవితాన్ని కాపాడిన శివకుమార్ అభినందనీయుడని కొనియాడారు. శివకుమార్ నిత్యజీవితంలో సామాజిక సేవను తన వృత్తితో సమానంగా చూస్తూ అత్యవసర పరిస్థితులలో అవసరమైన వారికి రక్తదానం చేసి ప్రాణాలు కాపాడడం, మిగిలిపోయిన అన్నంను చెత్తలోపడేయకుండా పేద ప్రజలకు పంచడంలో ఎప్పుడూ ముందుంటాడని తెలుసుకొని శివకుమార్ను శాలువాతో సత్కరించి సొంటి రెడ్డి పున్నారెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి జి నాయుడు, మరలింగ, పవన్, ముఖేష్ పాల్గొన్నారు.



# ఆలయంలో అమ్మవారి విగ్రహం ధ్వంసం

**జవహర్ నగర్, అక్టోబర్16 (నినాదం):** జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అరుంధతి నగర్లో దుర్గామాత ఆలయంలో విగ్రహాన్ని ధ్వంసం చేసి దుండగులు దొంగతనానికి యత్నించారు. ఈ సంఘటన వాట్సప్ గ్రూపులలో సమాచారం అందగా స్థానికులు ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించగా అమ్మవారి విగ్రహం ధ్వంసమై వస్తువులు చిందరవందరగా కనిపించాయి. ఓ అనుమానితుడి నీ కాలనీవాసులు పట్టుకొని విచారించగా మిత్రులతో కలిసి దొంగతనానికి పాల్ప డ్డామని తెలిపారు. వెంటనే స్థానికులు జవహర్ నగర్ పోలీసులకు సమాచారం అందించారు. శివ శంకర్ ను (27) పట్టుకొని జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. శివశంకర్ స్థానికంగా పెయింటింగ్ పనులు చేసుకుంటూ అరుంధతి నగర్లో నివాసం ఉంటున్నాడు. పని లేకపోవడంతో దొంగతనానికి పాల్పడ్డానని పోలీసుల విచారణలో అంగీకరించాడు. మిగతా నిందితులు పరారీలో ఉన్నారని తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## మొక్కజొన్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి



**సిద్దిపేట దుబ్బాక (నినాదం):** రైతులు అరుగాలం కష్టించి పండించిన మొక్క జొన్న ధాన్యం కు ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించక పోవడంతో తీవ్రంగా నష్టపోతున్నారని సొసైటీ చైర్మన్ హరికృష్ణా రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండలఅధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి లు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిర్లక్ష్యం ను నిరసిస్తూ మొక్కజొన్న ధాన్యం కొనుగోలుకేంద్రాలను వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ తొగుట లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రజాపాలన పేరు మీద అధికారం లోకి వొచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మొన్నటి వరకు యూరియా కొరత మూలంగా రైతుల ఉసురు పోసుకున్నారని, నేడు మొక్కజొన్న రైతులను తీవ్రంగా నష్టపరుస్తున్నారన్నారు. మొక్కజొన్న ధాన్యం కు ప్రభుత్వ మద్దతు ధర రూ. 2400 ఉండగా బహిరంగ మార్కెట్ లో రూ. 1800 వందలకే అమ్ముకుంటూ తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. రెండు రోజుల్లో మొక్క ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకుంటే రైతుల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమం లో సొసైటీ వైస్ చైర్మన్ కుర్మ యాదగిరి, నాయకులు చిలువేరి మల్లారెడ్డి, సుతారి రమేష్, వేల్పుల స్వామి, మంగ నర్సింలు, వెంకట్ రెడ్డి, ఐలయ్య, మాదాసు అరుణ్ కుమార్, ఎల్లం, నరేందర్ గౌడ్, బోయిని శ్రీనివాస్, తగరం అశోక్, మధుసూదన్ రెడ్డి, ప్రకాష్,బైరారెడ్డి, లక్ష్మణ్ గౌడ్, కర్ణాకర్, తదితరులు పాల్గొన్నారు.

# పౌష్టికాహార సమస్యల పరిష్కారానికి 'పోషణ అభియాన్'

కలెక్టర్ పీ.ప్రావీణ్య

పిల్లలు బాగుంటేనే దేశం బాగుంటుంది : ఎంపీ రఘునందన్ రావు

ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో అంగన్వాడీ సిబ్బంది పాత్ర కీలకం : ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి





**పటాన్‌చెరు, అక్టోబర్16 (నినాదం) :** గురువారం పటాన్‌చెరువులో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి పోషణ మాసం ముగింపు కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు, జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య, పటాన్‌చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి లలిత కుమారి, సీడీపీఓ జయరాం నాయక్, స్థానిక కార్పొరేటర్లు కుమార్ యాదవ్, పుష్ప నాగేష్ పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య మాట్లాడుతూ... ప్రతి సంవత్సరం సెప్టెంబర్ నెలను పోషణ మాసంగా జరుపుకుంటూ, నెల రోజుల పాటు జిల్లాలో గర్భిణీలు, బాలింతలు, చిన్నపిల్లల్లో పౌష్టికాహార అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ సంవత్సరం సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 16 వరకు వివిధ కార్యక్రమాలు విజయ వంతంగా నిర్వహించబడ్డాయి. గర్భిణీలు, బాలింతలు, చిన్నపిల్లల్లో పోషకాహార లోపాలను తగ్గించేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్ఠాత్మకంగా పోషణ అభియాన్ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నాయి. గత నెలలో జిల్లాలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించాం అని తెలిపారు. ప్రతి నెల పిల్లల బరువు, ఎత్తు కొలతలు ఖచ్చితంగా నమోదు చేసి రిపోర్టులు సమర్పించాలని ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రాల్లో నమోదు చేసిన పిల్లలను దగ్గరలోని పిహెచ్సీ కేంద్రాల్లో వైద్య పరీక్షలు చేయించాలి. అంగన్వాడీ సిబ్బంది, వైద్యుల సమన్వయంతో శ్యామ్ పిల్లల (పోషకాహార లోపం ఉన్న పిల్లల) సంఖ్యను తగ్గించేందుకు కృషి చేయాలి. మంచి పోషకాహారం అందించడం అంగన్వాడీ టీచర్లు, హెల్పర్ల బాధ్యత అని కలెక్టర్ సూచించారు. ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ.. జపిల్లలు బాగుంటేనే దేశం బాగుంటుంది. భారతదేశం యువశక్తి తో నిండిన దేశం. భావి భారత పౌరులు ఆరోగ్యవంతంగా ఎదగాలంటే అంగన్వాడీ కేంద్రాల్లో అమలవుతున్న పోషణ కార్యక్రమాలకు మరింత ప్రోత్సాహం అవసరం అన్నారు. మన పెరటి తోటల్లో లభించే ఆకుకూరలు, కూరగాయలు, పప్పు దినుసులు వంటి స్థానిక ఆహార పదార్థాలు వాడటం ద్వారా అనేక పోషక లోపాలను నివారిం చవచ్చు. అంగన్వాడీ సిబ్బంది, ప్రజల్లో ఈ విషయంపై అవగాహన కల్పించాలి అని సూచించారు. ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ... ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో అంగన్వాడీ సిబ్బంది పాత్ర మరువలేనిది. ఇంటింటికీ వెళ్లి గర్భిణీలు, బాలింతలు, చిన్నపిల్లలకు పౌష్టికాహార ప్రాముఖ్యతను వివరించడం అభినందనీయం అన్నారు. పోషణ మాసం ముగింపు సందర్భంగా 300 మంది గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు, 50 మంది పిల్లలకు అక్షరాభ్యాసం, 50 మంది పిల్లలకు అన్నప్రాశన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని సీడీపీఓలు చంద్రకళ, ప్రియాంక, సుశీల, మధులిక, సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు, ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## రోడ్డు పనులు ప్రారంభించిన కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్



**నాచారం, అక్టోబర్ 16 ( నినాదం ) :** చర్లపల్లి డివిజన్ ఆఫీసర్స్ కాలనీలో రహదారి పనులను ప్రారంభించిన జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు, చర్లపల్లి డివి జన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రజల సౌకర్యార్థం రహదారి పనులు వేగంగా పూర్తి చేయాలని సూచించారు. ప్రజల అభ్యర్థన మేరకు రోడ్డు పనులు ప్రారంభమయ్యా యని అభివృద్ధి కార్యక్రమాలు నిరంతరంగా కొనసాగుతాయని తెలిపారు. ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ కార్పొరేటర్ కి కృతజ్ఞతలు తెలిపారు.

## సీసీ రోడ్లు మంజూరు చేయాలని కార్పొరేటర్ వినతి



**నాచారం, అక్టోబర్ 16 ( నినాదం ) :** చర్లపల్లి డివిజన్ ఈసీ నగర్ వెల్ఫేర్ సొసైటీ కార్యదర్శి మొగలి మల్లేష్ సీసీ రోడ్ల మంజూరుకు సం బంధించిన వినతి పత్రా న్ని జీహె చ్ఎంసీ స్టాం డింగ్ కమిటీ సభ్య రాలు, చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ కి అందజేశారు.

# ప్రజాప్రతినిధులంటే ఉత్సవ విగ్రహాలు కాదు

బోర్డు సమావేశంలో అధికారులు తీరును నిరసిస్తు బాయ్ కాట్ చేసిన కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్



**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి,అక్టోబర్16,(నినాదం):** సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు సమావేశంలో ఎమ్మెల్యే శ్రీగణేష్ నిరసన వ్యక్తం చేసి బాయ్ కాట్ చేయడంతో అర్థాంతరంగా రద్దయింది. సమావేశం రద్దు అయిన అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ బోర్డు సమావేశాలకు సంబంధించిన ఎజెండాలను ముందుగా అందించక పోవడం, సమావేశాల రోజే అందిస్తుండడం తో ఏమి జరుగుతుందో తెలియడం లేదని అన్నారు. సమావేశాలలో మేము ఒకటి మాట్లాడితే మినిట్స్ లో వేరే రకంగా రాస్తున్నారని, ముందే అధికారులు నిర్ణయాలు తీసుకుని వాటిని సమావేశంలో ఆమోదించుకుంటున్నారని, ఈ మాత్రం దానికి ప్రజా ప్రతినిధులను ఎందుకు పిలవాలని ఎమ్మెల్యే ప్రశ్నించారు. కంటోన్మెంట్ బోర్డు అధికారుల తీరు పేదలకు ఒక న్యాయం, పలుకుబడి ఉన్నవారికి ఒక న్యాయంలా నడుస్తుందని, అందరికీ సమన్యాయం జరగాలనేదే నా ఉద్దేశమని అన్నారు. మేము ఏది అబ్జెక్షన్ పెట్టినా మాకు ఓట్ రైట్ లేదని అంటున్నారని, ఓటు రైట్ లేనప్పుడు అసలు సమావేశాలకు మమ్మల్ని ఎందుకు పిలవాలని నిలదీశారు. కంటోన్మెంట్ ప్రజల ఆశీర్వాదంతో ప్రజా ప్రతినిధులుగా గెలిచిన మేము ఆ ప్రజల తరఫున కంటోన్మెంట్ బోర్డు సమావేశాలలో మాట్లాడవలసిన అవసరం లేదా అన్నారు. అధికారుల తీరుకు నిరసనగా సమావేశాన్ని బాయ్ కాట్ చేశానని ,ఈ విషయాన్ని ప్రభుత్వ పెద్దల దృష్టికి కూడా తీసుకువెళ్తానని ప్రజాప్రతినిధులను అవమానించడం అధికారులకు తగదని ఎమ్మెల్యే అన్నారు.

# మేకల వెంకటేశం ఫంక్షన్ హాల్‌లో సంఘటన్ శ్రీజన్ అభియాన్

ముఖ్య అతిథులుగా హాజరైన డాక్టర్ అంజలి నిమ్బాల్కర్





**కుత్బుల్లాపూర్, అక్టోబర్16 (నినాదం) :** ఏఐసీసీ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా అధ్యక్షుల ఎంపిక కోసం నిర్వహి స్తున్న సంఘటన్ శ్రీజన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ సమావేశం బహదూర్ పల్లి లోని మేకల వెంకటేశం ఫంక్షన్ హాల్ జిల్లా పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జ్ కోలన్ హనుమంత్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏఐసీసీ అబ్జర్వర్ డా. అంజలి నింబాల్కర్, టీపీసీసీ అబ్జర్వర్ సింగాపురం ఇందిర లు ముఖ్య అతిథులుగా హాజరైనారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.నాయకులు, కార్యకర్తలను ఉద్దేశించి నియోజకవర్గ ఇంచార్జ్ కోలన్ హనుమంత్ రెడ్డి మాట్లాడుతూ ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు సీనియర్ నాయకులు, కార్యకర్తల మనోభావాల మేరకు జిల్లా అధ్యక్షుల ఎంపిక చెయ్యడం కాంగ్రెస్ పార్టీకి గర్వకారణం అని తెలిపారు. డిసిసి అధ్యక్షులుగా పార్టీ హైకమండి ఎవరిని ఎంపిక చేసిన మిగిలిన నేతలందరూ సమన్వయంతో పనిచేసి పార్టీ ఉన్నతికి కృషి చేయాలని సూచించారు. అదే విధంగా కార్యకర్తలు అందరూ సమిష్టిగా పని చేసి రానున్న రోజులలో పార్టీని మరింత బలోపేతం చేయాల్సిందిగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి, మాజీ శాసన సభ్యులు కూన శ్రీశైలం గౌడ్, జిల్లా గ్రంథాలయం సంస్థ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు బండి శ్రీనివాస్ గౌడ్, మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బొంగునూరి ప్రభాకర్ రెడ్డి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు లక్ష్మి, సీనియర్ నాయకులు సొంటిరెడ్డి పున్నారెడ్డి, బొంగునూరి కిషోర్ రెడ్డి, కందాడి శివా రెడ్డి,అవిజె జేమ్స్, దమ్మని శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర పథకాలపై అవగాహన కార్యక్రమం

నాగారంలో ప్రజలకు అవగాహన కల్పించిన కమిషనర్ భాస్కర్ రెడ్డి




**కీసర, అక్టోబర్ 16, (నినాదం) :** కీసర మండలం, నాగారం మున్సి పాలిటీ ఆధ్వర్యంలో కమిషనర్ ఎస్. భాస్కర్ రెడ్డి పర్యవేక్షణలో కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించే అంగీకార్ 2025 కార్యక్రమం సుర్వి బాబయ్యగౌడ్ గార్డెన్స్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా అధికారులు ప్రజలకు ప్రధాన మంత్రి స్వనిధి, ఆయుష్మాన్ భారత్, ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన, ప్రధానమంత్రి ఉజ్జ్వల యోజన, ప్రధాన మంత్రి అవాస్ యోజన 2.0 వంటి కేంద్ర ప్రభుత్వ పథకాలపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించారు. లబ్ధిదారుల ఎంపిక విధానం, దరఖాస్తు ప్రక్రియ, ప్రతీ పథకం ప్రయోజనాలు గురించి స్పష్టంగా వివరించారు. ముఖ్యంగా పేద, మధ్యతరగతి వర్గాల ప్రజలకు ఈ పథకాల మేళవింపు ఎలా కలుగుతుందన్న అంశంపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ ఎస్. భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలందరూ ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి. ప్రభుత్వ పథకాలు అందరికీ అందుబాటులో ఉంటేనే అభివృద్ధి సాధ్యమవుతుంది అని తెలిపారు. కార్యక్రమం ముగింపులో ప్రజల ప్రశ్నలకు అధికారులు ప్రత్యక్షంగా సమాధానాలు ఇచ్చారు. ప్రజలు కార్యక్రమాన్ని సానుకూలంగా స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, మున్సిపల్ మేనేజర్ నారాయణ రెడ్డి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సంతోష్ కుమార్, రెవెన్యూ ఆఫీసర్ బి. నాగేశ్వర రావు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సాయి రాజ్, ఎంవిరాన్మెంటల్ ఇంజనీర్ బి. శ్రవణ్ కుమార్, అన్ని వార్డుల వార్డు అధికారులు, కార్యాలయ సిబ్బంది, స్ట్రీట్ వెండర్లు మరియు పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

# ప్రతిక్షణం ప్రజల సంక్షేమం కోసం పాటుపడే నాయకుడు బాలింగ్ గౌతమ్ గౌడ్

పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం) :** ప్రతిక్షణం ప్రజల సంక్షేమం కోసం పాటుపడే నాయకుడు బాలింగ్ గౌతమ్ గౌడ్ అని, మునుముందు రాజకీయ రంగంలో జనం మెచ్చిన నాయకుడిగా ఎదగాలని పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ఆకాంక్షించారు. హఫీజ్ పేట్ డివిజన్ కి చెందిన సీనియర్ నాయకులు బాలింగ్ గౌతమ్ గౌడ్ జన్మదినం వేడుకలు గురువారం పార్టీ నాయకులు మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ జన్మదినం వేడుకలకు పిఎస్సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా విచ్చేసి కార్పొరేటర్లు ఉప్పలపాటి శ్రీకాంత్, నార్నె శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డిలు కలిసి శాలువతో సత్కరించి కేక్ కట్ చేసి జన్మదినం శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం దివ్యాంగులకు విల్ చైర్లు, మహిళ సోదరీమణులకు చీరలు పంపిణీ చేశారు. తదనంతరం వందలాది మంది పేద ప్రజలకు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ నిత్యం ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటూ వారికి చేదోడు వాదోడుగా తనదైన శైలిలో సహాయ సహకారాలు అందిస్తున్నారని కొనియాడారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరిస్తు బాలింగ్ గౌతమ్ గౌడ్ ప్రజల మన్ననలు పొందుతున్నారని అన్నారు. ఆ దేవుని ఆశీస్సులతో ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని, నిరంతరం ప్రజలకు సేవ చేస్తూ పిలిస్తే పలికే నాయకుడిగా రాజకీయ రంగంలో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపును తెచ్చుకుంటున్నారని తెలిపారు.

## కడ్తాల్‌లో బీసీ 42శాతం రిజర్వేషన్ కై

# 18న బీసీ సంఘాల బంద్ పిలుపు

**మహేశ్వరం, అక్టోబర్ 16( నినాదం) :** రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండల కేంద్రంలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మండల అధ్యక్షులు పిప్పళ్ల వెంకటేష్,బిసి సంక్షేమ సంఘము రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల రాఘవేందర్ లు ముఖ్య అతిథులుగా పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలోని బీసీలకు 42% రిజర్వేషన్లను హైకోర్టు నిలిపివేయడం బీసీ వర్గాలపై తీవ్రమైన ద్రోహం అని పేర్కొన్నారు.రాజ్యాంగం ఇచ్చిన హక్కులను హరించే ఈ తీర్పుపై రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అపీల్ వేసి బీసీలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.బీసీ వర్గాలు ఈ రాష్ట్ర నిర్మాణంలో,అభివృద్ధిలో, రాజకీయ, సామాజిక రంగాల్లో అగ్రగామిగా ఉన్నా సరైన గుర్తింపు ఇప్పటికీ దక్కడం లేదన్నారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో రిజర్వేషన్లను తగ్గించడం బీసీ సమాజాన్ని వెనక్కు నెట్టే కుట్ర అని అన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా బీసీ సంక్షేమ సంఘాల ఆధ్వర్యంలో జరుగుతున్న నిరసనలకు మద్దతుగా ఈ నెల 18వ తేదీన రాష్ట్ర బంద్‌ను విజయవంతం చేయాలని కడ్తాల్ మండలంలోని ప్రజలందరికీ పిలుపునిచ్చారు.బీసీల హక్కులను కాపాడటానికి అన్ని బీసీ సంఘాలు,ప్రజా సంఘాలు,విద్యార్థి సంస్థలు,రాజకీయ పార్టీలు ఒకే వేదికపైకి రావాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం మరియు ముఖ్యమంత్రి గారు బీసీల మనోభావాలను గౌరవించి తగిన చర్యలు తీసుకోవాలన్నారు.అదే విధంగా బీజేపీ రాష్ట్ర నాయకులు రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన జీవో నెం.9నీ 9వ షెడ్యూల్ లో చేర్చే విధంగా కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకోరావాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. లేదంటే బీసీ వర్గాలు తీవ్ర ఆందోళనలకు దిగుతాయి అని హెచ్చరించారు.



# పేద ప్రజల ఆత్మ గౌరవానికి ప్రతీక ఇందిరమ్మ ఇల్లు

## ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**వేములవాడ, అక్టోబర్ 16(నినాదం):** పేద ప్రజల ఆత్మ గౌరవానికి ప్రతీక ఇందిరమ్మ ఇల్లు అని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడ పట్టణంలోని బస్ డిపో వద్ద గల 144 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలపై గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గృహ నిర్మాణ, ఆర్ అండ్ బి, మున్సిపల్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణ దశలో ఉన్నాయని అన్నారు. రాష్ట్రంలోని నిరు పేదలు, గూడు లేనివారు ఆత్మగౌరవంతో బతకాలనే ఆలోచనతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు నిర్మించాలని నిర్ణయించినట్లు తెలిపారు. గత ప్రభుత్వం పది సంవత్సరాల పాలనలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మాణం చేయలేదని, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు చెప్పినట్లుగా పేద ప్రజలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి నిర్మాణం చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గానికి 3500 ఇళ్ల నిర్మాణాలు చేపట్టడం జరుగుతుం దన్నారు. బస్ డిపో వద్ద 144ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం ఇప్పటికే గతంలో మంజూరు పత్రాలను లబ్ధిదారులకు అందజేయడం జరిగిందని పేర్కొన్నారు. వాటి నిర్మాణం కోసం టెండర్ ప్రక్రియ పూర్తి చేసి నిర్మాణాలను డిసెంబర్ 15 లోపు పూర్తి చేయాలని అధికారులకు విప్ సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అన్వేష్, గృహ నిర్మాణ శాఖ పిడి శంకర్, ఆర్ అండ్ బి డి ఈ శాంతయ్య, వరప్రసాద్ అధికారులు పాల్గొన్నారు.

# ప్రజాపాలనలో జిల్లా అధ్యక్ష పదవిపై కార్యకర్తల అభిప్రాయ సేకరణ

## నూతన ఒరవడికి శ్రీకారం చుట్టిన కాంగ్రెస్ పార్టీ.. ప్రణవ్

## భారీగా హాజరైన కాంగ్రెస్ శ్రేణులు

**జమ్మికుంట, అక్టోబర్ 16 (నినాదం):** సంఘటన్ శ్రీజన్ అభియాన్ కార్యక్రమం ద్వారా దేశంలో కాంగ్రెస్ పార్టీ నూతన ఒరవడిని తీసుకొచ్చిందని కర్ణాటక రాష్ట్ర హంగల్ శాసన సభ్యుడు మానే శ్రీనివాస్ అన్నారు.గురువారం రోజున హుజూరాబాద్ పట్టణంలో ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో స్థానిక కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మానకొండూర్ శాసనసభ్యుడు కవ్వంపల్లి సత్యనారాయణ,టీపీసీసీ ఉపాధ్యక్షుడు చిట్ల సత్యనారాయణ,టీపీసీసి పరిశీలకులు మ్యాడం బాలకృష్ణ మీడియా సమావేశాన్ని నిర్వహించారు.అనంతరం వారు మాట్లాడుతూ గతాని కంటే బిన్నంగా ఈ సారి జిల్లా అధ్యక్షుల ఎంపికను వార్డు,గ్రామం,మండల,నియోజక వర్గ స్థాయి నాయకుల అభిప్రాయాలు తీసుకొని జిల్లా అధ్యక్షున్నీ ఎన్నుకోవడం జరుగుతుందని,దేశంలోనీ ఐదు రాష్ట్రాల్లో పూర్తి చేసుకొని దక్షిణ భారతదేశంలోనీ తెలంగాణకు ఈ కార్యక్రమాన్ని తీసుకువచ్చామని,జిల్లాల వారిగా పరిశీలకులు నాయకుల అభిప్రాయాలు తీసుకుంటున్నమని, ప్రజల మధ్య ఉండి ప్రజలతో మమేకమయ్యే నాయకులకు అవకాశం దక్కుతుందని,రాబోయే రోజుల్లో జిల్లా అధ్యక్షులకే కాదు మండల నాయకులను కూడా ఇదే విధంగా ఎన్నుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# మెటా ఫండ్ నకిలీ కాయిన్ యాప్‌తో ఆన్‌లైన్ మోసం



## సుమారు రూ. 25 నుండి 30 కోట్ల వరకు పెట్టుబడులు పెట్టి మోసపోయిన బాధితులు

## నగర పోలీస్ కమీషనర్ గౌస్ అలాం

**కరీంనగర్, అక్టోబర్ 16(నినాదం):** ఆన్‌లైన్ ద్వారా అధిక లాభాలు వస్తాయని చెప్పి పెట్టుబడులు పెట్టమని ఎవరైనా చెబితే జాగ్రత్త వహించాలని, తప్పుదోవ పట్టించే యాప్‌లు లేదా అనుమానాస్పద పెట్టుబడి పథకాలలో డబ్బు పెట్టి మోసపోవద్దని కమిషనర్ ఆఫ్ పోలీస్, గౌస్ ఆలం అన్నారు. గురువారం రోజున కమీషనర్ ఆఫీస్ లో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, మోసాలు జరుగుతున్నట్లు తెలిస్తే వెంటనే సైబర్ హెల్ప్‌లైన్ డైల్ చెసి సమాచార మివ్వగలరని విజ్ఞప్తి చేశారు. ఆన్‌లైన్‌లో మెటా ఫండ్' అనే నకిలీ కాయిన్ యాప్‌ను సృష్టించి, అధిక లాభాల ఆశ చూపి ప్రజల నుండి సుమారు రూ. 25 కోట్ల నుండి 30 కోట్ల వరకు పెట్టుబడులు వసూలు చేసి మోసం చేసిన కేసులో ప్రధాన నిందితుడు వరాల లోకేశ్వర్‌రావు మల్కాజ్‌గిరి, హైదరాబాద్ నివాసి ని దర్యాప్తులో భాగంగా ప్రధాన నిందితుడు వరాల నిన్న రాత్రి ఎల్.యండి. అలుగునూరు వద్ద, కరీంనగర్ పోలీసులు అరెస్ట్ చేశారు.సాఫ్ట్‌వేర్ అప్లికేషన్‌ల తయారీలో నైపుణ్యం కలిగిన లోకేశ్వర్ రావు, కరీంనగర్‌కు చెందిన తులసి ప్రకాష్, బూర శ్రీధర్ , దాసరి రాజు , దాసరి రమేష్ కట్ల సతీష్ లతో కలిసి ఈ మోసానికి ప్రణాళిక రచించారని తెలిపారు.లోకేశ్వర్‌రావు నకిలీ 'మెటా ఫండ్' ఆన్‌లైన్ యాప్‌ను, కాయిన్లను సృష్టించారు.రూ. 90,000 పెట్టుబడికి 1,000 కాయిన్లు ఇస్తామని, నెల రోజుల్లో మూడు రెట్లు లాభంతో అమ్ముకోవచ్చని ప్రజలను నమ్మించారు. బాధితులను నమ్మించడానికి రిసార్ట్‌లు, గోవా, విదేశీ ట్రిప్‌లకు తీసుకెళ్లి ప్రలోభాలకు గురిచేశారు. బాధితుల నుండి డబ్బును నగదు రూపంలో తీసుకుని, కేవలం ఆన్‌లైన్‌లో నకిలీ ఐడీలు, కాయిన్లను కేటాయించారు. డబ్బు విత్‌డ్రా చేయలేని విధంగా యాప్‌ను రూపొందించారు.చివరికి యాప్‌ను ఆన్‌లైన్ నుండి తొలగించి ప్రజలను మోసం చేశారు.కరీంనగర్ రూరల్ టూ టౌన్ పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదయ్యాయి. అన్నారు.నిందితుల వద్ద నుండి బాధితుల డబ్బుతో కొనుగోలు చేసిన ఆస్తుల పత్రాలు, 30 తులాల బంగారం, మొబైల్ ఫోన్లు, ట్యాబ్‌లు, అలాగే ప్రధాన నిందితుడి వద్ద నుండి ఒక బి.ఎం.డబ్ల్యూ. కారు స్వాధీనం చేసుకున్నారు. ప్రాథమిక దర్యాప్తులో తులసి ప్రకాష్, బూర శ్రీధర్, దాసరి రాజు, దాసరి రమేష్, కట్ల సతీష్‌లను గతంలోనే అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపారు.ఈ కేసును ఛాలెంజ్‌గా తీసుకుని ఛేదించిన పోలీస్ సిబ్బందిని పోలీస్ కమిషనర్ అభినందించారు.



# సమాజ హితం లక్ష్యంగా.. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి విరాళాలు

## కోరుట్ల లయన్స్ క్లబ్ అధ్యక్షులు కొమ్ముల జీవన్ రెడ్డి

**కోరుట్ల, అక్టోబర్ 16,(నినాదం):** సమాజ హితాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కి విరాళంగా అందిస్తున్నామని కోరుట్ల లయన్స్ క్లబ్ అధ్యక్షులు కొమ్ముల జీవన్ రెడ్డి అన్నారు. కోరుట్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం కల్లూర్ రోడ్ ప్రభుత్వ జిల్లా పరిషత్ బాలికల పాఠశాలకు లయన్ మంచాల జగన్ విరాళాంగా ఇచ్చారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు కొమ్ముల జీవన్ రెడ్డి మాట్లాడుతూ లయన్స్ క్లబ్ అనేది కేవలం సేవా సంస్థ సమాజంలో ఎక్కడ అవసరం ఉందో అక్కడ సాయం చేసేలా భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు విస్తృతంగా కొనసాగిస్తామన్నారు. లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 320జి చీఫ్ కో- ఆర్డినేటర్ లయన్ మంచాల జగన్ సమాజ హితాన్ని దృష్టిలో పెట్టుకొని పాఠశాలలకు మైక్ విరాళంగా అందించారన్నారు. సేవామూర్తి జగన్ ను పాఠశాల అధ్యాపకులు, విద్యార్థులు, లయన్స్ క్లబ్ సభ్యులు ఘన సన్మానం చేశారు. సేవాభావంతో పని దాతలు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమానికి లయన్స్ క్లబ్ అధ్యక్షులు కొమ్ముల జీవన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎలేటి లక్ష్మారెడ్డి, ఉపాధ్యక్షులు గుంటుక మహేష్, పాఠశాల హెచ్ ఎం వడ్లకొండ గంగాధర్, క్లబ్ సభ్యులు బెజ్జంకి శ్రీనివాస్ రావు, కూడెల రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థుల ప్రతిభను వెలికి తీయడానికి ముందుంటామని అన్నారు. అవసరాన్ని తీర్చిన లయన్స్ క్లబ్‌కు, ముఖ్యంగా లయన్ మంచాల జగన్ కు, విద్యా రంగానికి ఇలాంటి సహకారం చాలా గొప్పదన్నారు. ప్రభుత్వ పాఠశాలకు డొనేషన్ అందించిన జగన్ కు ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. విద్యార్థులు ఆనందాన్ని వ్యక్తం చేస్తూ, ఇకపై పాఠశాలలో సాంస్కృతిక కార్యక్రమాలు, సమావేశాలు మరింత ఉత్సాహభరితంగా సాగుతాయని పేర్కొన్నారు.

# సీతంపేట వాసి గట్టయ్య యాదవ్‌కు కామర్స్‌లో డాక్టరేట్



**జమ్మికుంట, అక్టోబర్ 16 (నినాదం):** మండలంలోని సీతంపేట గ్రామానికి చెందిన బక్కతట్ల గట్టయ్య ఉస్మానియా యూనివర్సిటీ కామర్స్ విభాగంలో డాక్టరేట్ సాధించారు. ప్రొఫెసర్ డి. చెన్నప్ప పర్యవేక్షణలో ఈ-నేషనల్ అగ్రికల్చర్ మార్కెట్ ఇన్ తెలంగాణ - ఏ స్టడీ ఆఫ్ సెలెక్ట్ డిస్ట్రిక్ట్ ఇన్ తెలంగాణ స్టేట్ అనే అంశంపై గట్టయ్య చేసిన పరిశోధన గ్రంథాన్ని పరిశీలించిన ఓయూ ఎగ్జామినేషన్ అధికారులు ఆయనకు పి హెచ్ డి పట్టాను ప్రధానం చేసినట్లు ప్రకటించారు. ప్రస్తుతం గట్టయ్య హనుమకొండలోని భీమారంలో ఎన్ ఆర్ ఐ జూనియర్ కళాశాల లో డైరెక్టర్ గా కొనసాగుతున్నారు. ఈ సందర్భంగా సీతంపేట గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి తెడ్ల ఓదెలు, మాజీ సర్పంచ్ మూడెత్తుల వెంకటస్వామి, ఎమ్మార్పీఎస్ నాయకులు ఇంజం వెంకటస్వామి తో పాటు విద్యావంతులు ముడతనపల్లి మధుసూదన్ దాసరి కుమారస్వామి, మేకల కృష్ణ బక్కతట్ల బిక్షపతి,మేకల గణేష్ తెడ్ల బాబయ్య బకతట్ల రవీందర్, లు గట్టయ్య ను అభినందించారు.

# ప్రభుత్వ పాఠశాలలో క్షుద్ర పూజలు



**జమ్మికుంట, అక్టోబర్ 16 (నినాదం):** జమ్మికుంట మున్సిపల్ పరిధి లోని కొత్తపల్లి లో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కొంతమంది గుర్తు తెలియని దుండగులు క్షుద్ర పూజలను నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలో రాత్రివేళల అసాంఘిక కార్యక్రమాలకు అడ్డగా మారడంతో పాటు మందుబాబులు విచ్చలవిడిగా మద్యం సేవిస్తూ సీసాలను పాఠశాల ఆవరణంలోనే పడవేసి వెళ్తున్నారు. ఉదయం వేళ పాఠశాలకు వచ్చిన విద్యార్థులు తరగతి గది ముందు క్షుద్ర పూజలు చేసి ఉండడం పట్ల భయాందోళన చెందారు. గతంలో ఇదే మాదిరిగా దొంగతనాలు జరిగాయని తాజాగా పాఠశాలలో గల డైనింగ్ హాల్లో ఆరు ఫ్యాన్లను గుర్తు తెలియని దుండగులు అపహరించుకొని వెళ్లారని ఉపాధ్యాయులు తెలిపారు. రాత్రివేళ పోలీసుల గస్తీ లేకపోవడం వల్లనే ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని పోలీసులు ప్రభుత్వ పాఠశాలల పట్ల రక్షణ కల్పించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

# అందరికీ పౌష్టికాహారం అందిద్దాం





## ఆరోగ్యవంత సమాజం నిర్మిద్దాం

## కోరుట్ల ఐసీడీఎస్ సూపర్ వైజర్ అలవాల భారతి

**కోరుట్ల, అక్టోబర్ 16,(నినాదం):** ఆరోగ్యవంత సమాజాన్ని నిర్మిద్దాం, అందరికీ పౌష్టికాహారం అందిద్దామని కోరుట్ల ఐసీడీఎస్ సూపర్ వైజర్ అలవాల భారతి అన్నారు. పోషణ మాస ఉత్సవాల్లో భాగంగా గురువారం కోరుట్ల పట్టణం లోని పలు అంగన్ వాడీ కేంద్రాల్లోనూ గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహారం అందించేలా అంకితభావంతో కృషి చేయాలని సూపర్ వైజర్ అలవాల భారతి అవగాహన కల్పించారు. బరువు తక్కువ ఉన్న చిన్నారులకు పౌష్టికాహారం అందించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ప్రతి తల్లి,బిడ్డకు సరైన పోషణ తో ఆరోగ్యంగా ఉండాలన్నారు. అంగన్ వాడీ టీచర్లు, గర్భిణు లపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడీ టీచర్లు, ఆయాలు, పాల్గొన్నారు.

# ఘనంగా జనహృదయనేత పొనగంటి మల్లయ్య జన్మదిన వేడుకలు

## చౌరస్తాలో కేక్ కట్ చేసిన అభిమానులు...

## శివాలయంలో మహా అన్నదానం

**జమ్మికుంట, అక్టోబర్ 16 (నినాదం):** జమ్మికుంట మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పొనగంటి మల్లయ్య జన్మదిన వేడుకలను గురువారం జమ్మికుంట లో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని శివాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాతకాల ప్రవీణ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం గాంధీ చౌరస్తాలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా పాతకాల ప్రవీణ్ మాట్లాడుతూ, కార్యకర్తలను తనను నమ్ముకున్న వారిని కంటికి రెప్పలా కాపాడుకునే పొన్నగంటి మల్లయ్య జన్మదినం సందర్భంగా శివాలయంలో అన్నదానం చేయడం జరిగిందని అలాగే గాంధీ చౌరస్తాలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి పెట్టినట్లు తెలిపారు. కష్టాల్లో ఉన్నవారికి అండ గా నిలబడే మల్లయ్య భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు పొంది మరింత ప్రజాసేవ చేయాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు రేష్మి రాధా సదానందం పొనగంటి సారంగం కాంగ్రెస్ నాయకులు దొడ్డే నవీన్ తదితరులు పాల్గొన్నారు. పట్టణంలోని 22వ వార్డు అంబేడ్కర్ కాలనీలో జన హృదయ నేత పొనగంటి మల్లయ్య జన్మదిన వేడుకలు గుల్లి ప్రతాప్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ, అన్నా అంటే నేనున్నానని పలికే పొన్నగంటి మల్లయ్య పుట్టినరోజు సందర్భంగా 22వ వార్డులో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి పెట్టడం జరిగిందని తెలిపారు. ఆపదలో ఉన్న వారిని మానవత దృక్పథంతో ఆదుకునే మల్లయ్య నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని కోరారు. అనంతరం మల్లయ్యను శాల్వతో ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు యూత్ సభ్యులు ఇల్లందుల శ్రీనివాస్,శశి కుమార్,రవిబాబు ,రాజు, సన్నీ,కిషోర్,ఉదయ్, రఫీ, శ్రీకాంత్, మధు,జగన్,షఫీ, విక్కి,గుల్లి ప్రభాకర్, దామోదర్, ముత్తు, అభిరామ్, ధనుష్,విజయ్,ఆదిత్య,కబీర్ తదితరులు పాల్గొన్నారు







# అల్ఫోర్స్ స్కూల్‌లో ముందస్తు దీపావళి సంబరాలు

**కరీంనగర్, అక్టోబర్ 16(నినాదం):** దీపావళి పండుగ వెలుగులు నింపే పండుగ అని ఆనందోత్సవాల మధ్య వేడుకగా నిర్వహించుకునేటువంటి గొప్ప పండుగని, చీకటిపై వెలుగు చెడుపై మంచి సాధించిన విజయం ఈ పండుగను సూచిస్తుందని, నరకాసురుడిని శ్రీకృష్ణుడు సంహరించిన సందర్భంగా ఈ వేడుకలను గొప్పగా జరుపుకుంటారని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో ముందస్తుగా నిర్వహించి నటువంటి దీపావళి సంబరాలకు ముఖ్య అతిథిగా హాజరై వారు మాట్లాడారు.ప్రారంభానికి ముందు వారు ప్రాంగణంలో ఏర్పాటు చేసినటువంటి శ్రీ మహాలక్ష్మి మాత విగ్రహానికి పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు.ప్రజలు ఇళ్ళకు, వీధులకు దీపాలను అలంకరిస్తారని అన్ని మతాలవారు ఈ పండుగను జరుపుకోవడం ప్రత్యేకత అని గుర్తు చేశారు. ప్రజలందరూ బాణాసంచా కాల్చి వేడుకలు జరుపుకోవడం ఒక ఆనమయితిగా వస్తున్నదని నేటికి ఆ ఆనవాయితి కొనసాగించడం హర్షించదగ్గ విషయం అయినప్పటికీ ప్రకృతి పరంగా కాలుష్యం చోటు చేసుకుంటుందని తెలిపారు. ఈ రోజున మిఠాయిలు పంచుకుంటారని గృహాలను దీపాలతో అలంకరించుకొని ఆనంద కోలహాలంతో భారతీయ సంస్కృతి ప్రతిబింబించేలా జగతిని జాగృతం చేసే విధంగా ఈ పండుగను చాలా గొప్పగా జరుపుకుంటారని చెప్పారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# చిత్రం భళారే విచిత్రం..!

**జగిత్యాల ప్రతినిధి అక్టోబర్ 15 (నినాదం):** ఈ ఫోటోలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు తాటిపర్తి జీవన్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంలో పని చేస్తున్న జగిత్యాల మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం సమర్పిస్తున్నారు.! జగిత్యాల ఎమ్మెల్యే కాంగ్రెస్ కాదు..! టిఆర్ఎస్ కాదు..! కాంగ్రెస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి స్థాయి కలిగిన ఓ సీనియర్ నాయకుడు మున్సిపల్ కమిషనర్‌కు వినతి పత్రం సమర్పించడం ఏంటి విచిత్రంగా లేదు.! కాంగ్రెస్ ప్రభుత్వంలో పని చేస్తున్న మున్సిపల్ కమిషనర్ కాంగ్రెస్ పార్టీని రోడ్డుపైన నిలబెట్టారు అనడానికి నిదర్శనం..!కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే సెల్ఫ్ గోల్.. అని మరోసారి నిరూపించారు..!

# సిపిఆర్‌పై విద్యార్థులకు అవగాహన



**జమ్మికుంట, అక్టోబర్ 16 (నినాదం):** ప్రస్తుత కాలంలో సమాజంలో గుండెపోటుతోఆకస్మిక మరణాలు సంభవించి చాలా కుటుంబాలు తమ కుటుంబ పెద్దను కోల్పోయి రోడ్డున పడుతున్నాయి.108 ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ జనార్ధన్, జిల్లా మేనేజర్ ఇమ్రాన్ ఆదేశాల మేరకు జమ్మికుంట 108 ఆధ్వర్యంలో ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ ఐలావెని కుమారస్వామి ,అమిరిశెట్టి బద్రీనాథ్ ,పైలెట్ సంపత్ రెడ్డి రమేష్ ఆధ్వర్యంలో ఆకస్మికంగా గుండెపోటు వచ్చినప్పుడు ఆ మనిషిని ప్రక్కన ఉన్నవారు ఎలా బ్రతికించాలి అనే విషయమై సిపిఆర్ అనే ప్రక్రియ గురించి మరియు సీజనల్ వ్యాధుల గురించి జమ్మికుంట ప్రభుత్వ పాఠశాల యందు విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. అత్యవసర సమయంలో చేయవలసిన ప్రథమ చికిత్స గురించి వివరించడంతోపాటు విద్యార్థులకు అవగాహన కల్పించారు . ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సురేష్ తోపాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# హుజురాబాద్‌లో 42 శాతం రిజర్వేషన్‌పై అంబేద్కర్‌కు వినతి పత్రం

## బీసీ రిజర్వేషన్ భిక్ష కాదు మా హక్కు

## బీసీ ఆజాది ఫెడరేషన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు చిలుక మారి శ్రీనివాస్



**జమ్మికుంట అక్టోబర్ 16, (నినాదం):** బీసీలకు 42శాతం రిజర్వేషన్ అంశంపై హుజురాబాద్ లో అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేసి నిరసన తెలియజేసిన బీసీ ఆజాది ఫెడరేషన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ చిలుక మారి, రాష్ట్ర అధికార ప్రతినిధి ఇప్పకాయల సాగర్, బీసీ సిటిజన్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్ మాట్లాడుతూ.. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అంశంపై బీసీ ఆజాద్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు చిలుకమారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో హుజురాబాద్ చౌరస్తాలో గల అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేసి వినుత్న నిరసన తెలియజేశారు. అలాగే వారు మాట్లాడుతూ.. రిజర్వేషన్లు ఎవరు ఇచ్చే భిక్ష కాదు.? ఇది మా హక్కు తెలంగాణ రాష్ట్రంలో 42శాతం బీసీ రిజర్వేషన్ రక్షించుకోటమే కోసం ఈ నెల18న పల్లె పల్లె కదులుతూ, గ్రామాలు కదులుతూ, బిసి జేఏసీ ఇచ్చిన బందును విజయవంతం చేస్తూ కుల సంఘాలు పూర్తి మద్దతు ఇచ్చి బీసీ రిజర్వేషన్ ఆపడం ఎవరి తరం కాదు? అని నిరూపించాలి అన్నారు. బీసీలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నేటికీ మోసం చేస్తూనే ఉన్నాయన్నారు. బీసీలపై ఎన్నికల సమయంలో మాత్రమే కపట ప్రేమలు చూపించి బీసీల ఓట్లు దండుకుంటాయని తప్ప బీసీలకు రాజ్యాంగపరంగా దక్కాల్సినటువంటి రిజర్వేషన్లు వచ్చికానే స్థానిక సంస్థల ఎలక్షన్లు నిర్వహించాలని అన్నారు. బీసీ సిటిజన్స్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్, ప్రధాన కార్యదర్శి సందెల వెంకన్న, ఉప్పు శీనన్న, మార్త రవీందర్, బీసీ ఆజాద్ ఫెడరేషన్ నియోజకవర్గ అధ్యక్షులు పంజాల తిరుపతి గౌడ్, చిట్టంపల్లి నాగరాజు, కందుకూరి భాస్కర్, జూపాక శివమణి, గోస్కుల మధుకర్, చంద్రరావు, తదితరులు పాల్గొన్నారు.

# భక్తులకు ఇబ్బందుల్లేకుండా ఏర్పాట్లు చేయాలి

**గుట్టపై ప్రమాదాలు వాటిల్లకుండా రక్షణ చర్యలు తీసుకోవాలి**

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు**



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** బుగులోని జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో అన్ని ఏర్పాట్లు చేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆదేశించారు. గురువారం ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో జరిగిన శ్రీ బుగులోని వెంకటేశ్వరస్వామి దేవస్థానం జాతర, బ్రహ్మోత్సవాల నిర్వహణపై రెవెన్యూ, పోలీస్, సింగరేణి, వైద్య, ఆర్టీసీ, విద్యుత్, పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్, ఆర్ అండ్ బి, ఇరిగేషన్ తదితర శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేగొండ మండలం తిరుమలగిరి గ్రామంలో నవంబర్ 4 నుండి 8 వరకు జరిగే శ్రీ బుగులోని వెంకటేశ్వర స్వామి జాతరకు వేలాదిమంది భక్తులు తరలివస్తారని, అందువల్ల అన్ని శాఖలు సమన్వయంతో ముందస్తు ఏర్పాట్లు చేయాలని సూచించారు. భక్తుల రాకపోకలకు ఎటువంటి అంతరాయం లేకుండా తాత్కాలిక మరమ్మతులు, రహదారి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని తెలిపారు. భక్తులు గుట్టపైకి ఎక్కడానికి అనువుగా ఎలాంటి ప్రమాదం వాటిల్లకుండా రక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. పరకాల, భూపాలపల్లితో పాటు ఇతర డిపోల నుండి ప్రత్యేక ఆర్టీసీ బస్సులు నడపాలని ఆర్టీసీ అధికారులకు సూచించారు. విద్యుత్ శాఖ అధికారులు నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో అత్యవసర వైద్య కేంద్రాలు, 108 అంబులెన్స్‌లను సిద్ధంగా ఉంచాలని తెలిపారు. భక్తులకు సురక్షిత త్రాగునీరు అందించేందుకు ఆర్ డబ్ల్యూ ఎస్ శాఖ తగు ఏర్పాట్లు చేయాలని సూచించారు. జాతర సమయంలో భక్తుల రద్దీ నియంత్రణకు పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీస్ శాఖను ఆదేశించారు. అగ్ని ప్రమాదాలు జరగకుండా అగ్నిమాపక వాహనాలు సిద్ధంగా ఉంచాలని, అలాగే అటవీ శాఖ తమ సహాయ సహకారాలు అందించాలని కోరారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ జాతర నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. శాఖల వారిగా చేపట్టాల్సిన పనులపై అంచనా నివేదికలు ఇవ్వాలని సూచించారు.

# ఇసుక రవాణాపై పర్యవేక్షణలోపం ఉండద్దు

**అక్రమ ఇసుకరవాణాపై కఠినంగా వ్యవహరించాలే**

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు**



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** ఇసుక రవాణాలో పర్యవేక్షణ లోపం రావొద్దని కఠినంగా వ్యవహరించాలని భూపాల పల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. గురువారం ఐడిఓసి కార్యాలయంలో ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక సరఫరాపై రెవెన్యూ, పోలీస్, అటవీ, మైనింగ్, గృహ నిర్మాణ, పంచాయతీ రాజ్ తదితర శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నంబర్ ప్లేట్లు లేని వాహనాలను తక్షణం సీజ్ చేయాలని, అలాగే అక్రమ ఇసుక రవాణాను అరికట్టేందుకు ఏర్పాటు చేసిన స్పెషల్ టాస్క్ ఫోర్స్ బృందాలు నిరంతర పర్యవేక్షణ చేయాలని సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన రీచ్ ల నుండి మాత్రమే ఇసుక రవాణా చేయాలని స్పష్టం చేశారు. లబ్ధిదారుల జాబితా, ఇతర ప్రభుత్వ పనులు పూర్తి అయిన వివరాలు ఎంపిడిఓ కు ఇవ్వాలని, పూర్తి అయిన పనులకు ఇసుక రవాణా ను అరికట్టాలని తెలిపారు. జిల్లా ప్రజలకు మాత్రమే ఇసుక సరఫరా చేయాలని, ఇతర జిల్లాలకు లేదా ప్రాంతాలకు రవాణా పూర్తిగా నిషేధమని స్పష్టం చేశారు. సరిహద్దుల్లో సిసి కెమెరాలు ఏర్పాటు ద్వారా పటిష్ట పర్యవేక్షణ చేయాలని తెలిపారు. అక్రమ ఇసుక నిల్వలు ఉంచితే అవి సీజ్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు మాత్రమే ఇసుక రవాణాకు అనుమతి ఉంటుందని తెలిపారు. ఒక రోజుకు ఒక వాహనానికి మాత్రమే జారీ చేసిన కూపన్ ఆధారంగా ఒక ట్రిప్పు రవాణాకు అనుమతి ఉంటుందని, కూపన్ లేని వాహనాలను సీజ్ చేయాలని ఆదేశించారు. అధిక లోడు వేసే వాహనాలపై సీజ్ చేయడంతో పాటు జరిమానాలు విధించడం జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ గృహ నిర్మాణదారులు ఇసుక కొరకు తమ గ్రామపంచాయతీ కార్యదర్శి ద్వారా కూపన్ పొందాలని, గుర్తించిన రీచ్‌ల నుండి మాత్రమే రవాణా చేయాలని సూచించారు. ఆదివారాలు మరియు ప్రభుత్వ సెలవు దినాల్లో ఇసుక రవాణాకు అనుమతి ఉండదని ఆయన స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ విధుల నిర్వహణ లో నిర్లక్ష్యం వహిస్తే విధుల నుండి సస్పెండ్ చేస్తామని హెచ్చరించారు. మండలాల్లో తహసిల్దార్, ఎంపీడీవో, ఎంపీవోలు సంయుక్తంగా జిపివోలకు అవగాహన సమావేశం నిర్వహించాలని తెలిపారు. మండలం, మున్సిపల్ స్థాయిలో ఏర్పాటు చేసిన టాస్క్ ఫోర్స్ టీము అధికారులు, జిపివోలు, పోలీస్, టి ఎస్ ఎమ్డి సి అధికారులు నిరంతర తనిఖీలు చేయాలని ఆదేశించారు. నిర్దేశించిన సమయపాలన పాటించాలని రీచ్ లలో రెండు షిఫ్ట్ లు పర్యవేక్షణ చేసేలా అధికారులను నియమించాలని తెలిపారు. ఇసుక రవాణాలో జిల్లాకు ఎలాంటి చెడ్డ పేరు తెవొద్దని పారదర్శకంగా, నిష్పక్షపాతంగా, కఠినంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ కిరణ్‌ఖరే. అటవీ శాఖ అధికారి నవీన్ రెడ్డి, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, మైనింగ్ ఏడి జయరాజు, డిపిఓ శ్రీలత, నియోజకవర్గ మండలాల తహసిల్దార్లు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు భూమి పూజ



**మహాదేవపూర్ అక్టోబర్ 16, (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని బెగ్లూరు గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద మంజూరైన 36 లక్షల రూపాయల అభివృద్ధి పనులకు భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ మంత్రి శ్రీధర్ బాబు చొరవతో గ్రామానికి 20 లక్షల రూపాయలతో గ్రామపంచాయతీ భవనం, రెండు అంగన్వాడి భవన నిర్మాణాల కోసం 16 లక్షల రూపాయలు మంజూరు అయ్యాయని గ్రామ అభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్న మంత్రికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆకుల సమ్మక్క, మాజీ ఎంపిటిసి చల్ల పద్మ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కట్కం అశోక్, ఆకుల రాజయ్య, బుర్రి శివరాజ్ , గట్టు స్వామి, పంచాయతీరాజ్ ఏఈ సతీష్, టెక్నికల్ ఆఫీసర్ శ్రీనివాస్ రెడ్డి, తో పాటు పలువురు పాల్గొన్నారు.

# దర్గా పీఠాధిపతిని సన్మానించిన బీఆర్ఎస్ నేతలు



**వనపర్తి ప్రతినిధి, అక్టోబర్ 16(నినాదం)** వనపర్తి పట్టణంలోని నర్సింగాయపల్లిలో హజరత్ సోఫీ హుస్సేని అలీ శా ఖదిరి సత్తారి సర్కార్ గందోత్సవం బుధవారం రాత్రి ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నిర్మల్ దర్గా పీఠాధిపతి జీసాన్ పాషా ఖాద్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జీసాన్ పాషా ఖాద్రి మాట్లాడుతూ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆరోగ్యంగా జీవించాలని, అలాగే భక్తి మార్గంలో మొహమ్మద్ ప్రవక్త ప్రబోధానాలను పాటిస్తూ ప్రజలు మంచి జీవనం పాటించాలని పేర్కొన్నారు. ఈ గందోత్సవంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అనంతరం జిల్లా బీఆర్ఎస్ నాయకులు, మాజీ వక్స్ఆస్తుల రక్షణ, కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు షేక్ జహంగీర్ మాట్లాడుతూ ప్రతినెలా జరిగే నెల ఫతేహా కు, ప్రతి సంవత్సరం జరిగే గందోత్సవంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూస్తున్నామన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అప్పటి మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సహకారంతో రూ.10 లక్షల నిధులు మంజూరు చేయించి వసతులు కల్పించడం జరిగిందని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో నిరంజన్ రెడ్డి సహకారంతో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వసతుల కల్పిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో 4వ వార్డు బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ బాలరాజు, నాయకులు సూర్యవంశం నరేందర్, ముస్లిం మత పెద్దలు జబ్బార్, కమురు, మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు శంషు, జాఫర్, నవాజ్, కలీం తదితరులు పాల్గొన్నారు

## పోలీస్ అమరవీరులు సమాజానికి స్ఫూర్తిదాయం

**- జిల్లా పోలీస్ అధికారి కిరణ్ ఖరే**





**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన పోలీసు అమరవీరులు సమాజానికి స్ఫూర్తిదాయకులని జిల్లా పోలీస్ అధికారి కిరణ్‌ఖరే అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ అమరవీరుల స్తూపంను గురువారం ఆయన ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ అమరుల త్యాగాలను స్మరించుకుంటూ పోలీసు సిబ్బంది ప్రజల రక్షణలో కట్టుబడి పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ ఎస్పి నరేష్ కుమార్ , భూపాలపల్లి డిఎస్పి సంపత్ రావు , కాటారం డిఎస్పి సూర్య నారాయణ , సిఐలు ఎస్సైలు,డిపిఓ స్టాప్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో మృతి చెందిన మీరాబాయి



**డోర్నకల్/మరిపెడ అక్టోబర్ 16(నినాదం న్యూస్):** మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని అమృతండాకు చెందిన బిఆర్ఎస్ మండల నాయకులు బోడ భాస్కర్ తల్లి బోడ మీరాబాయి గుండెపోటుతో మృతి చెందారు. డోర్నకల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే రెడ్యా నాయక్,జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు, వారి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి వెంట మాజీ వార్డ్ కౌన్సిలర్లు,మాజీ కో ఆప్షన్ సభ్యులు, మున్సిపాలిటీ టిఆర్ఎస్ నాయకులు, మండల నాయకులు ఇంకా తదితరులు పాల్గొన్నారు..

## కుటుంబ ఘర్షణలో భార్య మరణం



**నల్లబెల్లి, అక్టోబర్ 16 (నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం లోని కొండాపురం గ్రామానికి చెందిన మేరగుత్తి రమేష్ ,మేరగుత్తి సురేష్ అన్నదమ్ముల మధ్య రాత్రి ఇంట్లో ఘర్షణ జరిగింది. ఈ ఘటనలో రమేష్ భార్య స్వరూప తీవ్ర గాయాల కారణంగా మృతి చెందారు. సమాచారం ప్రకారం, అక్టోబర్ 15 రాత్రి సుమారు 8 గంటలకు, రమేష్ తన తల్లి సమ్మక్కతో ఇంట్లో వ్యవహారాలపై గొడవ పడుతున్న సమయంలో, తమ్ముడు సురేష్ తన తల్లి తో గొడవపడ్డందుకు కోపంతో ఉద్దేశపూర్వకంగా ఇంట్లో ఉన్న కత్తితో రమేష్ పై దాడి చేశారు. దాడిలో రమేష్ పొట్ట వెనుక భాగాల్లో గాయపడ్డారు.అదే సమయంలో, అక్కడ ఉన్న రమేష్ భార్య స్వరూపను కూడా సురేష్ కత్తితో ఛాతీపై తీవ్రంగా గాయపరిచారు, ఆ గాయాల వల్ల ఆమె చికిత్స పొందుతూ సుమారు రాత్రి 10:20 గంటలకు మరణించారు. రమేష్ ప్రస్తుతం ఎంజీఎం హాస్పిటల్లో చికిత్స పొందుతు న్నారు.ఈ సంఘటనపై స్వరూప కొడుకు శివకుమార్ పోలీస్ దర్యాప్తుకు దరఖాస్తు చేశారు. పోలీసులు మేరగుత్తి సురేష్ పై కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించారు.పోలీసులు, కుటుం బ సభ్యులు గ్రామస్థులు ఘర్షణపై తీవ్రంగా స్పందించారు. మృతదేహాన్ని నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రి మార్చురికి తరలించారు. కేసు విచారణలో ముందడుగు వేస్తున్నట్లు తెలిపారు.

# పోలీసులు తమ విధుల్లో ఆరోగ్య పరిరక్షణ అవసరం

**ఎస్పీ రావుల గిరిధర్ వెల్లడి**



**వనపర్తి ప్రతినిధి, అక్టోబర్ 16 (నినాదం)** పోలీసులు తమ విధుల్లో నిబద్ధతతో పాటు ఆరోగ్య పరిరక్షణ అవసరమని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. గురువారం వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయ సమావేశ భవనంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ జిల్లా లోని అన్ని పోలీస్‌స్టేషన్ల ఏఎస్సైలకు ప్రత్యేక శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణలో ఏఎస్సైలు విధుల్లో సమర్థత, న్యాయపరమైన దృక్పథం, ప్రజా సేవలో బాధ్యతలపై విస్తృతంగా అవగాహనా కల్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఏఎస్సైలు పోలీసు వ్యవస్థలో కీలక స్తంభాలని, మీ సమయపాలన, నిజాయితీ పోలీ స్టేషన్ సమర్థతను నిర్ణయిస్తాయని చెప్పారు. ప్రజలతో మృదువుగా, పారదర్శకంగా వ్యవహరించి న్యాయ విశ్వాసాన్ని మరింత బలపరచి కేసుల దర్యాప్తులో వేగం, నిష్పాక్షికత, సాక్ష్యాధారాల ఆధారిత దృష్టి ఉంచాలని పేర్కొన్నారు. ఏఎస్ఐ లు క్రైమ్ రిజిస్టర్, ఎఫ్ఐఆర్ లు, పంచనామాలు, సాక్షుల విచారణ వంటి బాధ్యతలను సమర్థంగా నిర్వహించాలని కోరారు. స్టేషన్ పరిపాలనలో ఎస్సైకి సహకరించి, శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజలతో సమన్వయాన్ని పెంపొందించు కొని కఠినమైన కేసులను సవాలుగా స్వీకరించి కేసులను పరిష్కరించాలని చెప్పారు. ప్రజల భద్రత, న్యాయ సేవలో మీరు ఆదర్శంగా నిలువాలని, కఠినమైన కేసులను సవాలుగా స్వీకరించి చాకచక్యంగా పరిష్కరించిన వారి కృషి, విశ్లేషణా సామర్థ్యం పోలీసు శాఖకు గర్వకారణమని ఆయన ప్రశంసించారు. అంతేకాదు, ఆరోగ్య పరిరక్షణ కూడా అంతే ముఖ్యమని, శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉంటేనే విధుల్లో సమర్థత పెరుగుతుందన్నారు. నిత్యవ్యాయామం, సమతుల ఆహారం, సానుకూల దృక్పథంతో సేవను కొనసాగించాలని ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిఆర్బి డిఎస్పీ ఉమామహేశ్వరరావు, డిసిఆర్బి ఎస్సై తిరుపతిరెడ్డి, అన్ని పోలీస్‌స్టేషన్ల ఏఎస్సైలు తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ఐవి వ్యాప్తి అరికట్టే దిశగా అవగాహన ర్యాలీ



**నల్లబెల్లి, అక్టోబర్ 16 (నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలో హెచ్ఐవి వ్యాధి గురించి ప్రతి ఒక్కరికి అవగాహన కలగాల్సిన అవసరం ఉందని మండల వైద్య అధికారి డాక్టర్ పి.బి. ఆచార్య తెలిపారు. గురువారం మండల కేంద్రంలో లింక్ వర్కర్ పథకం ఆధ్వర్యంలో నిర్వహించిన హెచ్ఐవి అవగాహన ర్యాలీని జెండా ఊపి ప్రారంభించి ప్రజలకు ఉద్దేశించి మాట్లాడారు.డాక్టర్ ఆచార్య మాట్లాడుతూ హెచ్ఐవి వ్యాధి కేవలం నాలుగు మార్గాల ద్వారానే వ్యాపిస్తుంది అని స్పష్టం చేశారు. అవి,1,అసురక్షిత లైంగిక సంబంధాలు 2,కలుషిత రక్త మార్పిడి 3,కలుషిత సూదులు లేదా చిరంజీలు వాడటం 4, హెచ్ఐవి బాధిత తల్లి నుండి పుట్టే శిశువుకు వ్యాపించడం హెచ్ఐవి స్పర్శ, ఆహారం, నీరు, చెమట, దగ్గు లేదా సామాజిక సంబంధాల ద్వారా వ్యాపించదు. సమాజంలో హెచ్ఐవి బాధితులను తక్కువగా చూడకుండా, వారిని మనలో భాగంగా ఆదరించడం ప్రతి పౌరుడి బాధ్యత అని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ప్రజలకు జాగ్రత్తలు తీసుకోవడం, సమయాను కూలంగా పరీక్షలు చేయించుకోవడం, భద్రమైన జీవనశైలిని అలవరచుకో వడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు.తరువాత మండల సమైక్య కార్యాలయంలో జరిగిన వివో సమావేశంలో డిఆర్పి ఎం.డి. ముస్తాక్ మాట్లాడుతూ, హెచ్ఐవి ఎస్.టి.ఐ (లైంగిక వ్యాధులు) వ్యాప్తి, నివారణ చర్యలు, చికిత్స పద్ధతులు, అలాగే సమాజంలో మద్దతు వ్యవస్థల ప్రాముఖ్యత గురించి వివరించారు.హెచ్ఐవి నివారణకన్నా మంచి ఔషధం లేదు. అవగాహన, జాగ్రత్త, మానవతా దృక్పథం ద్వారా మనం ఈ వ్యాధిని అరికట్టగలం అని అన్నారు.ఈ కార్యక్రమంలో వై ఆర్ జి కేర్ లింక్ వర్కర్ పథకం ప్రతినిధులు సామల వీరన్న, జరుపుల లింగన్న, మురళి, స్థానిక యువకులు, గ్రామ పెద్దలు, వైద్య సిబ్బంది, అంగన్వాడి టీచర్లు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.హెచ్ఐవి వ్యాధిపై ప్రజల్లో అవగాహన పెంపు, బాధితులకు మద్దతు ఇవ్వడమే ఈ ర్యాలీ యొక్క ప్రధాన లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు.

## టి జీఓ భవనానికి స్థలం కేటాయించండి



**టీ జీఓ జిల్లా అధ్యక్షులు రవీందర్**

**సభ్యులతోకలిసి కలెక్టర్ కోయ శ్రీహర్షకు వినతి**

**పెద్దపల్లి ప్రతినిధి, అక్టోబర్ 16 (నినాదం):** తమ సంఘం భవనానికి స్థలం కేటాయించాలని టి జీఓ జిల్లా అధ్య క్షులు తూము రవీందర్ కలెక్టర్ కు విన్న వించారు. గురువారం సంఘం మిగతా సభ్యులతో కలిసి కలెక్టర్ ను ఆయన చాంబర్ లో కలిసి వినతి పత్రం అందజేసారు. రవీందర్ వెంట కార్యదర్శి లెంకల బ్రహ్మానంద రెడ్డి, కార్యవర్గ సభ్యు లు ట్రెజరర్ కరుణాకర్, అసోసియేట్ ప్రెసిడెంట్ కే అలివేణి, వైస్ ప్రెసిడెంట్ సాజిదలి పాల్గొన్నారు.

## పెండింగ్ అప్లికేషన్లు పరిష్కరించాలి

**-కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశం**



**వనపర్తి ప్రతినిధి, అక్టోబర్ 16 (నినాదం) :** ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం పెండింగ్ లో ఉన్న ఫారం 6, 7, 8 అప్లికేషన్లను త్వరిత గతిన పరిష్కారం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం తెలంగాణ ఎన్ని కల సంఘం సిఈఓ సుదర్శన్ రెడ్డి అన్ని జిల్లాల ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫ రెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్, ఆర్డీవో సుబ్రహ్మణ్యం లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఈఓ మాట్లాడుతూ వంద ఏళ్లకు పైబడిన ఓటర్ల జాబితాను వెరిఫై చేయాలని సూచించారు. ఎపిక్ కార్డ్స్, బీఎల్ వో లు ఐడి కార్డ్స్ పంపిణీ చేయాల ని ఆదేశించారు. వీసీ అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పెండిం గ్ లో ఉన్న ఫారం 6, 7, 8 అప్లికేషన్లను త్వరతగతిన పరిష్కరిం చాలని ఆదేశించారు. 100 ఏళ్లకు పైబడిన ఓటర్లలో ఎవరైనా మరణిం చిన వారు ఉంటే వారి ఓట్లను తొలగించాలని కలెక్టర్ ఆదేశించా రు. ఈ సమావేశంలో డిప్యూటీ కలె క్టర్లు రంజిత్ రెడ్డి, శ్రావ్య, తహసి ల్దార్ రమేష్ రెడ్డి, ఇతర అధికా రులు తదితరులు పాల్గొన్నారు

## మంత్రి శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు

**-పిఎసిఎస్ చైర్మన్ చల్ల తిరుపతిరెడ్డి**



**మహాదేవపూర్ అక్టోబర్ 16, (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదే వపూర్, పలిమెల మండలాల రైతులకు సకాలంలో యూరియా అందించేం దుకు కృషిచేసిన ఐటి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబుకు మహాదేవపూర్ పిఎసిఎస్ చైర్మన్ చల్ల తిరుపతిరెడ్డి కృతజ్ఞతలు తెలి పారు. మహాదేవపూర్ ఉమ్మడి మండలం లోని రైతులు యూరియా కోసం ఇబ్బంది పడుతున్నారని మంత్రి దృష్టికి తీసుకెళ్లగానే స్పందించిన మంత్రి 909 మెట్రిక్ టన్నుల యూరియాను పిఎసిఎస్ ద్వారా రైతులకు పంపిణీ చేసే విధంగా అధికారులకు ఆదేశించి చర్యలు తీసుకున్నారని ఆయన తెలిపారు. మంత్రితోపాటు యూరియా పంపిణీలో సహకరించిన వ్యవసాయ,పోలీసు శాఖ, సమయానికి మించి విధులు నిర్వహించిన సహకార సంఘం సిబ్బందికి పిఎసిఎస్ రైతాంగం తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## 500 మంది స్వాములకు అన్నప్రసాద వితరణ

**కోదాడ, అక్టోబర్ 16(నినాదం):** తెలంగాణ శబరిమల పేరుగాంచిన శ్రీ అనంతగిరి హరిహర పుత్ర అయ్యప్ప స్వామి సన్నిధిలో అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి సూచనలతో దీక్షాధారణ ధరించిన 500 స్వాములకు10 వ రోజు గురువారం అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. 58 రోజుల పాటు నిర్వహించే ఈ అన్న ప్రసాద వితరణ కార్యక్రమానికి దాతలు సహకరించాలని ట్రస్ట్ చైర్మన్ కొండపల్లి వాసు గురుస్వామి కోరారు. ఈ కార్యక్రమంలో గాదం లింగయ్య, పి. నరసింహారావు, కతిమాల మధు, ఐ.వెంకటేశ్వర్లు, సంగబోయిన ఉపేందర్,అల్లెబోయిన అభినవ్ స్వామి, గాదం శ్రీను,,సి హెచ్ రామకృష్ణ, తదితర స్వాములు, భక్తులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



**కోదాడ, అక్టోబర్ 16( నినాదం):** రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వం నిరంతర కృషి చేస్తుందని,దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని గోండ్రియాల ఇంచార్జ్ పిఎసిఎస్ చైర్మన్ బుర్ర నరసింహారెడ్డి అన్నారు. అనంతగిరి మండల పరిధిలోని గోండ్రియాల,కొత్తగూడెం గ్రామాలలో గురువారం రెండు దాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. అనంతరం రైతులను ఉద్దేశిస్తూ ఆయన మాట్లాడుతూ....దళారీ వ్యవస్థను అరికట్టెందుకే ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తుందని అన్నారు.రైతులు నాణ్యమైన ధాన్యాన్ని ఐకేపీ సెంటర్ కు తీసుకవచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలన్నారు.దళారుల మాటలు నమ్మి రైతులు మోసపోవొద్దని అన్నారు.ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు పూర్ణయ్య, వెంకటప్పయ్య, నాగయ్య, నరసింహారావు, యాకోబు, కొండలరావు, రామ్మూర్తి, ఏసోబు, సంఘం కార్యదర్శి మట్టపల్లి రమేష్ కుమార్,రైతులు,సొసైటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఐఎల్‌పి ప్రోగ్రాంతో పిల్లలకు నాణ్యమైన విద్య





**-ఆర్డీఎస్ జిల్లా అధ్యక్షురాలు చిన్నమ్మ థామస్**

**వనపర్తి ప్రతినిధి, అక్టోబర్ 16 (నినాదం) :** ఐ ఎల్ పి ప్రోగ్రాం ద్వారా వనపర్తి జిల్లాలో పాఠశాలలు, అంగన్వాడీల్లో ఉండే పిల్లలకు నాణ్యమైన విద్య అందుతున్నదని రూరల్ డెవలప్మెంట్ సొసైటీ జిల్లా అధ్యక్షురాలు చిన్నమ్మ థామస్ అన్నారు. ఇండియా లిటరసీ ప్రాజెక్ట్ బెంగళూరు వారి సహకారంతో వనపర్తి జిల్లాలో రూరల్ డెవలప్మెంట్ సొసైటీ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రోగ్రాంలో నాలెడ్జ్ హబ్ మేనేజర్ రవిమణి పాల్గొన్నారు. రెండు రోజులుగా అంగన్వాడి సెంటర్స్, సైన్స్ కిట్స్ ,కంప్యూటర్ హబ్ ఐసిటి, చైల్డ్ క్లబ్, కెరియర్ గైడెన్స్, హెల్ప్ డిస్కవరీ వాటి గురించి వనపర్తి, పెబ్బేర్, సూగుర్, ఆమడబాకుల సెంటర్స్ ను సందర్శించారు. ఇందులో భాగంగా గురువారం కొత్తకోట మండలం అమ్మడబాకుల గ్రామంలో మాడల్ అంగన్వాడీలో ప్రీస్కూల్ యాక్టివిటీ, ప్రికాస్ట్, లోకాస్ట్ మెటీరియల్ ఉపయోగిస్తూ పిల్లలకు యాక్టివిటీస్ నేర్పించడం, ఆటపాటలతో విద్య పనితీరును పరిశీలించారు. సైన్స్ కిట్టులో విద్యార్థులకు సైన్స్ ప్రయోగాలు, టీచర్స్‌కి ఇచ్చిన ట్రైనింగ్ పిల్లలకు ఎంతవరకు అర్థవంతంగా చెబుతున్నారో సైన్స్ కిట్టుల యొక్క ఉపయోగాలు ఏ విధంగా ఉన్నాయో పరిశీలించారు. కంప్యూటర్ హబ్ ఐసిటి లో భాగంగా కంప్యూటర్ బేసిక్స్, కంప్యూటర్ ని ఉపయోగించి పుస్తకంలో ఉన్న సారాంశాన్ని కంప్యూటర్లో డ్రాయింగ్ రూపంలో సులభంగా అర్థమయ్యే విధంగా ఉపయోగించిన విధానాన్ని పరిశీలించారు. ఐఎల్‌పి ప్రోగ్రాం డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ మీనా థామస్, ఐ ఎల్ పి స్టాఫ్ శ్రీలక్ష్మి, అరుణ, జ్యోతి, కల్పన, రమాదేవి పాల్గొన్నారు.

## వందేళ్ళ ఆర్ఎస్ఎస్ వేడుక

**-హిందూ సంఘటన్ దేశానికి రక్షణ**



**నూతనకల్ అక్టోబర్ 16(నినాదం):** వ్యక్తి నిర్మాణం ద్వారా దేశ నిర్మాణం గావించడమే రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) లక్ష్యమని శతాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని గురువారం మండల కేంద్రం ఓఎస్ ఫంక్షన్ హాల్‌లో వేడుకలను సందడిగా నిర్వహించారు. ఫంక్షన్ హాల్ నుండి సర్కార్ దావఖాన అంబేద్కర్ చౌరస్తా మార్గంలో స్వయం సేవకులు పద సంచలన్ నిర్వహించారు. ఈ వేడుకలలో డాక్టర్ కటకం అనిల్ కుమార్ ముఖ్య అతిథులుగా విచ్చేసి మాట్లాడారు.. 1925లో ప్రారంభమై నేడు దేశవ్యాప్తంగా విస్తృత శాఖలతో విభిన్న రంగాలలో ఏండ్ల నుంచి సనతన హిందూ ధర్మం ఉందన్నారు. హిందూ ధర్మ పరిరక్షణకు పాటు పడాల్సిన అవసరం ఉందన్నారు. ధర్మాన్ని మనం రక్షిస్తే ధర్మం మనల్ని రక్షిస్తుందని పేర్కొన్నారు. శాఖ ఆధారంగా హిందువుల్లో ఐక్యతను చాటేందుకు కృషి చేస్తుందని ఉత్సవాల నేపథ్యంలో రాబోయే రోజుల్లో ఇంటింటి జన జాగరణను చేపట్టబోతున్నట్లు ప్రకటించారు.

# పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో 24 గంటల వైద్య సేవలు

**ప్రభుత్వ ఆసుపత్రిలో పేదలకు మెరుగైన సేవలు**
**50 పడకల నుండి 100 పడకలకు పెంపు**
**ప్రభుత్వ ఆసుపత్రి ప్రసూతి ప్రక్రియ**
**ఆడబిడ్డలకు పుట్టినిల్లుగా మారింది**
**పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు**



**పెద్దపల్లి ప్రతినిధి,అక్టోబర్ 16(నినాదం) :** పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ, రాష్ట్రంలోనే తొలి సారి ప్రతి రోజు ఒక్కో రకం రంగులతో కొన్ని బెడ్ షీట్ లను వినియోగించడం పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రారంభిస్తున్నట్టు తెలిపారు.ఈ విధానం వల్ల ప్రతిరోజు శుభ్రమైన బెడ్ షీట్లను గుర్తించవచ్చన్నారు.అదేవిధంగా జిల్లా కేంద్రంలో 100 పడకల ఆసుపత్రి నూతన భవన నిర్మాణం శరవేగంగా సాగుతోందని తెలిపారు.గత నెలలో పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి రాష్ట్రంలోనే సేవల విషయంలో మొదటి స్థానంలో ఉందని సెప్టెంబర్ మాసంలో 250 మంది గర్భిణి స్త్రీలకు ప్రసూతి సేవలు అందించడం జరిగిందని అలాగే గతంలో కంటే ఆసుపత్రిలో 26,730 ఓ.పి సేవలు అందించారని, 123 మంది గర్భిణి స్త్రీలకు టిఫా అనే స్కానింగ్ ప్రభుత్వ ఆసుపత్రిలో చేశారని, గత మాసంలో 316 మందికి ఆరోగ్య శ్రీ సేవలు అందించి వారందరికి ప్రైవేటుకు ధీటుగా వైద్యసేవలు అందించామని అన్నారు. జిల్లా ఆసుపత్రిలో గ్రామీణ ప్రాంతాల ప్రజలు పెద్ద మొత్తంలో ప్రభుత్వ వైద్య సేవలు వినియోగించుకోవాలని కోరారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సహకారంతో ప్రైవేట్ ఆసుపత్రులకు ధీటుగా జిల్లా ఆసుపత్రి మరియు మాత శిశు ఆసుపత్రి, పెద్దపల్లిలో అందించే సేవలను ఉపయోగించుకోవడం ద్వారా పెద్దపల్లి ప్రాంతంలోని సాధారణ ప్రజలకు సమిష్టిగా నెలకు సుమారు రూ.7,04,10,000 కోట్ల రూపాయలు ఆదా చేయడం జరుగుతుందని తెలిపారు. అలాగే గత సంవత్సరంతో పోలిస్తే డెలివరీ కేసులు గణనీయమైన పెరిగాయని,ప్రైవేట్ ఆసుపత్రులకు దీటుగా పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో కంటికి సంబంధించిన వైద్య సేవలు చేయడం జరిగిందన్నారు. నవజాతి శిశు కేంద్రం ద్వారా పుట్టిన పిల్లలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తామన్నారు. భవిష్యత్తులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు ప్రారంభిస్తామని తెలిపారు.అలాగే 20 కోట్ల ఎక్విప్మెంట్ ఆర్డర్ పెడుతున్నామనీ, ఇందులో వెంటిలేటర్లతో పాటు ఏం ఆర్ ఐ,సి టి స్కాన్ లాంటివి అందుబాటులో తెస్తామ నీ అన్నారు.అనంతరం కొత్తగా అవుతున్న 100 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య శాఖ అధికారులు,డాక్టర్స్ మరియు మార్కెట్ చైర్మన్లు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కనకదుర్గ ఆలయానికి
# సౌండ్ సిస్టం అందజేత



**ధర్మారం అక్టోబర్ 16 (నినాదం) :** మండలంలోని ఎర్ర గుంటపల్లి గ్రామ శివారులో కొలువైనా కనకదుర్గ దేవాలయానికి లాయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ పిఆర్ఓ ధర్మారం ధరణి మహిళా క్లబ్ అధ్యక్షురాలు తన్నీరు పద్మ రాజేందర్ దంప తులు వారి కుమారులు తన్నీరు రవిచంద్ర, సాయి చంద్ర సౌండ్ సిస్టంను లైన్స్ క్లబ్ అధ్యక్షులు ఇప్ప మల్లేష్ ఆధ్వ ర్యంలో ఈరోజు ఆలయానికి అప్పచెప్పారు. ఆలయ ప్రధాన పూజారి ఆలయ నిర్వాహకులు పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రమం తప్పకుండా
# కళాశాలకు హాజరు కావాలి



**నిర్మల్ ప్రతినిధి,( బైంసా) అక్టోబర్ 16 (నినాదం) :** బైంసా పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శివరంజని సూచన మేరకు కళాశాల అధ్యా పకులు విద్యార్థుల ఇళ్లకు వెళ్లి క్రమంత ప్పకుండా కళాశాలకు హాజరుకా వాలని కోరారు. అంతేగాకుండా ప్రభుత్వం ఎఫ్ఆర్ఎస్ హాజరు విధానం అమలుపరుస్తుందని,విద్యార్థులు కళాశా లలో జరిగే తరగతులకు హాజరై మంచి ఫలితాలను సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు రజనీకాంత్,చందు తదితరులు ఉన్నారు.

# ఇకపై బ్యాంకు సేవలు సులభతరం సురక్షితం

**జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్**




**నిర్మల్ ప్రతినిధి , అక్టోబర్ 16.(నినాదం) :** నిర్మల్ జిల్లా కలెక్టరేట్ లో బ్యాంకు అధికారులతో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించు వివిధ రుణాలపై వివిధ శాఖల అధికారులతో కలిసి బ్యాంకర్లు ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలన్నారు. కొద్ది రోజులుగా బ్యాంకుల్లో పెండింగ్ లో ఉన్న నగదు ఉపసంహరించుకొని నిధుల వివరాలను గుర్తించి, వారి సంబంధీకులకు, బ్యాంకు నియమాలు పాటిస్తూ, ఆ నగదును అందించాలని అన్నారు. వెనుకబడిన తరగతుల ప్రజలకు, మహిళా స్వయం సహాయక సంఘాలకు, రైతులకు, వీధి వ్యాపారస్తులకు, విద్యార్థులకు అందించు రుణాల మంజూరులో ఆలస్యం చేయకూడదన్నారు. వివిధ రకాల రుణాలకు అర్హులైన దరఖాస్తుదారులకు సంబంధిత రుణాలను అందజేయాలన్నారు. సైబర్ నేరాల పట్ల బ్యాంకు సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించాలని వారు. విస్తృత అవగాహన ద్వారానే సైబర్ నేరాలను నియంత్రించవచ్చునని తెలిపారు. ఇప్పటివరకు ప్రజలకు బ్యాంకుల ద్వారా అందజేసిన రుణాల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. బ్యాంకులకు వచ్చే ప్రజలందరికీ మెరుగైన సేవలు అందించాలని అన్నారు. ఈ సమావేశంలో ఆర్డీవో రత్నకల్యాణి, జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ గోపాల్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శంకర్, ఆర్బీఐ ఏజీఎం యశ్వంత్, ఎస్బిఐ ఆర్ఎం రామచంద్ర రావు, జిల్లా అధికారులు, బ్యాంకర్లు, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సౌభాగ్య ఫిక్స్‌డ్ డిపాజిట్ పథకంతో సౌభాగ్యం మీ ఇంటికి

**సహకార బ్యాంకులో మహిళలకు ప్రత్యేక డిపాజిట్ పథకం**
**333 రోజులకు 8.5శాతం అత్యధిక వడ్డీ రేటు**



**మంథని టౌన్, అక్టోబర్16 (నినాదం):** ది కరీంనగర్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ద్వారా దీపావళి కానుకగా మహిళలకు అందిస్తున్న సౌభాగ్యలక్ష్మి ప్రత్యేక ఫిక్స్ డ్ డిపాజిట్ పథకంతో మహిళల ఇంటికి సౌభాగ్యం చేకూరుతుందని మంథని బ్రాంచ్ మేనేజర్ ఉదయశ్రీ అన్నారు. డిపాజిట్ సేకరణలో భాగంగా గురువారం మంథని పట్టణంలోని పలు వీధుల్లో సహకార బ్యాంకు మేనేజర్ ఉదయశ్రీ, బ్యాంకు, సహకార సంఘం సిబ్బంది ఇంటింటికి తిరుగుతూ డిపాజిట్లపై ప్రచారం చేస్తూ డిపాజిట్ల సేకరణ చేశారు. ఈ సందర్భంగా సహకార బ్యాంకు మేనేజర్ ఉదయశ్రీ మాట్లాడుతూ సహకార బ్యాంకులో సాధారణ పౌరులకు 8శాతం వడ్డీ రేటు, సీనియర్ సిటిజెన్లు, మహిళలకు 8.5శాతం వడ్డీ రేటు కల్పిస్తున్నామని తెలిపారు. పరిమిత కాలం ఉండే ఈ సదా అవకాశాన్ని బ్యాంకు ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు డీఈ సందేబోయిన శ్రీనివాస్, అసిస్టెంట్ మేనేజర్లు పోతరాజు సతీష్ కుమార్, బూడిద వసంత, సహకార సంఘం కార్యదర్శి మామిడాల అశోక్ కుమార్, బ్యాంకు సిబ్బంది అమరేందర్, మహేందర్, మహేశ్వరి, సాయి, సంఘ సిబ్బంది దుబ్బాక సదాశివ్, నారమల్ల విద్యాసాగర్, బొద్దుల సమ్మయ్య, కొత్త స్వప్న, సంగినవేని నరేష్, పైడాకుల రాకేష్, గుడెల్లి మధుమోహన్, రాగం అశోక్, మొత్కూరి సాగర్, తదితరులు పాల్గొన్నారు.

# పోషకాహార ప్రాధాన్యంపై అవగాహన కల్పించాలి

**ఎమ్మెల్యే పేలేటి మహేశ్వర్ రెడ్డి**
**అంగన్వాడి పిల్లలను తమ బిడ్డలుగా చూసుకోవాలి : కలెక్టర్ అభిలాష అభినవ్**



**నిర్మల్ ప్రతినిధి, అక్టోబర్ 16 (నినాదం) :** నిర్మల్ జిల్లాలో పోషణ మాసం ముగింపు వేడుకలు గురువారం పట్టణంలోని దివ్య గార్డెన్స్ లో ఘనంగా జరిగాయి. మాతా, శిశు, దివ్యాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ప్రధాన అతిథులుగా పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పిల్లల్లో పోషకాహార లోపాన్ని నివారించేందుకు చేపట్టిన పోషణ మాసం కార్యక్రమం ఎంతో ఉపయోగకరమన్నారు. ఇది ఒక్క నెల కార్యక్రమంగా కాకుండా, ప్రజల్లో నిరంతరం పోషకాహార ప్రాముఖ్యతపై అవగాహన పెంచేలా చర్యలు కొనసాగించాలన్నారు. ప్రతి అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు పోషకాహారం అందుతోందని భరోసా కల్పించాలని అన్నారు. ప్రతి చిన్నారి అంగన్వాడీలో చేరేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాటాడుతూ, గత నెల 17వ తేదీ నుంచి నేటివరకు అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో పోషణ మాసం సందర్భంగా వివిధ కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల్లో పోషకాహార లోపాల నివారణపై విస్తృత అవగాహన కల్పించామన్నారు. జిల్లాలోని 931 అంగన్వాడీల్లో ప్రతిరోజూ పోషక విలువలతో కూడిన సంపూర్ణ ఆహారం అందిస్తోందని, వైద్యారోగ్య శాఖ సహకారంతో గర్భిణీ స్త్రీలు, చిన్నారుల్లో పోషకాహార లోపాన్ని నిర్మూలించే చర్యలు కొనసాగుతున్నాయని వివరించారు. అంగన్వాడీ టీచర్లు పిల్లలను తమ సొంత బిడ్డలుగా చూసుకోవాలని, బాల్యంలో పోషకాహార లోపం అధిగమిస్తే భవిష్యత్తులో పిల్లలు శారీరకంగా, మానసికంగా దృఢంగా ఎదిగి, దేశ నిర్మాణానికి తోడ్పడతారని తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన అంగన్వాడీ టీచర్లు, సిబ్బందిని ఈ సందర్భంగా కలెక్టర్ అభినందించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ మాట్లాడుతూ, జిల్లాలోని అంగన్వాడీల్లో వందశాతం పిల్లలకు పోషకాహారం అందుతోందని, శాఖకు సంబంధించిన సూచికల్లో నిర్మల్ జిల్లా రాష్ట్రంలో అగ్రస్థానంలో ఉందని తెలిపారు. భవిష్యత్తులో అన్ని సూచికల్లో మెరుగైన స్థానాన్ని నిలబెట్టేలా కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు పోషకాహారంపై నాటికలు, పాటల ద్వారా అవగాహన కల్పించారు. గర్భిణీ స్త్రీలకు పండ్లు, సారెలు పంపిణీ చేసి సామూహిక సీమంతం నిర్వహించగా, చిన్నారులకు అన్నప్రాసన జరిపారు. కలెక్టర్, ఎమ్మెల్యేలు పోషకాహార స్టాళ్లను పరిశీలించి, టీచర్ల సృజనాత్మకతను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో డీఈఓ భోజన్న, డిఆర్డీవో విజయలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, సీడీపీవోలు, సంక్షేమ శాఖ అధికారులు, అంగన్వాడీ టీచర్లు, అధికారులు పాల్గొన్నారు.

# 18న బీసీ బంద్ విజయవంతం చేయాలి

**జిల్లా బీసీ జేఏసీ శ్రేణులు**
**చట్టసభల్లో బీసీ రిజర్వేషన్ బిల్లును అమలు చేయాలి**



**సుల్తానాబాద్, అక్టోబర్ 16(నినాదం):** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు దక్కాల్సిన 42 శాతం రిజర్వేషన్ సౌకర్యాన్ని కలగకుండా అడ్డు కుంటున్న కుట్ర లను నిరసిస్తూ ఈనెల 18 న బీసీ బంద్ విజయవంతం చేయాలని పెద్దపల్లి జిల్లా బీ సీ జేఏసీ శ్రేణులు ప్రజలకు పిలుపు నిచ్చారు.గు రువారం సుల్తానాబాద్ మండల కేంద్రంలోని ఆర్య వైశ్య భవన్ లో పెద్దపల్లి జిల్లా బీసీ జేఏసీ చైర్మన్, జాతీ య బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు తాళ్లపల్లి మనోజ్ గౌడ్ ఆధ్వర్యంలో అన్ని పార్టీల బిసి నేతలు, కుల సంఘాల నాయకులతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భం గా బీసీ జేఏసీ శ్రేణులు మాట్లాడుతూ,బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 9 ను వ్యతిరేకిస్తూ కొం దరు హైకోర్టుకు వెళ్లడంతో స్టే ఇవ్వడం జరిగింద న్నారు. అగ్రవర్ణాల్లోని పేదలకు 10 శాతం రిజర్వే షన్ సౌకర్యం కల్పిస్తే బీసీలు స్వాగతించిన విష యాన్ని విస్మరిం చడం బాధాకరమన్నారు. బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తే కుట్రలు కుతం త్రాలు పన్నుతూ అడ్డుకునే చర్యలకు పాల్పడడం దుర్మార్గమైన చర్యగా అభివర్ణించారు.తెలంగాణ రాష్ట్రంలో బీసీల జనాభా ఎంతో రిజర్వేషన్ల వా టా కూడా అంతే స్థాయిలో ఉండాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన బీసీ సామాజిక వర్గానికి రాజకీయాల్లో సముచిత ప్రా ధాన్యత దక్కడం లేదని దీంతో రాజకీయంగా బీ సీలు వెనుకబడి ఉన్నారన్నారు. బీసీలకు స్థానిక సంస్థల్లోనే కాకుండా చట్టసభల్లో కూడా జనాభా దామాషా పద్ధతిలో రిజర్వేషన్ కల్పించే విధంగా చట్టం చేయాల్సిన అవసరం ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఆ దిశగా కూడా బీసీల పోరాటం కొ నసాగుతుందన్నారు.బీసీల రిజర్వేషన్ల సాధన కో సం జేఏసీ ఇచ్చిన కార్యక్ర మాలను, చేపడుతూ ఉద్యమాన్ని కొనసాగిస్తామన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ సౌకర్యం కల్పించ ని యెడల తెలంగాణ సాధనఉద్యమంమాదిరి గా బీసీల ఉద్యమంకొనాసాగించపరిస్థితి ఉంటుంద ని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా బీసీ శ్రే ణులు తాళ్లపల్లి మనోజ్ గౌడ్, గుర్రాల మల్లేశం, వే గోళం అబ్బయ్య గౌడ్, సాయిరి మహేందర్, దీకొం డ భూమేష్,మొల్గూరి అంజయ్య గౌడ్, బోయిని రాజ మల్లయ్య, సుర శ్యామ్, కందుకూరి ప్రకాష్, కూకట్ల గోపి, మిట్టపల్లి ప్రవీణ్, ఆడెపు అంబదాస్, పొన్నం చంద్రయ్య గౌడ్,కందుల శ్రీనివాస్,ఏగోళం సదయ్య గౌడ్, కూకట్ల నాగరాజు,కందునూరి కు మార్, వేగోళం శంకర్ గౌడ్, గజబింకర్ పవన్, ఏక శిలా తో పాటు బీసీ శ్రేణులు

# అంతర్రాష్ట్ర సరిహద్దు ప్రాంతాల్లో పటిష్ట భద్రతా చర్యలు చేపట్టాలి

**జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్**






**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 16(నినాదం) :** అంతరాష్ట్ర సరిహద్దు ప్రాంతాల్లో పటిష్ట భద్రత చర్యలు చేపట్టాలని ఎలాంటి అక్రమ కార్యకలాపాలు జరగకుండా చూడాలని కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ కాంతి లాల్ పాటిల్ అన్నారు. వార్షిక తనిఖీలలో భాగంగా గురువారం జిల్లా పోలీసు అధికారి కాంతిలాల్ పాటిల్ కౌటాల సర్కిల్ పోలీస్ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. తనిఖీ సందర్భంగా ఎస్పీ మొదట పోలీసు గౌరవ వందనం స్వీకరించారు. కాగజ్‌నగర్ డిఎస్పీ వాహిదుద్దీన్ తో కలిసి స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. సర్కిల్ కార్యాలయ పరిసర పరిశుభ్రతను పరిశీలించారు. అండర్ ఇన్వెస్టిగేషన్‌లో ఉన్న గ్రేవ్ కేసుల వివరాలను సర్కిల్ ఇన్స్పెక్టర్ సంతోష్ కుమార్ ను అడిగి తెలు సుకున్నారు. సర్కిల్ కార్యాలయ రికార్డులను తనిఖీ చేస్తూ, ఎలాంటి కేసులు పెండింగ్‌లో లేకుండా చూడాలని, జరిగిన నేరాలను సర్కిల్ మ్యాప్‌లో స్పష్టంగా నమోదు చేయాలని సూచించారు. గ్రేవ్ కేసులపై నాణ్యమైన దర్యాప్తు చేసి, వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. మర్డర్, డౌరీ డెత్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అవసరమైతే టెక్నికల్ సపోర్ట్ వినియోగించు కోవాలని సూచించారు. సర్కిల్ పరిధిలో గల పోలీస్ స్టేషన్లను తరచుగా సందర్శిస్తూ, ఆయా కేసులపై సంబంధిత ఎస్‌హెచ్‌ఓలకు తగిన సూచనలు, సలహాలు ఇవ్వాలని ఎస్పీ పేర్కొన్నారు. అలాగే సర్కిల్ పరిధిలో ఉన్న కె.డి., సస్పెక్ట్, రౌడీ షీట్స్ తెరిచిన వ్యక్తులను నిరంతరం చెక్ చేస్తూ, వారి కదలికలపై నిఘా ఉంచాలని ఆదేశించారు. ముఖ్యంగా ఆస్తి సంబంధిత నేరాలు ఎక్కువగా జరుగుతున్న ప్రాంతాలను క్రైమ్ హాట్ స్పాట్స్‌గా గుర్తించి, నిఘాను మరింత బలోపేతం చేయాలన్నారు. నేరాల అదుపు, జరిగిన నేరాల ఛేదనలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ప్రతి స్టేషన్ పరిధిలో వీటి ఏర్పాటు కోసం కృషి చేయాలని అన్నారు. సర్కిల్ పరిధిలో గంజాయి లాంటి మాదకద్రవ్యాల నిర్మూలనకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. సర్కిల్ కార్యాలయం రికార్డుల నిర్వహణ, దర్యాప్తు తీరు సంతృప్తికరంగా ఉందని సర్కిల్ ఇన్స్పెక్టర్ సంతోష్ కుమార్, సిబ్బందిని ఎస్పీ ప్రత్యేకంగా ప్రశంసించారు.

## మున్నూరు కాపు సంఘ భవన
## నిర్మాణానికి భూమిపూజ చేసిన ఎమ్మెల్యే



**నిర్మల్ ప్రతినిధి, అక్టోబర్ 16 (నినాదం) :** నిర్మల్ పట్టణంలోని దివ్యనగర్ లో రూ. 5 లక్షల నిధులతో మున్నూరుకాపు సంఘ భవన నిర్మాణానికి బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి గారు భూమిపూజ చేసారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, నాయకులు రావుల రాంనాథ్, మెడిసేమ్మె రాజు, పట్టణ అధ్యక్షులు ఆకుల కార్తీక్, సుంకరి సాయి, పట్టణ బీజేపీ నాయకులు సాదం అరవింద్ , జుట్టు దినేష్ , శ్రీరామోజు నరేష్, జప ప్రసాద్, తో పాటు పలువురు పట్టణ బీజేపీ నాయకులు కార్యకర్తలు, మున్నూరుకాపు సంఘ సభ్యులు, పాల్గొన్నారు.

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని
## ప్రారంభించిన ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి



**నిర్మల్ ప్రతినిధి, అక్టోబర్ 16 (నినాదం) :** నిర్మల్ జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి ప్రారంభించారు. రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కనీస మద్దతు ధర క్వింటాలుకు రూ.2400/- ఉన్నట్లు తెలిపారు. రైతులు కష్టపడి పండించిన పంటను ప్రైవేట్ మార్కెట్లో కాకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసినటు వంటి కేంద్రాలలో విక్రయించి లబ్ధి పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, నాయకులు రావుల రాంనాథ్, మేడిసెమ్మ రాజు, తక్కల రమణ రెడ్డి, సత్యం చంద్రకాంత్, విలాస్, ఒడిసెల అర్జున్,సాగర్, పట్టణ అధ్యక్షులు ఆకుల కార్తీక్ సుంకరి సాయి, నాయకులు సాధం అరవింద్, జుట్టు దినేష్, గిల్లి విజయ్, సాత్విక్, నరేష్ , ప్రసాద్, మార్కెట్ కమిటీ సభ్యులు, రైతులు, పట్టణ, మండల బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సేవా కార్యక్రమాలను మరింత విస్తరిస్తాం

**ట్రస్ట్ అధ్యక్షుడు మారం తిరుపతి యాదవ్**
**నలుగురు వాలంటీర్లకు యాదవ్ ట్రస్ట్ గౌరవ వేతనం**



**పెద్దపల్లి ప్రతినిధి,అక్టోబర్16(నినాదం) :** యాదవ్ చారిటబుల్ ట్రస్ట్ మరోసారి తమ దాతృత్వాన్ని చాటుకుంది. పెద్దపల్లి జిల్లా ప్రధాన ఆసుపత్రిలో ఎలాంటి వేతనం లేకుండా స్వచ్ఛందంగా సేవలందిస్తున్న నలుగురు వాలంటీర్లకు గౌరవ వేతనం అందించే కార్యక్రమం గురువారం ఘనంగా జరిగింది. వారి అంకితభావాన్ని గుర్తించి,ట్రస్ట్ ఒక్కొక్కరికి రూ.4,500 చొప్పున మొత్తం రూ.18వేల ఆర్థిక సహాయం అందించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ జెడ్పిటిసి గంట రాములు యాదవ్,అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు మేకల మల్లేశం యాదవ్ హాజరయ్యారు. వాలంటీర్ల సేవలను వారు ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ అధ్యక్షుడు మారం తిరుపతి యాదవ్ మాట్లాడుతూ ప్రజా సేవలో వాలంటీర్లు చూపుతున్న అంకితభావం నిజంగా ప్రశంసనీయం. సమాజానికి నిస్వార్థంగా సేవ చేస్తున్న వారికి తోడుగా నిలబడడం మనందరి బాధ్యత. వారి సేవలకు ప్రోత్సాహంగానే ఈ చిన్న సహాయాన్ని అందించామని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా, ముఖ్యంగా ఆరోగ్య, విద్యా రంగాల్లో కొనసాగించే సంకల్పాన్ని ఆయన వ్యక్తం చేశారు. ఈ గౌరవ వేతన కార్యక్రమంలో సహకరించిన గంట రాములు యాదవ్,మేకల మల్లేశం యాదవ్ తో పాటు సందనవేని రాజేందర్ యాదవ్,గొడుగు రాజకుమార్ యాదవ్ లకు ట్రస్ట్ తరపున ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి గొడుగు రాజ్ కుమార్ యాదవ్,ట్రస్టీలు బత్తిని లక్ష్మణ్ యాదవ్,మేకల కొమురయ్య యాదవ్,మల్లెత్తుల నాగరాజు యాదవ్ పాల్గొన్నారు.

## నూతన ఓటర్లకు గుర్తింపు కార్డులను
# తపాల శాఖ ద్వారా అందించాలి

**రాష్ట్ర ముఖ్య ఎలక్టోరల్ అధికారి సుదర్శన్ రెడ్డి**




**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 16(నినాదం) :** నూతన ఓటర్లకు గుర్తింపు కార్డు లను తపాలా శాఖ ద్వారా అందించే విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్య ఎలక్టోరల్ అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. గురువారం హైదరాబాద్ లోని రాష్ట్ర ముఖ్య ఎలక్టోరల్ అధికారి కార్యాలయం నుండి ఇతర అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్రంలోని అన్ని జిల్లాల జిల్లా ఎన్నికల అధికారులు-కలెక్టర్లు, సహాయ ఎన్నికల అధికారులు, తహసిల్దార్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎలక్టోరల్ అధికారి మాట్లాడుతూ నూతనంగా ఓటర్లుగా నమోదైన ప్రతి ఒక్కరికి తపాలా శాఖ ద్వారా ఓటర్ గుర్తింపు కార్డులను పంపిణీ చేయాలని తెలిపారు. ఓటరు జాబితాలో 100 సంవత్సరాల వయసు కలిగిన ఓటర్లను గుర్తించి వారి వయసును తగిన ఆధారాలతో సమర్పించాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారుల కు గుర్తింపు కార్డులు పంపిణీ చేయాలని, ఫారం 6, 7, 8 దరఖాస్తులను వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ పవన సముదాయంలో గల వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ ధోత్రే, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు, శిక్షణ డిప్యూటీ కలెక్టర్ జాస్తిన్ జోల్ లతో కలిసి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల పర్యవేక్షకులు శ్యాం లాల్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జీఎస్టీ తగ్గింపు పేదల వరం పోస్టర్
## ఆవిష్కరించిన ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్



**నిర్మల్ ప్రతినిధి, (బైంసా) అక్టోబర్16 (నినాదం) :** జీఎస్టీ తగ్గింపు నిర్ణయం పేదలకు వరంగా మారిందని ముధోల్ ఎంఎల్ఏ పవార్ రామా రావు పటేల్ అన్నారు. స్థానిక ఎస్ ఎస్ ఫ్యాక్టరీలో జీఎస్టీ జిల్లా కన్వీనర్, బీజేపీ జిల్లా ప్రధాన ప్రధాన కార్యదర్శి యాతలం చిన్నారెడ్డితో కలిసి జీఎస్టీ తగ్గింపు పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 18 శాతం నుండి 5 శాతం జి. ఎస్. టి. తగ్గింపు తో వ్యవసాయం, విద్య,వైద్యం తో పాటు అనేక రంగాలకు ప్రయోజనం చేకూరిందన్నారు. పేదల ఇండ్లలో దీపావళి పండుగ వెలుగులు నింపేం దుకు ప్రధాని నరేంద్ర మోదీ జి. ఎస్ టి. తగ్గింపు నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జీఎస్టీ జిల్లా కో కన్వీనర్ తాడేవార్ సాయినాథ్, బీజేపీ పట్టణ, గ్రామీణ అధ్యక్షులు రావుల రాము, సీరం సుష్మారెడ్డి, సీనియర్ నాయకులు శ్రీనివాస్, వెంగళరావు తదితరులు పాల్గొన్నారు.

# పాఠాలైనా... పోటీలైనా... సక్సెస్ సంస్థ నారాయణ

**ఘనంగా మాస్టర్ ఓరెంటర్ కాంటెస్టు**
**హాజరైన ఏజీఎం చైతన్య రావు**

**గోదావరిఖని ప్రతినిధి, అక్టోబరు 16 (నినాదం):** గోదావరిఖని లో గురువారం జరిగిన మాస్టర్ ఓరెంటర్ కాంటెస్టులో విద్యార్థులు అద్వితీయ ప్రతిభను కనబర్చారు. దీంతో పాఠాల్లోనే కాదు పోటీల్లోనూ నారాయణే ఫస్టని రుజువైంది. స్థానిక మార్కండేయ కాలనీలోని సంస్థ పాఠశాలలో కరీంనగర్ జోనల్ స్థాయి నారాయణ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ మాస్టర్ ఓరెంటర్ కాంటెస్ట్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కాగా కార్యక్రమానికి గౌరవ అతిథిగా పాల్గొన్న పాఠశాలల ఏజీఎం చైతన్య రావు ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. కమ్యూనికేషన్ నైపుణ్యంపై విద్యార్థులు పోటాపోటీగా ఆటపాటలతో, నృత్యాలతో, ఆనందోత్సవాల మధ్య కార్యక్రమం కొనసాగిందని అన్నారు. ఈ సందర్భంగా పాల్గొన్న పిల్లలు కిడ్స్, చామ్స్ లో పాల్గొని వారి ప్రతిభను కనబరిచారు. అనంతరం గెలుపొందిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో చామ్స్ ఆర్ అండ్ డి హెడ్ స్వాతి లక్ష్మి, సాఫ్ట్ స్కిల్స్ లీడ్ గీత కుమారి ఆర్ ఐ సత్యం రావు, ఆరు బ్రాంచీల ప్రిన్సిపాల్ లు రజని, భాస్కర్ రెడ్డి, స్రవంతి, రమ్య, క్రాంతి పాల్, శాంతి కిరణ్, వైస్ ప్రిన్సిపాల్ లు , సాఫ్ట్ స్కిల్స్ ట్రైనర్ లు , విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.







# పటాన్‌చెరులో ప్రారంభమైన రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడలు



**క్రీడలకు ఆతిథ్యం అందించడంపై**
**ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డిపై ప్రశంసల జల్లు**
**ముఖ్య అతిథులుగా హాజరైన మెదక్ ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రావిణ్య, ఎస్పీ పరితోష్ పంకజ్..**
**తరలివచ్చిన 33 జిల్లాల క్రీడాకారులు..**
**వ్యాయామ ఉపాధ్యాయులు**
**ఆకట్టుకున్న మార్చ్ ఫాస్ట్.. సాంస్కృతిక కార్యక్రమాలు**

**పటాన్‌చెరు. అక్టోబర్. 16(నినాదం):** 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్ర స్థాయి కబడ్డీ వాలీబాల్ పోటీలు పటాన్చెరు పట్టణంలోని మైత్రి మైదానంలో గురువారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. నిరంతరం క్రీడల అభివృద్ధిని కాంక్షించే పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ఆతిథ్యంలో 33 జిల్లాలకు చెందిన క్రీడాకారులు పోటీలకు హాజరయ్యారు. జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు క్రీడా జ్యోతిని అందించగా.. ముఖ్య అతిథులుగా హాజరైన మెదక్ ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, కలెక్టర్ ప్రావిణ్య, ఎస్పీ పరతోష్ పంకజ్, పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డిలు క్రీడాజ్యోతిని వెలిగించి, క్రీడా పతాకాన్ని ఎగురవేసి క్రీడలను ప్రారంభించారు. అనంతరం శాంతి కపోతాలను ఎగురవేశారు. అనంతరం క్రీడాకారుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. వివిధ పాఠశాలల విద్యార్థులు, ఆయా జిల్లాలకు సంబంధించిన క్రీడాకారులు నిర్వహించిన మార్చ్ ఫాస్ట్, సంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మెదక్ ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ.. రాష్ట్రస్థాయి క్రీడలను పటాన్చెరు వేదికగా నిర్వహించడం పట్ల స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డిని అభినందించారు. నిరంతరం క్రీడల అభివృద్ధిని కాంక్షించే ఎమ్మెల్యే లభించడం పటాన్చెరు ప్రజల అదృష్టం అన్నారు. 150 కోట్ల జనాభా కలిగిన భారత దేశంలో క్రీడాకారుల ప్రాతినిధ్యం అతి స్వల్పమన్నారు. ఒలంపిక్ క్రీడల్లో భారతదేశ విజయాల సంఖ్య పెరగాలంటే విద్యార్థి దశనుండే చదువుతోపాటు క్రీడలకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు. 2036 ఒలింపిక్స్ క్రీడలను భారతదేశంలో నిర్వహించేందుకు దేశ ప్రధాని నరేంద్ర మోడీ కృషి చేస్తున్నారని తెలిపారు. క్రీడాకారులందరూ క్రీడా స్ఫూర్తిని పెంపొందించాలని కోరారు. సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ.. రాష్ట్ర జాతీయస్థాయి క్రీడల్లో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచే క్రీడాకారులకు ప్రభుత్వ ఉ ద్యోగాల్లో క్రీడాకారుల కోట ద్వారా ప్రథమ ప్రాధాన్యత లభిస్తుందని అన్నారు. సొంత నిధులు వెచ్చించి రాష్ట్రస్థాయి క్రీడలను పటాన్చెరు వేదికగా నిర్వహించడం పట్ల ఎమ్మెల్యే జిఎంఆర్ ను ఆమె అభినందించారు. క్రీడాకారులకు రాష్ట్ర ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తుందని తెలిపారు. పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ పటాన్చెరు నియోజకవర్గాన్ని క్రీడలకు కేంద్రంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని తెలిపారు. రాబోయే రోజుల్లో జాతీయ క్రీడలకు సైతం పటాన్చెరు వేదికగా నిలువబోతోందని సంతోషం వ్యక్తం చేశారు. నియోజకవర్గ పరిధిలో ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తూ జిల్లా రాష్ట్ర జాతీయ స్థాయి క్రీడల్లో పాల్గొంటున్న క్రీడాకారులకు ఆర్థిక సహకారం అందించడంతోపాటు వారి ప్రతిభను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలోని ఐదు మండలాల పరిధిలో మినీ స్టేడియాలు నిర్మించి క్రీడాకారులకు భరోసా అందిస్తున్నామని తెలిపారు. అనంతరం ఎమ్మెల్సీ అంజిరెడ్డి, ఎస్పీ పరతోష్ పంకజ్ లు మాట్లాడారు. ఈ సందర్భంగా ఎంపీ రఘునందన్ రావు, కలెక్టర్ ప్రావిణ్య, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి, ఎస్పీ పరతోష్ పంకజ్లు వాలీబాల్ ఆడి అందరినీ ఉ త్సాహపరిచారు. పటాన్చెరు డిఎస్పి ప్రభాకర్, సీఐ వినాయక్ రెడ్డిలు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ రాజేందర్, నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, సీనియర్ నాయకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.



# పేదోడి కలలు సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యం

**అర్హులైన ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు**
**రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ సీతక్క**



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, అక్టోబర్. 16 (నినాదం):** పేదల కల్లని సాకారం చేసేందుకు ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. గురువారం ములుగు జిల్లా వెంకటాపూర్ మండల కేంద్రంలోని బీసీ కాలనీ కి చెందిన ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు బయ్యా ప్రమీల ఇందిరమ్మ ఇల్లును జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి లతో కలిసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల పథకం పేదల జీవనోపాధికి చిహ్నంగా నిలిచిందని అన్నారు. పేదల బాగోగుల పట్ల శ్రద్ధచూపడం అందులో భాగమని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్లు అంటేనే ప్రజా ప్రభుత్వం గుర్తుకు వస్తోందని, పేద ప్రజల కలల ఇళ్ల రూపంలో ప్రతిబింబిం చడానికి ఈ పథకం దోహదపడిందని మంత్రి వివరించారు. ప్రజా ప్రభుత్వమే నిజమైన రైతు–కూలీలకు అండగా నిలుస్తోందని, రైతును రాజు"గా చూడాలనే సంకల్పంతోనే సన్నవరి వడ్లకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ ఇస్తున్నామని తెలిపారు. తొమ్మిది నెలల వ్యవధిలోనే రూ.21 వేల కోట్లతో రెండు లక్షల లోపు ఉన్న రైతుల రుణమాఫీ చేయడం, రూ.22,500 కోట్లతో 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం, మూడు విడతల్లో అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇండ్లు కట్టించేందుకు చర్యలు చేపట్టామని పేర్కొన్నారు. అలాగే, 7 లక్షల కొత్త రేషన్ కార్డులు జారీ చేయడం, 17 లక్షల పాత రేషన్ కార్డుల్లో కొత్త సభ్యుల పేర్లు నమోదు చేయడం వంటి సంక్షేమ కార్యక్రమాలు ప్రజా ప్రభుత్వమే విజయవంతంగా అమలు చేసిందని మంత్రి అన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం రెండూ జోడెద్దుల్లా సమపాళ్లలో ముందుకు వెళ్తున్నాయని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని విస్మరించి కేవలం కమిషన్‌ల కోసం కాళేశ్వరం ప్రాజెక్టుపైనే దృష్టి పెట్టిందని తీవ్రస్థాయిలో విమర్శించారు. పేదల గౌరవప్రద మైన జీవనానికి ప్రతీకగా నిలిచే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని పూర్తిగా విస్మరించారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





మలయాళ ముద్దుగుమ్మ అనుపమా పరమేశ్వర్ ఒక్కసారిగా తన జోరు పెంచింది. గత రెండు మూడేళ్ళుగా సెట్స్ మీద ఉన్న ఆమె సినిమాలన్నీ వరుస పెట్టి విడుదల కావడం మొదలైంది. దాంతో ఈ యేడాది అనుపమా పరమేశ్వరన్ నటించిన సినిమా మొత్తం ఆరు జనం ముందుకు వచ్చినట్టయ్యింది. విశేషం ఏమంటే ఈ ముద్దుగమ్మ నటించిన నాలుగు చిత్రాలు ఇప్పటికే ఈ యేడాది విడుదల కాగా, గురువారం ఓ మలయాళ చిత్రం, శుక్రవారం తమిళ చిత్రం జనం ముందుకు వస్తున్నాయి. ఈ యేడాది ప్రారంభంలోనే ప్రదీప్ రంగనాథన్ సరసన అనుపమా పరమేశ్వరన్ నటించిన 'డ్రాగన్' మూవీ విడుదలైంది. ఇది తెలుగులోనూ వచ్చింది. ఆ తర్వాత అనుపమా పరమేశ్వరన్ నటించిన మలయాళ చిత్రం 'జానకి వి వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ' సినిమా వచ్చింది.అనుపమా ఎంతో ఇష్టంగా చేసిన సినిమా 'పరదా'. తెలుగులో 'సినిమా బండి, శు భం' చిత్రాలను తెరకెక్కించిన ప్రవీణ్ కాద్రేగుల ఈ సినిమాను రూపొందించాడు. విడుదలకు ముందు ఎంతో బజ్ క్రియేట్ చేసిన ఈ సినిమా ఆ తర్వాత పెద్దంత ప్రభావాన్ని చూపించలేక పోయింది. ఈ సినిమా ప్రమోషన్స్ లో అనుపమా పరమేశ్వరన్ భావోద్వేగానికి గురి కావడంతో అప్పట్లో సోషల్ మీడియాలో ఆమె గురించి విశేష ప్రచారం జరిగింది. ఇక ఈ యేడాది వచ్చిన అనుపమా పరమేశ్వరన్ నాలుగో చిత్రం 'కిష్కింధపురి' . బెల్లంకొండ సాయి శ్రీనివాస్ తో గతంలో 'రాక్షసుడు' మూవీలో నటించిన

# వరుస సినిమాలతో అనుపమ దూకుడు

అనుపమా పరమేశ్వరన్. మరోసారి వీరిద్దరి కాంబోలో వచ్చిన 'కిష్కింధపురి' థియేట్రికల్ గా ఆశించిన స్థాయిలో కలెక్షన్స్ రాబట్టలేకపోయినా... ఓటీటీలో మంచి స్పందనే దీనికి లభించింది. తాజాగా దీపావళి కానుకగా అనుపమా పరమేశ్వరన్ నటించిన 'ది పెట్ డిటెక్టివ్' అనే మలయాళ చిత్రం గురువారం జనం ముందుకు వచ్చింది. నిజానికి ఇది గత యేడాది విడుదల కావాల్సిన సినిమా. రకరకాల కారణాలతో వాయిదా పడి ఎట్టకేలకు విడుదలైంది. ఇక శుక్రవారం ఆమె నటించిన తమిళ చిత్రం 'బైసన్' విడుదల కాబోతోంది. మారి సెల్వరాజ్ దర్శకత్వం వహించిన ఈ సినిమాలో సీనియర్ హీరో విక్రమ్ తనయుడు ధృవ్ హీరోగా నటించాడు. కబడ్డీ నేపథ్యంలో ఈ సినిమా రూపుదిద్దుకుంది. 'బైసన్' తెలుగు వర్షన్ ఓ వారం తర్వాత 24న విడుదల కాబోతోంది. గతంలో మారి సెల్వరాజ్ తెరకెక్కించిన 'పరియేరుమ్ పెరుమాళ్'లో తనకు నటించే అవకాశం వచ్చిందని, కానీ అప్పుడు దాన్ని ఉపయోగించుకోలేక పోయానని, ఇప్పుడు మరోసారి ఆయన మూవీ 'బైసన్'లో ఛాన్స్ దక్కడం ఆనందాన్ని కలిగించిందని అనుపమా చెబుతోంది.

N NADAM CINEMA



# పెద్ది నుంచి త్వరలో లవ్ సాంగ్

**దర్శకుడు బుచ్చిబాబు సానా**

రామ్‌చరణ్ హీరోగా జాన్వీ కపూర్ కథానాయికగా 'ఉప్పెన' ఫేమ్ బుచ్చిబాబు సానా కాంబోలో తెరకెక్కుతున్న చిత్రం 'పెద్ది' . ఇప్పటికే విడుదలైన గ్లింప్స్ సిక్సర్ కొట్టి అభిమానుల్లో విపరీతమైన క్రేజ్ పెంచేసింది. ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తుండటంతో ఆ క్రేజ్ మరింత రెట్టింపు అయింది. దసరాకు వస్తుందనుకున్న ఫస్ట్ సింగిల్ రాకపోవడంతో ఫ్యాన్స్ కాస్త నిరాశ చెందారు. అయితే దర్శకుడు బుచ్చిబాబు దీపావళికి దద్దరిలే అప్‌డేట్ ఇచ్చారు. తాజాగా జరిగిన ఓ కార్యక్రమంలో తాజా అప్‌డేట్ ఇచ్చారు దర్శకుడు సానా బుచ్చిబాబు. ఆ కార్యక్రమంలో 'పెద్ది' విశేషాలేంటని యాంకర్ ప్రశ్నించగా త్వరలో మంచి లవ్ సాంగ్ ప్రేక్షకుల ముందుకురాబోతుందని. ఆ పాటకు సంగీత దర్శకుడు ఏ.ఆర్ రెహమాన్ అదిరిపోయేలా మ్యూజిక్ ఇచ్చారని ఆయన చెప్పారు. ఆ అప్‌డేట్ ఫ్యాన్స్‌లో ఉత్సాహం నింపింది. అయితే ఈ పాట దీపావళికే వస్తుందని ఆడియన్స్ ఎక్స్‌పెక్ట్ చేస్తున్నారు. దర్శకుడు దానిపై క్లారిటీ ఇవ్వలేదు. స్పోర్ట్స్ బ్యాక్‌డ్రాప్‌లో సాగే మాస్, యాక్షన్ ఎంటర్‌టైనర్ ఇది. 'ఉప్పెన' బ్లాక్‌బస్టర్ తర్వాత బుచ్చిబాబు నుంచి వస్తున్న సినిమా కావడంతో ఈ సినిమాపై భారీ అంచనాలున్నాయి.



# వెట్రిమారన్ తెలుగు సామ్రాజ్యం

**ఎన్టీఆర్ వాయిస్‌తో ప్రోమో విడుదల**

తమిళ దర్శకులలో వెట్రిమారన్ ది ఓ ప్రత్యేక శైలి. బడుగు, బలహీన వర్గాల పక్షాన నిలిచి, వారి సమస్యలను తెరకెక్కించడంలో వెట్రిమారన్ దిట్ట. అంతేకాదు... వేరే దర్శకులతోనూ ఇలాంటి కథలనే సినిమాలుగా నిర్మించిన వ్యక్తి వెట్రిమారన్. తెలుగులోని స్టార్ దర్శకులతో సినిమాలు చేయాలని ఆయన కొంతకాలంగా అనుకుంటున్నారు. కానీ ఏ ప్రాజెక్ట్ కూడా సెట్ కావడం లేదు. ఎన్టీఆర్ తోనూ వెట్రిమారన్ సినిమా చేస్తే బాగుంటుందని భావిస్తున్న అభిమానులు చాలా మందే ఉన్నారు. ఆ మధ్య సూర్య హీరోగా వెట్రిమారన్ ఓ సినిమా చేస్తాడని వార్తలు వచ్చాయి. కానీ ఆ మూవీ అనివార్య కారణాలతో ఆగిపోవడంతో ఇప్పుడు శింబుతో 'అరసన్' మూవీని చేస్తున్నాడు వెట్రిమారన్. ఈ సినిమా తెలుగు వర్షన్ కు ఎన్టీఆర్ సైతం తన గొంతుతో చేయూతనివ్వబోతున్నాడు. శిలంబరసన్, వెట్రిమారన్ కాంబోలో తెరకెక్కుతున్న 'అరసన్'ను తెలుగులో 'సామ్రాజ్యం' పేరుతో డబ్ చేస్తున్నారు. దీని ప్రోమో శుక్రవారం ఉదయం ఎన్టీఆర్ వాయిస్ ఓవర్ తో రాబోతోంది.

# సక్సెస్ కోసం రవితేజ ఎదురుచూపు

**31న వస్తున్న మాస్ జాతర**



మాస్ మహరాజా రవితేజకు సాలీడ్ హిట్ పడి చాలా కాలమే అయ్యింది. చిరంజీవితో కలిసి రవితేజ నటించిన 'వాల్తేరు వీరయ్య' తర్వాత మళ్ళీ ఆ స్థాయి సక్సెస్‌ను రవితేజ చూడలేదు. అయితే బ్యాక్ టు బ్యాక్ సినిమాలు మాత్రం రవితేజ చేసేస్తున్నాడు. అక్టోబర్ 31న రవితేజ 75వ చిత్రం 'మాస్ జాతర' జనం ముందుకు రాబోతోంది. 'ధమాకా'తర్వాత శ్రీలీల మరోసారి ఈ సినిమాలో రవితేజతో జోడీ కట్టింది. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా పాటలు బాగానే అలరిస్తున్నాయి. నాగవంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ సినిమాతో రచయిత భాను భోగవరపు దర్శకుడిగా పరిచయం అవుతున్నాడు. ఇది యాక్షన్ ఎంటర్ టైనర్ జానర్‌కు చెందిన సినిమా. ప్రస్తుతం రవితేజ నటిస్తున్న 76వ చిత్రానికి కూడా ఒకప్పటి రచయిత కిశోర్ తిరుమల దర్శకత్వం వహిస్తున్నాడు.

# కాంతారా చాప్టర్1కు దీపావళి వెలుగులు

హిట్ మూవీ 'కాంతార'కు ప్రీక్వెల్‌గా తెరకెక్కి ఆ చిత్రానికి మించిన విజయం అందుకుంది 'కాంతార చాప్టర్ అక్టోబరు 2న బాక్సాఫీసు ముందుకొచ్చిన ఈ సినిమా 12 రోజుల్లో రూ.675 కోట్లకుపైగా కలెక్షన్లు రాబట్టింది. దీపావళిని పురస్కరించుకుని కొత్త ట్రైలర్ను చిత్ర బృందం గురువారం విడుదల చేసింది. సినిమాలోని పలు కీలక సన్నివేశాలతో రూపొందించిన ట్రైలర్ ఆద్యంతం ఆసక్తిగా సాగింది. స్వీయ దర్శకత్వంలో రిషబ్‌శెట్టి హీరోగా నటించిన సంగతి తెలిసిందే.



Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S)
Published at Plot S11, 3rd Floor, Ballard Estate Margadarshi Building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B.Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, CELL : +91 8333068787